RNI NO.APTEL / 2013 /50370

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

Estd : 2002

జనంసాక్షి

www.janamsakshi.org

గురువారం 28.03.2024 | సంపుటి : 10 సంచిక : 258 | పేజీలు : 12 వెల: రూ. 4/-

Follow :

హైదరాబాద్ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్

న్యాయవ్యవస్థ

అన్నివర్గాలకు చేరువవ్వాలి

సామాన్యులకు న్యాయమందించాలి • హైకోర్టుల్లోనూ మౌలిక సౌకర్యాల కొరత

- సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ ఆకాంక్ష
- న్యాయవ్యవస్థ విలువలు పెంపొందించేలా సీనియర్లు కృషి చేయాలి
- తెలంగాణ నూతన హైకోర్టు భవన నిర్మాణానికి ఆయన శంకుస్థాపన

హైదరాబాద్(జనంసాక్షి): ప్రజలకు న్యాయ సేవలు మరింత చేరువయ్యేలా మార్పులు రావాలని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయ మూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ ఆకాంక్షించారు. రాజేంద్రనగర్‌లో తెలంగాణ నూతన హైకోర్టు భవన నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. బ్రిటీష్ కాలంలో కోర్టులు సార్వభౌమత్వాన్ని కలిగి ఉండేవని, మారిన కాలంతోపాటు కోర్టుల్లోనూ మార్పులు వస్తున్నాయన్నారు.

మిగతా 2లో..

ఫోకస్@ మల్కాజిగిరి

సీఎం రేవంత్‌రెడ్డికి అత్యంత ప్రతిష్టాత్మకంగా పార్లమెంట్ స్థానం

- స్థానిక నేతలతో సమావేశాలు.. అనంతరం ప్రత్యేక భేటీలు
- ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల నేతలకూ దిశానిర్దేశం
- బీఆర్ఎస్, బీజేపీ నుంచి గట్టి పోటీ తప్పదనే అంచనాలు
- గ్రేటర్‌లో పట్టుబిగించేందుకు సికింద్రాబాద్, చేవెళ్లపైనా దృష్టి
- భారీగా ఖర్చు చేసేందుకు సిద్ధమవుతున్న అభ్యర్థులు..!?

తెలంగాణలో జరగబోయే లోక్‌సభ ఎన్నికలు ఒక పార్టీకి రెఫరెండంగా.. మరొక పార్టీకి ప్రతిష్టాత్మకంగా.. ఇంకో పార్టీకి ఉనికి సమస్యగా మారింది. అసెంబ్లీ ఎన్నికలు ముగియగానే రాజకీయ సమీకరణాలను విశ్లేషించుకుని కొందరు నేతలు పార్లమెంట్ ఎన్నికలకు సిద్ధం కాగా.. నోటిఫికేషన్ సమీపిస్తున్న కొద్దీ వాతావరణం రోజురోజుకూ హీటెక్కుతోంది. శరవేగంగా మారి పోతున్న రాష్ట్ర రాజకీయాలు తమ రాజకీయ భవిష్యత్తుకు గీటురాయిగా భావిస్తున్నారు నేతలు. ఈ మేరకు పార్లమెంట్ ఎన్నికలను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్న పార్టీలు, అభ్యర్థులు ఖర్చుకు వెనుకాడేది లేదనే సంకేతాలను ఇస్తున్నాయి. ఈ సమీ కరణాలన్నింటిలో సీఎం రేవంత్‌రెడ్డికి అత్యంత సవాల్‌గా మల్కాజిగిరి లోక్‌సభ స్థానం మారడం ఆసక్తి రేపుతోంది. ఆ స్థానంలో కాంగ్రెస్ జెండా ఎలాగైనా ఎగరేయాలని స్థానిక నేతలతో ఎప్ప టికప్పుడు సమాలోచనలు, నియోజ కవర్గాలవారీగా మంతనాలు జరుపుతున్నారు.

స్పెషల్ కరస్పాండెంట్ (హైదరాబాద్, జనంసాక్షి) :

మల్కాజిగిరి లోక్‌సభ స్థానంపై సీఎం రేవంత్ రెడ్డి స్పెషల్ ఫోకస్ పెట్టారు. తన సిట్టింగ్ స్థానం కావడం, దేశంలోనే అతిపెద్ద నియోజకవర్గం కావడంతో ఎట్టి పరిస్థితుల్లో మళ్లీ ఇక్కడ కాంగ్రెస్ జెండా ఎగరేయాలని వ్యూహాలు రచిస్తున్నారు. ఇప్పటికే పలుమార్లు స్థానిక నేతలతో సీఎం సమావేశమై చర్చించారు. హస్తం అభ్యర్థి సునీతారెడ్డి గెలుపే లక్ష్యంగా ప్రచారానికి సిద్ధం కావాలని దిశానిర్దేశం చేస్తున్నారు. ఈ స్థానంలో బీఆర్ఎస్ నుంచి రాగిడి, బీజేపీ నుంచి ఈటల పోటీ చేస్తుండటంతో గట్టి పోటీ ఉంటుందని విశ్లేషకులు చెబుతున్నాయి. దాదాపు 31 లక్షల మంది ఓటర్లున్న ఇక్కడ గత ఎన్నికల్లో ఎంపీగా రేవంత్‌రెడ్డి గెలిచిన విషయం విదితమే. ప్రస్తుతం అది సీఎం స్థానంగా మారడంతో అభ్యర్థి కంటే అత్యంత ప్రాధాన్యతగా

మిగతా 2లో..

మమత, కంగనలపై వ్యాఖ్యల దుమారం

దిలీప్ ఘోష్, సుప్రియా శ్రీనేత్‌లకు ఈసీ షోకాజ్ నోటీసులు

దిల్లీ(జనంసాక్షి): లోక్‌సభ ఎన్నికల వేళ వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన భాజపా ఎంపీ దిలీప్ ఘోష్, కాంగ్రెస్ నాయకురాలు సుప్రియా శ్రీనేత్‌లకు కేంద్ర ఎన్నికల సంఘం షోకాజ్ నోటీసులు జారీ చేసింది. బెంగాల్ సీఎం మమతా బెనర్జీకి వ్యతిరేకంగా దిలీప్ ఘోష్, భాజపా అభ్యర్థి కంగనా రనౌత్‌పై అభ్యంతరకర పోస్టు పెట్టినందుకు సుప్రియా శ్రీనేత్‌లకు నోటీసులు పంపింది. మార్చి 29 సాయంత్రం

మిగతా 2లో..

ఆ 8మంది ఎవరో?

- ఢిల్లీలో సీఈసీ సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి
- మిగిలిన 8 స్థానాలకు అభ్యర్థుల ఎంపికపై చర్చ

న్యూఢిల్లీ(జనంసాక్షి): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిల్లీ పర్యటనలో ఉన్నారు. ఖర్గే అధ్యక్షతన ప్రారంభమైన కాంగ్రెస్ సీఈసీ సమావేశంలో రేవంత్‌రెడ్డి పాలొన్నారు. లోక్‌సభ అభ్యర్థుల మరో జాబితాపై కాంగ్రెస్ సీఈసీ చర్చ జరుగుతోంది. ఈ సమావేశం కోసం ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జి దీపాదాస్ మున్షీ కూడా సీఎంతో కలిసి దిల్లీ వెళ్లారు. మరోవైపు 29న తేదీన కాంగ్రెస్‌నేతలు గాంధీభవన్‌లో సమావేశం కానున్నారు. ఈసమావేశంపై టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ సీఎం, టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డితో భేటీ అయ్యారు. జూబ్లీహిల్స్‌లోని సీఎం నివాసంలో జరిగిన ఈ సమావేశంలో పార్లమెంట్ ఎన్నికలు, తాజా రాజకీయ పరిణామాలపై చర్చించారు. ఈ నెల 29న సాయంత్రం 5గంటలకు గాంధీ భవన్‌లో జరగనున్న టీపీసీసీ ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశంలో, సీఎం రేవంత్ రెడ్డితో పాటు ఏఐసీసీ ఇంచార్జ్ దీపాదాస్ మున్షీ, ఏఐసీసీ కార్యదర్శులు, సీనియర్ నాయకులు పాల్గొననున్నారు కాంగ్రెస్ పార్టీ ఇప్పటివరకు ప్రకటించిన మూడు జాబితాల్లో తెలంగాణలో తొమ్మిది స్థానాలకు అభ్యర్థులను ప్రకటించింది. వీరిలో నాగర్‌కర్నూల్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిగా మల్లు రవి, పెద్దపల్లి అభ్యర్థిగా గడ్డం వంశీకృష్ణ, సికింద్రాబాద్ అభ్యర్థిగా దానం నాగేందర్, మల్కాజిగిరి అభ్యర్థిగా సునీత మహేందర్‌రెడ్డి, చేవెళ్ల అభ్యర్థిగా గడ్డం రంజిత్‌రెడ్డి, మహబూబ్‌నగర్ అభ్యర్థిగా ఏఐసీసీ కార్యదర్శి, సీడబ్ల్యూసీ ఆహ్వానితుడు వంశీచంద్ రెడ్డి, జహీరాబాద్ అభ్యర్థిగా మాజీ ఎంపీ సురేష్ షెట్కర్, నల్గొండ అభ్యర్థిగా కుందూరు రఘువీర్‌రెడ్డి, మహబూబాబాద్ అభ్యర్థిగా కేంద్ర

మిగతా 2లో..

15మంది అధికారుల చేతుల్లో కీలుబొమ్మగా ఎస్ఐబీ

ఫోన్ ట్యాపింగ్‌పై దర్యాప్తు ముమ్మరం

హైదరాబాద్(జనంసాక్షి): ఫోన్ ట్యాపింగ్ కేసు దర్యాప్తు పోలీసులు ముమ్మరం చేశారు. 15 మంది అధికారులు చెప్పు చేతుల్లో ఎస్ఐబీ కీలుబొమ్మగా మారింది. అధికారులు ఎస్ఐబి కంట్రోల్ చేసినట్లుగా గుర్తించారు. రిటైర్డ్ ఐజీ ప్రభాకర్‌రావుతో పాటు ఒక మాజీ డీఐజీ నేతృత్వంలో ఎస్ఐబీ నడిచింది. ముగ్గురు మాజీ ఎస్పీలు, ఐదుగురు అదనపు ఎస్పీల కంట్రోల్‌లో ఎస్ఐబీ నడిచింది. అదనపు ఎస్పీ భుజంగరావు, తిరుపతన్నను ఇప్పటికే పోలీసులు అరెస్టు చేశారు. రిటైర్డ్

మిగతా 2లో..

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల కుంభకోణం

భారాస మాజీ మంత్రి హరీశ్ రావు మాజీ పీఏ అరెస్ట్

తమకు సంబంధం లేదని హరీశ్ కార్యాలయం వెల్లడి

హైదరాబాద్(జనంసాక్షి): తెలంగాణలో మరో కేసు సంచలనంగా మారుబోతోంది. ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్స్‌లో గోల్ మాల్ జరిగిందని కేసు రిజిస్టర్ అయింది. ఇందులో మాజీ మంత్రి హరీష్‌రావు వ్యక్తిగత సిబ్బంది అరెస్టు కావడం కేసులో కీలకంగా మారుతోంది. ఇప్పటికే ఈ కేసు దర్యాప్తును వేగవంతం చేసిన పోలీసులు నలుగుర్ని అరెస్టు చేశారు. వారిలో హరీష్‌రావు పీఏ నరేష్ ఉన్నాడు. జరుగుతున్న ప్రచారంపై మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు కార్యాలయం స్పందించింది. 'హరీష్ రావు పీఏ సీఎంఆర్ఎఫ్ చెక్కులు కాజేసిండనే వార్తతో జరుగుతున్న ప్రచారాన్ని ఖండిస్తున్నట్లు

మిగతా 2లో..

కేజ్రీవాల్ అరెస్టుపై అమెరికా జోక్యంపై మోదీ సర్కారు అభ్యంతరం

సార్వభౌమాధికారానికి వ్యతిరేకం • దిల్లీలోని యూఎస్ దౌత్యవేత్తకు సమన్లు

దిల్లీ(జనంసాక్షి): మద్యం విధానానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో దిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ అరెస్టు వ్యవహారంలో ఇతర దేశాలు జోక్యం చేసుకోవడం చర్చనీయాంశంగా మారుతోంది మొన్నామధ్య జర్మనీ దీనిపై ప్రకటన విడుదల చేయగా.. తాజాగా అగ్రరాజ్యం అమెరికా కూడా స్పందించింది. ఈ పరిణామాలను తీవ్రంగా పరిగణించిన భారత్ చర్యలు చేపట్టింది. దిల్లీలోని యూఎస్ దౌత్యవేత్తకు సమన్లు జారీ చేసింది. ఈ క్రమంలోనే అమెరికా రాయబార కార్యాలయం తాత్కాలిక డిప్యూటీ చీఫ్ ఆఫ్ మిషన్ గ్లోరియా బెర్బేనా బుధవారం సౌత్ బ్లాక్‌లోని విదేశాంగ శాఖ కార్యాలయానికి వచ్చారు. దాదాపు 30 నిమిషాల పాటు అధికారులతో ఆమె సమావేశమయ్యారు. ఆమె వద్ద భారత్ తీవ్ర నిరసన వ్యక్తం చేసింది. "దౌత్య సంబంధాల్లో ఆయా దేశాలు ఇతరుల సార్వభౌమాధికారం,

మిగతా 2లో..

కేజ్రీవాల్‌కు దక్కని ఊరట

మధ్యంతర బెయిల్ నిరాకరించిన హైకోర్టు

న్యూఢిల్లీ(జనంసాక్షి): లిక్కర్ స్కామ్‌కు సంబంధించిన మనీలాండరింగ్ కేసులో అరెస్ట్ అయిన ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజీవ్రాల్‌కు ఢిల్లీ హైకోర్టులో ఊరట లభించలేదు.

మిగతా 2లో..

లిక్కర్ కేసుతో కేజీవ్రాల్‌కు సంబంధం లేదు

త్వరలోనే అన్ని నిజాలు బయటపెడతారు ఆయన సతీమణి సునీతా వెల్లడి

న్యూఢిల్లీ(జనంసాక్షి): ముఖ్యమంత్రి అరవింద్ కేజీవ్రాల్ హై కోర్టులో ఢిల్లీ లిక్కర్ కేసులో నిజాలను బయటపెడతారని ఆయన సతీమణి సునీత కేజీవ్రాల్ తెలిపారు. లిక్కర్ కేసులో డబ్బు ఎక్కడుందో కోర్టులో

మిగతా 2లో..

హన్మంతన్నా.. అండగా నేనున్నా

సీనియర్ నేత వీహెచ్‌కు సీఎం రేవంత్ బుజ్జగింపులు

హైదరాబాద్(జనంసాక్షి): కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావును సీఎం రేవంత్‌రెడ్డి కలుసుకుని బుజ్జగించారు. వీహెచ్‌కు తాను అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఇటీవల ఆయన ఖమ్మం లోక్‌సభ టికెట్‌ను ఆశించారు. టిక్కెట్ తనకు దక్కే అవకాశం లేదని సమాచారం అందడంతో అలక బూనారు. గత కొన్నిరోజులుగా

మిగతా 2లో..

రుణమాఫీ గురించి బీజేపీ మాట్లాడటమా?

దయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉంది : కేటీఆర్

హైదరాబాద్(జనంసాక్షి): మల్కాజ్‌గిరి బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్‌పై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. బీజేపీ నాయకులు రైతు రుణమాఫీ గురించి మాట్లాడితే దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉంటదని కేటీఆర్ పేర్కొన్నారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మల్కాజ్‌గిరి పార్లమెంట్ సమావేశంలో కేటీఆర్ ప్రసంగించారు. ఈటల రాజేందర్.. హుజురాబాద్, గజ్వేల్‌లో ఓడిపోయి.. ఇక్కడ టికెట్ తెచ్చుకున్నాడు. మేడ్చల్‌లో రాజేందర్ మాట్లాడుతూ రైతులపై ప్రేమ కురిపించాడు. 2 లక్షల రుణమాఫీ ప్రకటిస్తే నేను పోటీ నుంచి తప్పుకుంటాను అని కాంగ్రెస్ సర్కార్‌కు సవాల్ విసిరాడు. ఆయన టీఆర్ఎస్‌లో ఉన్నా అనుకుంటున్నాడు. బీజేపోళ్లు రైతు రుణమాఫీ గురించి మాట్లాడితే దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉంటది. మోదీ 10 ఏండ్లలో పద్నాలుగున్నర లక్షల కోట్ల రుణాలు మాఫీ చేసిండు. ఎవరివి అంటే.. బడా బడా బాబులు, కార్పొరేట్ సేట్లు, పెద్ద పెద్ద వ్యాపార సంస్థలు, అదానీ, అంబానీల రుణాలు మాఫీ చేసిండు. అలాంటి పార్టీలో కూర్చొని రుణమాఫీ గురించి

మిగతా 2లో..

ఛత్తీస్‌గఢ్‌లో ఎన్‌కౌంటర్

ఆరుగురు మావోయిస్టులు మృతి

బీజాపూర్(జనంసాక్షి): లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఛత్తీస్‌గఢ్‌లో ఎన్‌కౌంటర్ చోటుచేసుకుంది. బీజాపూర్ జిల్లాలో భద్రతా సిబ్బంది, మావోయిస్టుల మధ్య ఎదురు కాల్పులు జరిగాయి. చికుర్‌బత్తి– పుస్పాక అటవీ ప్రాంతంలో నక్సల్స్ దాగి ఉన్నట్లు సమాచారం రావడంతో.. డీఆర్‌జీ, సీఆర్పీఎఫ్, కోబ్రా యూనిట్ బలగాలు సంయుక్తంగా యాంటీ–నక్సల్స్ ఆపరేషన్ చేపట్టాయి. ఈ క్రమంలోనే భద్రతా సిబ్బందిపై నక్సల్స్ కాల్పులు జరిపారు. దీంతో ఎదురుకాల్పులు జరిపిన బలగాలు ఆరుగుర్ని మట్టుబెట్టాయి. ఘటనాస్థలం నుంచి

మిగతా 7 లో..

సంగారెడ్డి జిల్లాలో ఘోర రోడ్డుప్రమాదం

పెళ్లి ట్రాక్టర్ బోల్తా పడి ముగ్గురు దుర్మరణం

సంగారెడ్డి(జనంసాక్షి): సంగారెడ్డి జిల్లాలో ఘోర ప్రమాదం జరిగింది. ఆందోల్ మండలం మన్సాన్‌పల్లి శివారులో పెళ్లి బృందంతో వెళ్తున్న ఓ ట్రాక్టర్ ప్రమాదవశాత్తు బోల్తా

మిగతా 7 లో..

మీ సాహసం అద్భుతం

మీ వల్లే వల్లే ఎన్నో ప్రాణాలు నిలిచాయి

నౌకలోని భారత సిబ్బందికి బైడెన్ ప్రశంసలు

వాషింగ్టన్(జనంసాక్షి):నౌక ఢీకొనడంతో పటాప్‌స్కో నదిపై ఉన్న ఫ్రాన్సిస్ స్కాట్ కీ వంతెన కుప్పకూలిన సంగతి తెలిసిందే. ఈ ఘటనపై అమెరికా (జూం) అధ్యక్షుడు జో బైడెన్ స్పందించారు.సహాయక సిబ్బంది, నౌకలో ఉన్న భారత సిబ్బందిపై ప్రశంసలు కురిపించారు.'షిప్ తమ నియంత్రణ కోల్పోయిందని గుర్తించిన సిబ్బంది తక్షణమే స్పందించి, మేరీలాండ్ ట్రాన్స్‌పోర్టేషన్ అథారిటీని అప్రమత్తం చేశారు. దాంతో స్థానిక అధికారులు వంతెనపై రాకపోకలను ఆపివేయగలిగారు. వారి అప్రమత్తత ఎన్నో ప్రాణాలను కాపాడింది' అని బైడెన్ వెల్లడించారు. ఘటనాస్థలిలో సహాయక చర్యల్లో పాల్గొన్న సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ అత్యవసర పరిస్థితిలో అన్ని వనరులను అందుబాటులో ఉంచామన్నారు. తమ ప్రభుత్వం వంతెన పునర్నిర్మాణ పనులు చేపట్టనున్నట్లు వెల్లడించారు. అమెరికాలోని బాల్టిమోర్‌లో ఈ భారీ ప్రమాదం జరిగింది. సింగపూర్ జెం డాతో 'డాలీ' అనే నౌక బాల్టిమోర్ నుంచి శ్రీలంక రాజధాని కొలంబోకు వెళుతుండగా ఈ ఘటన చోటుచేసుకుంది. ఈ నౌకను మెర్స్క్ షిప్పింగ్ కం పెనీ అద్దెకు తీసుకుంది. నౌకలోని మొత్తం 22 మంది సిబ్బంది భార తీయులేనని కంపెనీ వెల్లడించింది. వారెవరికీ గాయాలు కాలేదని తెలిపింది.

స్పందించిన భారత ఎంబసీ

ఈ ఘటనపై అమెరికాలోని భారత రాయబార కార్యాలయం ఎక్స్(ట్విటర్)లో స్పందించింది. ఈ దుర్ఘటన వల్ల ప్రభావితమైన భారతీయ పౌరుల సహాయార్థం ప్రత్యేక హాట్‌లైన్ ఏర్పాటు చేసినట్లు తెలిపింది.

ఆ 8మంది ఎవరో?

మాజీ మంత్రి బలరాంనాయక్‌లను ఎంపిక చేశారు. ఢిల్లీలో సెంట్రల్ ఎలక్షన్ కమిటీ సమావేశంలో పాల్గొనేందుకు ఆయన ఢిల్లీకి చేరుకున్నారు. రేవంత్ రెడ్డి , డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, సీఈసీ సభ్యుడు ఉత్తమ్ కుమార్ రెడ్డి హాజరుకానున్నారు. తెలంగాణలో పెండింగ్‌లో ఉన్న లోక్‌సభ స్థానాలపై ఈ సమావేశంలో చర్చ జరగనుంది. ఇప్పటికే 2 దఫాల్లో 9 మందిని ఏఐసీసీ ప్రకటించింది. 8 స్థానాలు ఖమ్మం, భువనగిరి, మెదక్, కరీంనగర్, నిజామాబాద్, హైదరాబాద్, ఆదిలాబాద్, వరంగల్‌పై సమావేశంలో చర్చించి సీఈసీ తుది నిర్ణయం తీసుకోనుంది. 8 స్థానాల్లో 6 స్థానాలపై ఒక అభిప్రాయానికి వచ్చినట్టు సమాచారం. మూడు స్థానాలపై ఉత్కంఠ కొనసాగుతోంది. ఖమ్మం , భువనగిరి, నిజామాబాద్ స్థానాలపై కాంగ్రెస్ నేతలు కుస్తీ పడుతున్నారు. ఖమ్మం నుంచి పొంగులేటి ప్రసాద్ రెడ్డి, మల్లు నందిని, తుమ్మల యుగంధర్, రాజేంద్ర ప్రసాద్‌లు టికెట్ ఆశిస్తున్నారు. భువనగిరి నుంచి టికెట్ కోసం చామల కిరణ్, కంచర్ల చంద్రశేఖర్ రెడ్డి, గుత్తా అమిత్, కోమటి రెడ్డి ఫ్యామిలీ ప్రయత్నాలు చేస్తోంది. నిజామబాద్ టికెట్ బరిలో జీవన్ రెడ్డి, సునీల్ రెడ్డి, అనిత రెడ్డి ఉన్నారు. రాత్రికి అన్ని స్థానాలపై క్లారిటీ వచ్చే అవకాశం ఉంది. అభ్యర్థుల ప్రకటన తర్వాత పూర్తిగా గ్రౌండ్‌లోనే హస్తం శ్రేణులు ఉండనున్నాయి. పాంట్లమెంట్ స్థానాల వారీగా సమీక్షలు చేస్తూ రేవంత్ దిశానిర్దేశం చేస్తున్నారు.

15మంది అధికారుల చేతుల్లో కీలుబొమ్మగా ఎస్ఐబి

అయిన తర్వాత కూడా ముగ్గురు అదనపు ఎస్పీలు, ఐదుగురు డిఎస్పీలు అక్కడే తిష్ట వేశారు. ప్రణీత రావు నేతృత్వంలో మాజీ అధికారులు ఫోన్ ట్యాపింగ్‌కు పాల్పడ్డారు. ప్రణీతరావుకి పూర్తిగా ఐదుగురు ఇన్స్పెక్టర్లు సహకరించినట్లు గుర్తించారు. ఎస్ఐబిలో మొత్తం 38 మంది సిబ్బందితో ప్రణీత్‌రావు లాగర్ రూమ్ నడిపారు. ప్రభాకర్ రావు ఆదేశాలతో పలువురి నంబర్లను ట్రాప్ చేసిన మాజీలు.. రిటైర్డ్ అయిన అధికారులు ఓఎస్డీ పేరుతో ఎస్ఐబీలో చలామణి అయ్యారు. సర్వీస్‌లో ఉన్న అధికారుల పేర్లతో ఓఎస్డీలు అక్రమాలను సిట్ గుర్తించింది. ప్రణీత్ రావుకి సహకరించిన వారందరినీ విచారించేందుకు పోలీసులు రంగం సిద్ధం చేశారు.

ఫోన్ ట్యాపింగ్ నిందితులను వదలం:మంత్రి కొండా సురేఖ వెల్లడి

సంచలనం సృష్టిస్తున్న ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై తెలంగాణ మంత్రి కొండా సురేఖ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో నిందితులను వదిలిపెట్టబోమని ఆమె అన్నారు. తన భర్త కొండా మురళీ ఫోన్‌ను కూడా ట్యాప్ చేశారని ఆమె ఆరోపించారు. బీఆర్ఎస్ పతనం ప్రారంభమైందని ఆమె వ్యాఖ్యానించారు. సీఎం కూతురుగా ఉన్నప్పుడు లిక్కర్ అక్రమ వ్యాపారం చేశారని కొండా సురేఖ ఆరోపించారు. అవినీతి సొమ్ముతో కేసీఆర్ కుటుంబం కోట్లకు పడగలెత్తిందని ధ్వజమెత్తారు. కాళేశ్వరం అవినీతిలో బీజేపీకి వాటా ఉందని, మేఘా కృష్ణారెడ్డి బీజేపీకి వెయ్యి కోట్ల రూపాయలను పార్టీ ఫండ్‌గా ఇచ్చారని ఆరోపించారు. అందుకే కాళేశ్వరం అవినీతిపై నోరు మెదపడం లేదని అన్నారు.ఇక మంత్రి కొండా సురేఖ భర్త కొండా మురళి మాట్లాడుతూ.. కొత్త-పాత కార్యకర్తలను కలుపుకుని పోతామని అన్నారు. వారంలో ఐదు రోజులు క్యాంపు కార్యాలయంలో అందుబాటులో ఉంటామని ప్రజలు, పార్టీ శ్రేణులకు ఆయన హామీ ఇచ్చారు.

ఫోకస్ @ మల్కాజిగిరి

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి భావిస్తున్నారు. ఇటీవలే స్థానిక నేతలు, నాయకులతో సమావేశమైన ఆయన.. ఎన్నికల్లో గెలుపొందే వ్యూహాలను వారికి వివరించారు. అసెంబ్లీ ఎన్నికల్లో జరిగిన తప్పిదాలు చోటుచేసుకోవద్దని, పక్కా ప్రణాళికలు వేసుకోవాలని నేతలకు దిశానిర్దేశం చేశారు.

అందరి దృష్టి అదే స్థానంపై..

రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ.. ప్రతిపక్ష పార్టీ నేతలను ఇప్పటికే ఆకర్షిస్తుండగా లోక్‌సభ ఎన్నికల్లో అత్యధిక స్థానాలు గెలుపొందాలని లక్ష్యంగా పెట్టుకుంది. సీఎం రేవంత్‌తో పాటు ఆ పార్టీ తెలంగాణ వ్యవహారాల ఇన్‌చార్జి దీపదాస్ మున్షీ కూడా నేతలను సమన్వయపరుస్తూ కొన్ని విషయాల్లో కఠినంగానే ఉంటున్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటికీ మల్కాజిగిరి అసెంబ్లీ స్థానం కోల్పోవడంతో ఇప్పుడు మైనంపల్లి హనుమంతరావు కూడా అక్కడ కాంగ్రెస్ జెండా ఎగురవేయాలనే పట్టుదల ప్రదర్శిస్తున్నారు. స్థానిక నేతలు, కార్యకర్తలతో ఎప్పటికప్పుడు చర్చలు జరుపుతూ విజయం కృషి చేస్తున్నారు. మల్కాజిగిరిలో గెలిస్తే మల్లారెడ్డికి కూడా అడ్డుకట్ట పడుతుందని మైనంపల్లి భావిస్తున్నారు. బీఆర్ఎస్, బీజేపీ అభ్యర్థులు కూడా గట్టిపోటీనిచ్చే స్థితిలో ఉండటం, ఒకానొక సందర్భంలో కేటీఆరే ఇక్కడినుంచి పోటీచేస్తారనే ప్రచారం సాగడం మరింత రసకందాయంగా మారింది. బీఆర్ఎస్ తరపున మల్లారెడ్డి కొడుకు భద్రారెడ్డి, అలాగే ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు బరిలో ఉంటారని తప్పుకోవడం ఆ పార్టీ శ్రేణులను గందరగోళానికి గురిచేసింది. ఈ అంశం తమకంటే తమకు కలిసొస్తుందని కాంగ్రెస్, బీజేపీ భావిస్తుండటం గమనార్హం.

పట్టు కోసం.. 3 స్థానాలు ముఖ్యం..

గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో అసెంబ్లీ స్థానాలు దక్కించుకోని కాంగ్రెస్ పార్టీ.. ఈ పరిధిలో ఎలాగైనా పట్టు సాధించాలనుకుంటోంది. గతంలో కార్పొరేషన్ ఎన్నికల్లోనూ సింగిల్ డిజిట్‌కే పరిమితమైంది. అసెంబ్లీ ఎన్నికల్లో పూర్తిగా చతికిలపడిరది. ఇప్పుడు పార్లమెంట్ ఎన్నికలతో పాటు మహానగరం పరిధిలో పాగా వేయాలని కాంగ్రెస్ అధిష్టానం యోచిస్తోంది. తెలంగాణ పార్టీ ఇన్‌చార్జి దీపదాస్ మున్షీ, సీఎం రేవంత్‌తో కలిసి అదే దిశగా ప్రణాళికలు రచిస్తున్నారు. గ్రేటర్ హైదరాబాద్ మాజీ మేయర్ బొంతు రామ్మోహన్, ప్రస్తుత డిప్యూటీ మేయర్ మోతె శ్రీలతా శోభన్‌రెడ్డితో పాటు మరికొందరు కార్పొరేటర్లు హస్తం గూటికి చేరడం లోక్‌సభ ఎన్నికలకు కొంతమేర కలిసొస్తుందని అంచనా. అదేవిధంగా చేవెళ్ల, సికింద్రాబాద్ స్థానాలు కూడా దక్కించుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టిపెట్టినట్టు తెలుస్తోంది. ఆ పరిధిలోని నేతలతో, ఇతర పార్టీల ప్రజాప్రతినిధులతో ఎప్పటికప్పుడు మంతనాలు జరుపుతున్నట్టు సమాచారం. ఏదేమైనా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పట్టుబిగించేందుకు అత్యధిక లోక్‌సభ స్థానాలను 'చే'జిక్కించుకోవాలనే లక్ష్యంతో కనబడుతోంది.

మమత, కంగనలపై వ్యాఖ్యల దుమారం

లోగా వీటిపై తమకు వివరణ ఇవ్వాలని ఆదేశించింది. ఆ ఇద్దరు నేతలు చేసిన వ్యాఖ్యలు అమర్యాదకరంగా, చెడు అభిప్రాయంతో కూడుకున్నవిగా ఉన్నాయని ఈసీ పేర్కొంది. వీరిద్దరూ చేసిన వ్యాఖ్యలు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించినట్లు ప్రాథమికంగా గుర్తించామని, ఎన్నికల ప్రచార సమయంలో రాజకీయ పార్టీలు గౌరవప్రదంగా వ్యవహరించాలని ఈ సందర్భంగా సూచించింది.బెంగాల్‌లోని బర్దమాన్ - దుర్గాపూర్ నుంచి భాజపా అభ్యర్థిగా బరిలోకి దిగిన దిలీప్‌ఘోష్ ఇటీవల ముఖ్యమంత్రి మమతా బెనర్జీ కుటుంబ నేపథ్యాన్ని ఉద్దేశిస్తూ అభ్యంతరకర వ్యాఖ్యలు చేయడంపై టీఎంసీ శ్రేణులు మండిపడుతున్నాయి. అలాగే, లోక్‌సభ ఎన్నికల్లో హిమాచల్‌ప్రదేశ్‌లోని మండి నుంచి భాజపా అభ్యర్థిగా బరిలో ఉన్న సినీనటి కంగనా రనౌత్‌కు సంబంధించిన ఓ అభ్యంతరకర పోస్ట్ నెట్టింట తీవ్ర చర్చనీయాంశమైంది. కాంగ్రెస్ మహిళా నేత సుప్రియాశ్రీనేత్ ఇన్‌స్టాగ్రామ్ అధికారిక ఖాతాలో ఇది కనిపించడంతో భాజపా వర్గాలు భగ్గుమన్నాయి. ఆ పోస్టు తాను చేసింది కాదని సుప్రియ స్పష్టం చేశారు. తన అకౌంట్ చాలామంది యాక్సెస్ చేస్తుంటారని.. ఈ విషయం తన దృష్టికి రాగానే పోస్ట్‌ను తొలగించినట్లు తెలిపారు. ఎవరు ఆ పనిచేశారో తేల్చే పనిలో ఉన్నానంటూ ఆమె వివరణ ఇచ్చారు. ఈ పరిణామాల నేపథ్యంలో ఈసీ వీరిద్దరికీ షోకాజ్ నోటీసులు జారీ చేసింది.

దిలీప్ ఘోష్‌కు భాజపా షోకాజ్ నోటీసులు..

క్షమాపణలు చెప్పిన ఎంపీ

పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీపై ఎంపీ దిలీప్ ఘోష్ చేసిన వివాదాస్పద వ్యాఖ్యపై వివరణ కోరుతూ భారతీయ జనతా పార్టీ ఆయనకు బుధవారం షోకాజ్ నోటీసులు జారీ చేసింది."గౌరవనీయులైన దిలీప్ ఘోష్ మీరు చేసిన వ్యాఖ్యలు అసభ్యకరమైనవి. ఇటువంటి అన్‌పార్లమెంటరీ విధానాలకు భాజపా విరుద్ధం. మీ వ్యాఖ్యలను పార్టీ ఖండిస్తోంది. వీలైనంత త్వరగా మీ ప్రవర్తనకు గల కారణాలను పార్టీకి వివరించాలి" అని భాజపా అధికారిక ఎక్స్ ఖాతాలో పేర్కొంది.దీనిపై స్పందించిన ఘోష్ తాను చేసిన వ్యాఖ్యలకు క్షమాపణలు కోరారు. నోటీసులకు లేఖ ద్వారా అధికారికంగా సమాధానం ఇస్తానని తెలిపారు. ప్రస్తుతం బర్దమాన్-దుర్గాపూర్ లోక్‌సభ స్థానం నుంచి పోటీ చేస్తున్న ఆయన ఇటీవల తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీపై చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదమయ్యాయి.దుర్గాపూర్‌లో దిలీప్‌ఘోష్ విలేకరులతో మాట్లాడుతూ "బంగ్లా నిజేర్ మేయే కే చాయ్ (బెంగాల్‌కు సొంత కూతురే కావాలి) అని మమత చేసిన నినాదాన్ని ఎగతాళి చేశారు. దీదీ గోవాకు వెళ్లినప్పుడు తాను గోవా కూతురినని చెబుతుంటారు. త్రిపురలో త్రిపుర కుమార్తెనంటుంటారు. మమత ఏ రాష్ట్రానికి వెళ్తే ఆ రాష్ట్ర కుమార్తెగా చెప్పుకుం టుంటారు. ముందు ఆమె తన తండ్రి ఎవరో స్పష్టం చేయాలి" అంటూ అసభ్య పదజాలాన్ని ఉపయో గించారు మమతా బెనర్జీ కుటుంబ నేపథ్యాన్ని కించపరుస్తూ ఘోష్ చేసిన వ్యాఖ్యలపై తృణమూల్ కాంగ్రెస్ ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేసింది. ఎన్నికల కోడ్ అమలులో ఉన్న సందర్భంలో ఓ ముఖ్యమంత్రి గౌరవానికి, మర్యాదకు భంగం కలిగించేలా మాట్లాడి భాజపా ఎంపీ కోడ్‌ను ఉల్లంఘించారని పేర్కొంది. వారి వ్యాఖ్యలు మహి ళలపై ద్వేషం, అగౌరవభావం పెంచేలా ఉన్నాయని ఆవేదన వ్యక్తంచేసింది. వెంటనే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేసింది.

న్యాయవ్యవస్థ అన్ని వర్గాలకు చేరువవ్వాలి

యువత వేగంగా మార్పులు కోరుకుంటోందన్నారు."కింది కోర్టుల్లోనే కాదు.. హైకోర్టుల్లోనూ మౌలిక సౌకర్యాల కొరత ఉంది. కొత్త హైకోర్టు కోసం చొరవ తీసుకున్న రాష్ట్ర ప్రభుత్వం, హైకోర్టు సీజేను అభినందిస్తున్నా. నూతన భవనంలో స్త్రీలు, దివ్యాంగుల వంటి విభిన్న వర్గాలకు సౌకర్యాలుండాలి. న్యాయవ్యవస్థ విలువలు పెంపొందించేలా సీనియర్లు కృషి చేయాలి. సాంకేతిక యుగంలో కోర్టు కార్యకలాపాలకు ఇంటర్నెట్‌ను వాడుకోవాలి. ఇటీవల ఈ-కోర్టు పథకంలో భాగంగా పలు చోట్ల ఈ సేవా కేంద్రాలు ఏర్పాటయ్యాయి"అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ పి.ఎస్.నర్సింహా, జస్టిస్ పి.వి. సంజయ్ కుమార్, హైకోర్టు సీజే జస్టిస్ అలోక్ అరాధే పలువురు న్యాయమూర్తులు, న్యాయవాదులు పాల్గొన్నారు.

హన్మంతన్నా.. అండగా నేనున్నా

పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్న ఆయన.. ఇటీవల మీడియా ముందు అసంతృప్తి వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న సీఎం.. పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్‌తో మాట్లాడారు. బుజ్జగింపుల తర్వాత వి.హనుమంతరావును సీఎం వద్దకు తీసుకెళ్లారు. ప్రస్తుత రాజకీయ పరిణా మాలపై నేతలు చర్చించారు. వీహెచ్‌కు అన్నివిధాలా అం డగా ఉంటానని ముఖ్యమంత్రి భరోసా ఇచ్చారు. లోక్ సభ ఎన్నికలకు తెలంగాణలోని 17 నియోజకవ ర్గాల కుగాను ఇప్పటికే 9 స్థానాలకు అభ్యర్థులను ఖరారు చేసిన కాంగ్రెస్.. మిగిలిన 8 మందిని బుధవారం ఎంపిక చేయనుంది.

ఎక్సైజ్ కానిస్టేబుళ్లకు శిక్షణ ఏదీ?

నియామక పత్రాలతోనే మభ్య పెడితే ఎలా?

మాజీ ఐపిఎస్, బిఆర్ఎస్ నేత ప్రవీణ్

హైదరాబాద్(జనంసాక్షి):కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్బీ స్టేడియంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతులమీదుగా ఆర్భాటంగా 614 మందికి ఎక్సైజ్ కానిస్టేబుళ్లకు నియామక పత్రాలు అందజేసిందని, కానీ 40 రోజులైనా వారిని ట్రెయినింగ్‌కు పిలువకపోవడంతో త్రిశంకు స్వర్గంలో కొట్టుమిట్టాడుతున్నారని బీఆర్ఎస్ కీలక నేత, నాగర్‌కర్నూల్ ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తన ఎక్స్ ఖాతాలో ఒక పోస్టు పెట్టారు. ఈ మేరకు నియామక పత్రం అందుకుని ట్రెయినింగ్ కోసం ఎదురుచూస్తున్న ఓ ఎక్సైజ్ కానిస్టేబుల్ రాసిన లేఖను ఆయన తన పోస్టుకు జత చేశారు. రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తన చేతిలో ఏమీ లేదని చెప్పినట్టుగా బాధితులు ఆవేదన చెందుతున్నారని తను ఎక్స్‌లో పోస్ట్ చేసిన లేఖలో ఉన్న అంశాన్ని ప్రస్తావించారు. రాష్ట్రంలో అసలు ప్రభుత్వం ఉన్నదా అని ప్రశ్నించారు. అది (ప్రభుత్వం) కనిపిస్తే దయచేసి దాని జాడ చెప్పిండంటూ వ్యంగ్య ధోరణిలో తన ఎక్స్ ఫాలోవర్స్‌ను కోరారు.

నీటి వృధాను అరికట్టాలి

- సామాజిక కార్యకర్త నలబాల వేణుగోపాల్

హుజూరాబాద్, మార్చి 27 (జనంసాక్షి) :

అసలే వేసవికాలం, పైగా నీటి కొరత నెలకొన్న తరుణంలో కొందరు నీటిని వృధా చేస్తూ.. తాగునీటి ఎద్దడికీ కారకులవుతున్నారని, తక్షణమే నీటి వృధాను ప్రజలు స్వచ్ఛందంగా అరికట్టాలని సామాజిక కార్యకర్త నలుబాల వేణుగోపాల్ సూచించారు. బుధవారం పట్టణంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ఈ సంవత్సరం వాతావరణం అనుకూలించక వర్షాలు తక్కువ పడడం కారణంగా నీటి ఎద్దడి నెలకొందని ఆయన పేర్కొన్నారు. ఎంతో ముందు చూపుతో గత బిఆర్ ఎస్ ప్రభుత్వం మిషన్ భగీరథ ద్వారా పట్టణంలలో, గ్రామాలలో ఇంటింటికి పైపు లైన్లు వేసి నీటి సౌకర్యం కల్పించగా కొందరు మిషన్ భగీరథ నీరును పట్టించుకోకుండా పైపులను వృధాగా వదిలేస్తుండడంతో నీరు వృధాగా పోతుందని, అలాగే వాకిళ్ళు మోటార్ పైపులతో పడుతూ నీళ్లను వృధా చేస్తూ తాగునీటి కొరత సృష్టిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మన పక్క రాష్ట్రలైన కర్ణాటక, మహారాష్ట్ర తదితర రాష్ట్రాలలో నీటి ఎద్దడి నెలకొని అక్కడి ప్రజలు అనేక ఇబ్బందులు పడుతుండగా చూసి కూడా ఇక్కడి ప్రజలు మారడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలలో చైతన్యం రానంతవరకు నీటి వృధా జరుగుతూనే ఉంటుందని ఇప్పటికైనా ప్రజలు చైతన్యవంతులై తాగునీటి ఎద్దడి పూర్తిస్థాయిలో రాకముందే మేలుకొని నీటిని పొదుపుగా వాడుకుంటూ నీటి వృధాను అరికట్టాలని వేణుగోపాల్ సూచించారు. అధికారులు సైతం ప్రజలకు నీటి వృధాపై అవగాహన కల్పించి, తాగునీటి ఎద్దడి రాకుండా తగిన చర్యలు తీసుకోవాలని వేణుగోపాల్ సూచించారు.

కేజ్రీవాల్ అరెస్టుపై అమెరికా జోక్యంపై మోదీ సర్కారు అభ్యంతరం

అంతర్గత వ్యవహారాలను గౌరవించాలని మేం భావిస్తున్నాం. తోటి ప్రజాస్వామ్య దేశాల విషయంలో ఈ బాధ్యత మరింత ఎక్కువగా ఉంటుంది. లేదంటే సంబంధాలు దెబ్బతింటాయి. భారత న్యాయ ప్రక్రియలు స్వతంత్ర న్యాయవ్యవస్థపై ఆధారపడి ఉంటాయి. ఇందులో కచ్చితమైన, సమయానుకూల ఫలితాలు వస్తాయి. దీనిపై అంచనాలు వేయడం సరికాదు" అని అగ్రరాజ్యానికి విదేశాంగశాఖ స్పష్టంగా చెప్పింది.కేజ్రీవాల్ అరెస్టుపై ఈ-మెయిల్‌లో అడిగిన ఓ ప్రశ్నకు అమెరికా విదేశాంగశాఖ అధికార ప్రతినిధి మంగళవారం బదులిచ్చారు. భారత్‌లోని ప్రతిపక్ష నేత అరెస్టుకు సంబంధించిన నివేదికలను నిశితంగా పరిశీలిస్తున్నామని, ఈ కేసులో పారదర్శక విచారణను ప్రోత్సహిస్తున్నామని పేర్కొన్నారు. దీనిపై దిల్లీ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది.అంతకుముందు జర్మనీ విదేశాంగశాఖ కూడా ఇదే విధమైన అధికారిక ప్రకటన విడుదల చేసింది. 'భారత్ ప్రజాస్వామ్య దేశం. ఆరోపణలు ఎదు ర్కొంటున్న కేజ్రీవాల్ న్యాయపరమైన, నిష్పాక్షికమైన విచారణకు అర్హులు. ఆరోపణలు ఎదుర్కొంటున్న కేజ్రీవా ల్ న్యాయపరమైన, నిష్పాక్షికమైన విచారణకు అర్హులు. అందుబాటులో ఉన్న చట్టపరమైన మార్గాలను ఎలాంటి పరిమితులు లేకుండా ఆయన వినియోగిం చుకోవచ్చు" అని ఆ ప్రకటనలో పేర్కొంది. దీనిపై అభ్యంతరం వ్యక్తం చేసిన భారత్.. సమన్లు ఇచ్చింది. ఇది తమ అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకోవడమేనని మండిపడింది.

లిక్కర్ కేసుతో కేజీవ్రాల్‌కు సంబంధం లేదు

వెల్లడిస్తారని.. ఆధారాలు కూడా తెలియజేస్తారని చెప్పారు. బుధవారం కేజీవ్రాల్ ను కలిసిన తర్వాత ఆమె మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సునితా కేజీవ్రాల్ మాట్లాడుతూ.. లిక్కర్ కేసులో కేజీవ్రాల్ కు సంబంధం లేదని.. ఆయనను అక్రమంగా అరెస్టు చేశారని మండిపడ్డారు.లిక్కర్ కేసులో ఈడీ అధికారులు 250కిపైగా దాడులు చేశారన్నారు. డబ్బు కోసం సోదాలు చేశారని.. కాని, వారికి ఏం కనిపెట్టలేకపోయారని చెప్పారు.మార్చి 28, గురువారం కోర్టులో కేజీవ్రాల్ అన్ని విషయాలను వెల్లడిస్తారని అన్నారు. లిక్కర్ కేసులో దేశ ప్రజలకు కేజీవ్రాల్ నిజాలను చెబుతారని తెలిపారు. రెండు రోజుల క్రితం కేజీవ్రాల్.. ఢిల్లీలో నీళ్ల సమస్యలు తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకోవాలని మంత్రి అతిషికి లేఖ రాశారని.. అందుకు కేజీవ్రాల్ పై కేంద్ర సర్కార్ కేసు నమోదు చేసిందన్నారు. ఢిల్లీని నాశనం చేయాలనుకుం టున్నా రా?.. ప్రజలు ఇబ్బందులు పడాలని కోరుకుం టున్నారా? అంటూ కేంద్రాన్ని నిలదీశారు. కేజీవ్రాల్ జైలులో ఉన్నా.. ఆయన ఆత్మ ప్రజల్లో ఉందని సునీతా కేజీవ్రాల్ చెప్పారు. కాగా, ఈనెల 21 ఈడీ అధికారులు కేజీవ్రాల్ ను అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం ఏడు రోజుల ఈడీ కస్టడీలో ఉన్నారు కేజీవ్రాల్. ఈరోజుతో కస్టడీ ముగియడంతో గురువారం ఆయనను ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టులో హాజరుపర్చనున్నారు ఈడీ అధికారులు.

కస్టడీలో క్షీణించిన కేజ్రీవాల్ ఆరోగ్యం..

మద్యం విధానానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో అరెస్టయిన దిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ప్రస్తుతం ఈడీ కస్టడీలో ఉన్నారు.అయితే గత కొన్ని రోజులుగా ఆయన ఆరోగ్యం క్షీణించినట్లు తెలుస్తోంది. డయాబెటిక్‌తో బాధపడుతున్న ఆయనకు కస్టడీలో షుగర్ లెవల్స్ దారుణంగా పడిపోయాయని ఆమ్‌ఆద్మీ పార్టీ వర్గాలు ఆరోపించాయి."చక్కెర స్థాయిల్లో తీవ్ర హెచ్చుతగ్గులు ఉంటున్నట్లు తెలుస్తోంది.ఇది అత్యంత ప్రమాదకర పరిస్థితి అని వైద్యులు చెబుతున్నారు" అని ఆప్ వర్గాలు పేర్కొన్నాయి. అంతకుముందు కేజ్రీవాల్ సతీమణి సునీత కూడా తన వీడియో సందేశంలో ఈ విషయాన్ని ప్రస్తావించారు. 'ఈడీ కస్టడీలో ఉన్న ఆయనను కలిసినప్పుడు షుగర్ లెవల్స్ పడిపోతున్నట్లు చెప్పారు. ఆయన ఆరోగ్యంగా ఉండాలని ప్రార్థిద్దాం" అని అన్నారు.కేజ్రీవాల్ కస్టడీ గురువారం తో ముగియనుంది. రేపు ఆయనను కోర్టులో హాజరుపర్చనున్నారు. ఆ సమయంలో కేసు గురించి నిజాలన్నీ సీఎం బయటపెడతారని సునీత తెలిపారు. మద్యం కేసులో డబ్బుకు సంబంధించిన ఆధారాలను ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. మరోవైపు, తన అరెస్టును సవాల్ చేస్తూ సీఎం దాఖలు చేసిన పిటిషన్‌పై దిల్లీ హైకోర్టు నేడు విచారణ జరుపుతోంది.

కేరళ సీఎం కుమార్తెపై

మనీలాండరింగ్ కేసు

కొచ్చి(జనంసాక్షి): కేరళ సీఎం పినరయి విజయన్ కుమార్తె వీణా విజయన్ తోపాటు మరికొందరిపైనా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అక్రమ నగదు చలామణి చట్టం కింద కేసు నమోదు చేసింది. ఆమెకు చెందిన ఐటీ సంస్థకు ఓ ప్రైవేటు కంపెనీ అక్రమంగా చెల్లింపులు చేసిందనే ఆరోపణలతో కేసు నమోదు చేసినట్లు ఈడీ అధికారులు తెలిపారు. దీని విచారణకు సంబంధించి వీణాతో పాటు మరికొందరికి త్వరలో సమన్లు జారీ చేయనుంది.కొద్ది రోజుల క్రితం కేంద్ర కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలోని సీరియస్ ఫ్రాడ్ ఇన్వెస్టిగేషన్ కార్యాలయం దాఖలు చేసిన ఫిర్యాదును పరిగణనలోకి తీసుకుని వీణాతోపాటు ఆమె సంస్థ, మరికొందరిపై ఈడీ పీఎంఎల్ఏ కేసు నమోదు చేసింది. కొచ్చిన్ మినరల్స్ అండ్ రూటైల్ లిమిటెడ్ అనే సంస్థ వీణాకు చెందిన ఎక్సాలాజిక్ సొల్యూషన్స్ కంపెనీకి 2018-19 మధ్య అక్రమంగా రూ.1.72 కోట్లు చెల్లింపులు చేసినట్టు ఆదాయపన్ను శాఖ గుర్తించింది. కొచ్చిన్ మినరల్స్‌కు ఎక్సాలాజిక్ ఎలాంటి సర్వీస్‌ను అందించకుండానే ఈ చెల్లింపులు జరిగినట్లు ఐటీ శాఖ పేర్కొంది. దీంతో ఎక్సాలాజిక్‌పై ఎస్ఎఫ్ఐఓ విచారణ జరిపి అక్రమంగా చెల్లింపులు జరిగినట్లు వెల్లడించింది. మరోవైపు ఎస్ఎఫ్ఐఓ విచారణకు వ్యతిరేకంగా ఎక్సాలాజిక్ దాఖలు చేసిన పిటిషన్‌ను కర్ణాటక హైకోర్టు ఇప్పటికే కొట్టివేసింది.

తెలంగాణ టెట్‌కు దరఖాస్తులు షురూ..

హైదరాబాద్(జనంసాక్షి):తెలంగాణ ఉపాధ్యాయ అర్హత పరీక్షకు దరఖాస్తుల ప్రక్రియ మొదలైంది. అర్హులైన, ఆసక్తి కలిగిన అభ్యరులు ఏప్రిల్ 10వ తేదీ వరకు ఆన్‌లైన్ లో దరఖాస్తు చేసుకో వచ్చు.షెడ్యూల్ ప్రకారం.. ఆన్‌లైన్ ఆధారిత టెట్ పరీక్ష మే 20 నుంచి జూన్ 3 మధ్య రెండు సెషన్లలో నిర్వహిస్తారు. ఈ పరీక్షలు ఉదయం 9 గంటల నుంచి 11.30 గంటల వరకు; అలాగే, మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు ఉంటాయి. మ

కేటీఆర్.. లై డిటెక్టర్‌కు వస్తారా..?

ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి సవాల్ • మాజీ సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు ట్యాప్ చేసినట్టు వెల్లడి

హైదరాబాద్ బ్యూరో (జనంసాక్షి) : ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి కేటీఆర్‌లు జైలుకు వెళ్లాల్సిందే అని మహబూబ్‌నగర్ కాంగ్రెస్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. గాంధీభవన్‌లో బుధవారం ఆయన మీడియాసమావేశంలో మాట్లాడారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం బయటకు వచ్చాక కేటీఆర్ మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్నారని విమర్శించారు. ఫోన్ ట్యాపింగ్ కోసం నవీన్ రావు, శ్రవణ్ రావు సర్వేంట్ ఎక్విప్మెంట్ కొనుగోలు చేశారు. మాజీ సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు ఇంటలిజెన్స్ చీఫ్ ప్రభాకర్ రావు ఫోన్ ట్యాపింగ్ చేశారని వివరించారు. ఈ విషయంలో మీ ప్రమేయం లేకపోతే లై డిటెక్టర్‌కు వస్తారా..? అని సవాల్ చేశారు. ఫోన్ ట్యాపింగ్ విషయంలో కేసీఆర్ ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. పదేండ్ల పాలనలో ప్రయివేట్ ట్యాపింగ్

యూనివర్సిటీలు ఏర్పాటు చేశారని కీలక ఆరోపణలు చేశారు. శ్రవణ్ రావు, నవీన్ రావు ఫోన్ ట్యాపింగ్‌తో వ్యక్తులను బెదిరించి వందల కోట్లు దండుకున్నారని అన్నారు. ఈ విషయంలో సిట్ వేసి.. లోతైన దర్యాప్తు చేయాలని డిమాండ్ చేశారు. ధరణిలో కొన్ని వందల ఎకరాలు నవీన్ రావు పేరుపై బదలాయించారని తెలిపారు. నిఘా వ్యవస్థను దుర్వినియోగం చేశారని మండిపడ్డారు. చెల్లి కవిత తీహార్ జైలుకు వెళ్తే.. కేటీఆర్ మాత్రం ఎమ్మెల్సీ సీటు కోసం గోవాలో చిందులు వేశాడని విమర్శించారు. అసలు కేటీఆర్‌కు సీఎం రేవంత్ రెడ్డిని విమర్శించే అర్హత, స్థాయి లేవని అన్నారు. అన్ని బాగున్నప్పుడు మీ ఫ్యామిలీ మెంబెర్స్ పోటీ చేయడం కాదు.. ఇప్పుడు ఎందుకు చేయడం లేదని ప్రశ్నించారు. ముగ్గురు కుటుంబ సభ్యులు మూడు చోట్ల పోటీ చేయాలని సూచించారు. ఈ సమావేశంలో భవనారెడ్డి, శ్రీకాంత్ యాదవ్, ప్రధాన కార్యదర్శులు ప్రమోద్, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

చాలా మంది బాధితులు : యెన్న

ఫోన్ ట్యాపింగ్ విషయంలో చాలా మంది భాదితులు ఉన్నారని ఎమ్మెల్యే యెన్నం తెలిపారు. తాను డీజీపీకి ఫిర్యాదు చేసినట్టు, అందరూ ఫిర్యాదు చేయాలని సూచించారు. ప్రతీ జిల్లాలో ఒక సెంటర్ ఏర్పాటు చేసి.. ఫోన్ ట్యాపింగ్ ఫిర్యాదు లు స్వీకరించాలన్నారు. రాష్ట్రంలో వీళ్ల ఆగడలు తెలిసి కూడా కేంద్రంలో ఉన్న వ్యక్తులు మౌనంగా ఎందుకు ఉన్నారో అర్థం కావడం లేదన్నారు. దొంగలు, దొంగలు కలిసి ఊళ్లు పంచుకున్న చందంగా బీజేపీ, బిఆర్ఎస్ వ్యవహరించాయని విమర్శించారు.

సుస్మిత పటేల్ మా రాజకీయ వారసురాలు

మంత్రి కొండా సురేఖ మురళి దంపతుల వెల్లడి

వరంగల్ ఈస్ట్, మార్చి 27 (జనంసాక్షి) : కొండా సుస్మిత పటేల్ మా రాజకీయ వారసురాలు అని రాష్ట్ర మంత్రి కొండా సురేఖ మురళి దంపతులు వెల్లడించారు. బుధవారం వరంగల్ ఓసీటీలో వరంగల్ తూర్పు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుస్మిత పటేల్ ప్రజల కష్టసుఖాల్లో మమేకమై వారి కి కావలసిన సేవలు అందే విధంగా ముందుకు సాగుతుందని పేర్కొన్నారు. వరంగల్ తూర్పు నియోజకవర్గం ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా వారికి కావలసిన సేవలు అందించేందుకు ఈ క్యాంప్ కార్యాలయం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. అదేవిధంగా కాంగ్రెస్ కార్యకర్తలను నాయకులను అందరినీ కంటికి రెప్పలా కాపాడుకుంటానని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో టి పి సి సి కార్యదర్శి మీసాల ప్రకాష్ టిపిసిసి మెంబర్ నల్గొండ రమేష్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు గోపాల నవీన్ రాజ్ కార్పొరేటర్లు గుండేటి నరేంద్ర కుమార్ మస్కుల బాబు బాలినే సురేష్ సురేష్ జోషి బసవరాజ్ కుమార్ పోశాల పద్మ, కెడల పద్మ జనార్ధన్ వరంగల్ నారగోని స్వప్న, గిరి గిరి పుష్ప సీనియర్ కాంగ్రెస్ నాయకులు కుచన రవీందర్, షేర్ల కిషోర్, క్రాంతి, శ్రీనివాస్, బోలుగొడ్డు అనిల్ కన్నెబోయిన సునీత, సంపత్, బత్తిని వసుంధర, అఖిల్ దాసరి రాజేష్ మాజీ కార్పొరేటర్లు జారతి రమేష్ కత్తెరసాల వేణుగోపాల్ అంబి సాంబరాజు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

ఉప్పల్ బీఆర్ఎస్‌కు భారీ షాక్

నియోజకవర్గంలో పార్టీ వీడుతున్న నేతలు, కార్యకర్తలు

కాంగ్రెస్‌లోకి మాజీ కార్పొరేటర్ పజ్జురి పావనిరెడ్డి, ఇతరులు

కాప్రా, మార్చి 27 (జనంసాక్షి) : ఉప్పల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ కు భారీ షాక్ తగిలింది. బుధవారం ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి సమక్షంలో సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాప్రా సర్కిల్లోని ఏ ఎస్ రావు నగర్ మాజీ కార్పొరేటర్ పజ్జురి పావని రెడ్డి భారీ ఎత్తున బిఆర్ఎస్ కార్యకర్తలతో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో పావని రెడ్డితో పాటు భారీ సంఖ్యలో టిఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు చేరారు. పార్టీలో చేరిన పావని రెడ్డికి రేవంత్ రెడ్డి పార్టీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యంలో ప్రజాపాలన నడుస్తుందని ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి అమలు చేస్తున్న ఆరు గ్యారంటీల అమలతో అన్ని పార్టీల దృష్టి కాంగ్రెస్ వైపు మళ్లీందన్నారు. కార్యక్రమంలో

సీనియర్ నాయకులు రాఘవ రెడ్డి, అంజి రెడ్డి, సీతారాం రెడ్డి పాల్గొన్నారు, బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లో చేరిన నాయకులు సుదర్శన్ రెడ్డి, వంజరి ప్రవీణ్, వెంకట్ రెడ్డి, సురేందర్ చారి, బాల్ నర్సింహ, కాశృపి రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, నాగేశ్వర్ రెడ్డి, కృష్ణ రెడ్డి, వెంకట్ రెడ్డి, విజయేందర్, నర్సిములు, కాంత రెడ్డి, రాజు, సాయి, శ్రీనివాస్, కుందంపల్లి నర్సింహా, గోవర్ధన్, రాజేంద్ర ప్రసాద్, సత్తి రెడ్డి, రెడ్డిఅప్ప రెడ్డి, సుధాకర్, సింగం రాజు, మోహన్, రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

అప్పుల బాధతో.. కౌలు రైతు ఆత్మహత్య

నల్లబెల్లి, మార్చి 27 (జనంసాక్షి) : అప్పుల బాధతో కౌలు రైతు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని ఆసరవెల్లి గ్రామంలో బుధవారం చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు, పోలీసుల కథనం ప్రకారం... ఆసరవెల్లి గ్రామానికి చెందిన నునావత్ నవీన్(27) అనే రైతుకు ఎకరం 27 గుంటల భూమి సొంత ఊరిలో కలదు. దీనితోపాటు మూడు ఎకరాల భూమిని కౌలుకు తీసుకొని వ్యవసాయాన్ని చేస్తున్నాడు. పెట్టుబడి కోసం 5 లక్షల రూపాయలను తెలిసిన వారి దగ్గర అప్పు చేశాడు. పంటలు బాగా పండితే అప్పులు తీరుస్తామనుకున్నాడు. ఈ క్రమంలో పంటలు సరిగా పండగ దిగుబడి రాకపోవడంతో అప్పులు ఎలా తీర్చాలో తెలియక మనస్థాపానికి గురై ఈ నెల 19న ఇంట్లో ఎవరు లేని సమయంలో పురుగుల మందు తాగాడు. గమనించిన కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం నర్సంపేటలోని ప్రవేట్ హాస్పిటల్‌కు తరలించగా చికిత్స పొందుతూ బుధవారం మృతిచెందారు. మృతునికి భార్య, కుమారుడు, కూతురు ఉన్నారు. మృతుని భార్య నునావత్ కల్పన ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చూస్తున్నట్లు ఎస్సై రామారావు తెలిపారు.

మాజీ మంత్రి సబితాపై డీజీపీకి ఫిర్యాదు

- ఎన్నికల్లో నా ఫోన్ ట్యాపింగ్ చేసిన సబితా..
- దొంగ ఓట్లు, ఫోన్ ట్యాప్ ద్వారానే ఆమె గెలిచారు
- మెదక్ ఎంపీ అభ్యర్థి రఘునందన్ రావుతో కలిసి డీజీపీ రవిగుప్తాకు అందెల శ్రీరాములు ఫిర్యాదు

మహేశ్వరం, మార్చి 27 (జనంసాక్షి) : ఎన్నికల్లో మాజీమంత్రి సబితా ఇంద్రారెడ్డి అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని ఆరోపించారు మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ ఇన్చార్జి అందెల శ్రీరాములు యాదవ్. బుధవారం నాడు డీజీపీ కార్యాలయంలో డీజీపీ రవి గుప్తాను కలిసి ఫోన్ ట్యాపింగ్‌పై.. మెదక్ ఎంపీ అభ్యర్థి రఘునందన్ రావుతో కలిసి అందెల శ్రీరాములు యాదవ్ ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ... మాజీ మంత్రి సబితమ్మ పోలీసులను అడ్డం పెట్టుకుని నాఫోన్‌ను ట్యాపింగ్ చేసినట్లు అనుమానం వ్యక్తం చేశారు. మహేశ్వరం నియోజకవర్గంలో దొంగ ఓట్లు, నా ఫోన్ ట్యాప్ ద్వారా గెలిచారని.. అయినా నైతిక విజయం నాదేనన్నారు. ఉప ఎన్నికలు సహా సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీ నాయకుల ఫోన్ ట్యాపింగ్ ద్వారా ఇబ్బందులకు గురి చేశారని తెలిపారు శ్రీరాములు యాదవ్. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం కన్వీనర్ ఎల్మేటి దేవేందర్ రెడ్డి, వెంకటేశ్ సహా బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

కోల్‌మైన్స్ పెన్షన్-1998ను సవరించాలి

జనక్ ప్రసాద్‌కు సన్మానం

ప్రత్యేక ప్రతినిధి/జనంసాక్షి : ఐన్‌టియుసి నాయకుడు బి.జనక్ ప్రసాద్‌ను సన్మానించిన సింగరేణి రిటైర్డ్ ఆఫీసర్స్ అసోసియేషన్, కోల్ పెన్షనర్స్ అసోసియేషన్, సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు. హైదరాబాద్‌లో ఐన్‌టియుసి సెక్రటరీ జనరల్, కోల్ వేజ్ బోర్డ్ సభ్యులు బి.జనక్ ప్రసాద్ తెలంగాణ రాష్ట్ర కనీస వేతన సలహా మండలికార్పోరేషన్ ఛైర్మెన్ ఎన్నికైన సందర్భంగా సింగరేణి విశ్రాంత ఉద్యోగులు ఘనంగా సన్మానించారు. విశ్రాంత ఉద్యోగుల సమస్యలైన కోల్‌మైన్స్ పెన్షన్-1998 సవరించి కనీస పెన్షన్ రూ.15,000 చెల్లించాలని, పెన్షన్ పథకంలోని నిబంధన ప్రకారం ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి సమీక్షించి కరువు భత్యంతో కూడిన పెన్షన్ చెల్లించాలని కాంట్రిబ్యూటరీ పోస్ట్ రిటైర్మెంట్ మెడికల్ (సిపిఆర్‌యంఎస్) స్కీం కార్డ్ ద్వారా అపరిమిత వైద్య సౌకర్యాలు కల్పించాలని, హైద్రాబాద్,వరంగల్, కరీంనగర్, ఖమ్మం, లాంటి పరిసర ప్రాంతాల్లో నివసించే విశ్రాంత ఉద్యోగులకు ఉచితంగా ఔట్ పేషంట్ వైద్యం కొరకు ప్రత్యేక వైద్య విభాగం ఏర్పాటు చేయాలని, వివిధ ఏరియాలో ఖాళీగా ఉన్న క్వాటర్స్‌లను విశ్రాంత ఉద్యోగులకు ఇవ్వాలని, విశ్రాంత ఉద్యోగుల మెడికల్ కార్డ్స్ దేశవ్యాప్తంగా అపరిమిత వైద్యసేవలు అన్ని హాస్పిటల్ నందు చెల్లుబాటయ్యేవిధంగా ఉత్తర్వులు జారీ చేయాలని, బీబీనగర్‌లోని ఎయిమ్స్ హాస్పిటల్ నందు మెడికల్ కార్డ్ ద్వారా వైద్య సౌకర్యం కల్పించాలని, సింగరేణి ఆసుపత్రుల్లో వైద్యం స్వీకరించిన విశ్రాంత ఉద్యోగులకు సిపిఆర్‌యంఎస్ కార్డుల నుంచి నిమ్స్ టారిఫ్‌లో 40% రికవరీ నిలుపుదల చేసి ఉచితంగా వైద్యం అందించాలని రాష్ట్ర ప్రభుత్వం చెల్లించే వృద్ధాప్య పెన్షన్ సింగరేణి విశ్రాంత ఉద్యోగులకు వర్తింపజేయాలని, తెల్ల రేషన్ కార్డులు మంజూరు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యంతో సంప్రదింపులు జరిపి పై సమస్యలు పరిష్కారం కొరకు కృషి చేయాలని వినతిసమర్పించారు. కార్యక్రమంలో సింగరేణి రిటైర్డ్ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కె.వాసుదేవ్ రావ్, ఎ. బుచ్చిప్రసాద్, కోల్ పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కె.ఆర్.సి రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఏనుగు రవీందర్ రెడ్డి, సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉప ప్రధాన కార్యదర్శి ఆళ వందార్ వేణు మాధవ్, ఉపాధ్యక్షులు కె.బీరయ్య, వెంకట రమణ, ప్రభాకర్ రావు, సత్యనారాయణ రెడ్డి, లక్ష్మ రెడ్డి, ఐ.ఆర్.కె రావు, మాధవ రెడ్డి, సత్యలింగం ఏ.చంద్రమౌళి తదితర విశ్రాంత ఉద్యోగులు, అధికారులు పాల్గొన్నారు.

ఎక్సైజ్ కానిస్టేబుళ్లకు శిక్షణ ఏదీ?

నియామక పత్రాలతోనే మభ్య పెడితే ఎలా?

మాజీ ఐపిఎస్, బిఆర్ఎస్ నేత ప్రవీణ్

హైదరాబాద్, మార్చి27 (జనంసాక్షి) : కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్బీ స్టేడియంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతులమీదుగా ఆర్భాటంగా 614 మందికి ఎక్సైజ్ కానిస్టేబుళ్లకు నియామక పత్రాలు అందజేసిందని, కానీ 40 రోజులైనా వారిని ట్రెయినింగ్‌కు పిలువకపోవడంతో త్రిశంకు స్వర్గంలో కొట్టుమిట్టాడుతున్నారని బీఆర్ఎస్ కీలక నేత, నాగర్‌కర్నూల్ ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తన ఎక్స్ ఖాతాలో ఒక పోస్టు పెట్టారు. ఈ మేరకు నియామక పత్రం అందుకుని ట్రెయినింగ్ కోసం ఎదురుచూస్తున్న ఓ ఎక్సైజ్ కానిస్టేబుల్ రాసిన లేఖను ఆయన తన పోస్టుకు జత చేశారు. రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తన చేతిలో ఏమీ లేదని చెప్పినట్టుగా బాధితులు ఆవేదన చెందుతున్నారని తను ఎక్స్‌లో పోస్ట్ చేసిన లేఖలో ఉన్న అంశాన్ని ప్రస్తావించారు. రాష్ట్రంలో అసలు ప్రభుత్వం ఉన్నదా అని ప్రశ్నించారు. అది (ప్రభుత్వం) కనిపిస్తే దయచేసి దాని జాడ చెప్పిండంటూ వ్యంగ్య ధోరణిలో తన ఎక్స్ ఫాలోవర్స్‌ను కోరారు.

పంటలు ఎండుతున్నా పట్టింపు ఏదీ

మండిపడ్డ మాజీమంత్రి కొప్పుల

పెద్దపల్లి,మార్చి27 (జనంసాక్షి) : నీళ్లు లేక పంటలు ఎండిపోతున్నా కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని మాజీ మంత్రి, పెద్దపలి బిఆర్ఎస్ ఎంపి అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులు రోడ్డెక్కి ఆందోళన చేస్తున్నా పట్టించుకోవడం లేదన్నారు. బుధవారం జిల్లాలోని పెద్దపల్లి మండలం చీకురాయి, భోజన్నపేట గ్రామాల మధ్య హుస్సేన్ మియా వాగు వెంట సాగునీరందక ఎండుతున్న పంట పొలాలను ఆయన పరిశీలించారు. చీకురాయి శివారులో ఎండుతున్న వరిపంటను చూసి రోదిస్తున్న రైతు ఆకుల వెంకటేష్‌ను ఓదార్యారు. రైతులతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చేతి కొచ్చిన పంటలు నీళ్లు లేక ఎండిపోతుంటే ప్రభుత్వం చోద్యం చూస్తుందన్నారు. తక్షణమే రైతులకు సాగు నీరు అందించి పంటలను కాపాడాలన్నారు. ఆయన వెంట బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్, పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి పలువురు నాయకులు, రైతులు ఉన్నారు.

ఎండిన పంటలకు పరిహారం చెల్లించాలి

దుబ్బాక ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి

మెదక్,మార్చి27 (జనంసాక్షి) : కాంగ్రెస్ ప్రభుత్వంతోనే కరువొచ్చిందని, ఎండిన పంట పొలాలకు నష్ట పరిహారం ఇచ్చి ఆదుకోవాలని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మెదక్ జిల్లా నార్సింగి మండలంలోని నర్సంపల్లి తండాలో ఎండిపోయిన పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నో సంవత్సరాల నుంచి వ్యవసాయం మీద ఆధారపడి బతికే రైతు కుటుంబాలు పంటలు ఎండిపోవడంతో ఎంతో నష్టపోయారన్నారు. పంట పొలాలను కాపాడటానికి ప్రాజెక్టుల గేట్లు ఎత్తాలని, అది మరిచి ప్రతిపక్ష నాయకులను చేర్చుకోవడానికి పార్టీ గేట్లు ఎత్తుతున్నారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతుభరోసా, రుణమాఫీ ఏమైందని ఆయన ప్రశ్నించారు. ప్రభుత్వం వచ్చిన తర్వాత మరి కరెంటు కూడా సక్రమంగా రావట్లేదు..ఇప్పటికైనా నీళ్లు విడిచి పంటలను కాపాడాలని అన్నారు. ఎండిపోయిన పంటలకు ఎకరానికి 15 వేల రూపాయలు పరిహారం అందించాలన్నారు. మల్లన్న సాగర్, కొండ పోచమ్మ సాగర్ నుంచి పంట పొలాలకు నీళ్లను విడుదల చేసి వాగు వంకలు, చెరువు కుంటలు నింపాలని డిమాండ్ చేశారు.

కారణజన్ముడు కేసిఆర్.. కలియుగ రాముడు కేసిఆర్ పాట ఆవిష్కరణ

నాచారం(జనంసాక్షి) : తెలంగాణభవన్‌లో మాజీ మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా దండెం దరువు యుట్యూబ్ ఛానెల్ ద్వారా దండెం నరేందర్ రాసి, పాడిన కారణజన్ముడు కేసిఆర్ కలియుగ రాముడు కేసిఆర్ పాటలు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు గుమ్మడి జంపాల్ రెడ్డి, సాయికుమార్, భూపతి అశోక్, మానుపాటి నరేష్, కత్తుల రాజ్ కుమార్, రాంచెర్ల బాలనర్సింహా, పూస రమేష్, భూపాల్ గౌడ్, హరినాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అలవర్చుకోవాలి

సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ శ్రీవాత్సవ ఫినెటిక్ విప్లవం అంశంపై జాతీయ సదస్సు

వరంగల్ బ్యూరో, మార్చి 27 (జనంసాక్షి) : ప్రపంచీకరణ నేపథ్యంలోనే ఆధునిక సాంకేతిక విప్లవం కొత్త పుంతలు తొక్కుతోందని, మానవ అభివృద్ధిలో సాంకేతిక పరిజ్ఞానం నిత్య అవసరము అయిందని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ కామర్స్ ,బిజినెస్ మేనేజ్మెంట్ విభాగం ఆచార్యులు చేతన్ శ్రీవత్సవ అన్నారు. కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల కామర్స్, బిజినెస్ మేనేజ్మెంట్ విభాగం ఆధ్వర్యంలో"ఫినెటిక్ విప్లవం" అనే అంశంపై బుధవారం నిర్వహించిన రెండు రోజుల జాతీయ సదస్సు ప్రారంభ సమావేశానికి ముఖ్యఅతిథిగా శ్రీవత్సవ పాల్గొన్నారు. ఈ ప్రారంభ సమావేశానికి ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో ఉస్మానియా

యూనివర్సిటీ ప్రొఫెసర్ నరేష్ రెడ్డి, సాఫ్ట్ టెట్ సిస్టమ్స్ హెచ్ఆర్ డైరెక్టర్ నరీన్, కామర్స్ బిజినెస్ మేనేజ్మెంట్ దీన్ ఫ్యాకల్టీ ప్రొఫెసర్. అమరవేణి, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ రమేష్, సెమినార్ డైరెక్టర్ డాక్టర్ కనకయ్య పాల్గొన్నారు. ప్రొఫెసర్ శ్రీవత్సవ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ఫీనెక్టివ్ విప్లవం రూపాంతరం చెందిందని ఆర్థిక సేవలు పూర్తిగా డిజిటలైజేషన్ అయిందన్నారు. ప్రతి చిన్న వస్తువు కొనుగోలు చేయాలన్న డిజిటల్ మార్కెట్ విధానం కొనసాగుతుందన్నారు. బ్యాంకింగ్ రంగం పూర్తిగా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం పై ఆధారపడి డిజిటల్ చెల్లింపులు చేస్తున్నారన్నారు. కె. నరీన్ మాట్లాడుతూ స్మార్ట్ ఫోన్, ఇంటర్నెట్ విధానాలతో ప్రపంచం వ్యాపార రంగాన్ని కొనసాగిస్తుందన్నారు. సమాజంలో ప్రతి వ్యక్తి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించే పరిజ్ఞానాన్ని నేర్చుకున్నారన్నారు. మార్కెట్లో ఏ వస్తువు కొనుగోలు చేయాలన్న స్మార్ట్ఫోన్తో చేయవచ్చని పేర్కొన్నారు. ప్రొఫెసర్ నరేష్ రెడ్డి మాట్లాడుతూ డిజిటల్, ఈ కామర్స్ విధానంతో జేబులో జీరో బడ్జెట్ తో ఆర్థిక లావాదేవీలను కొనసాగించవచ్చని, అయితే ఒకప్పుడు బ్యాంకింగ్ రంగాలు తమ సేవలను మాన్యువల్ విధానములో కొనసాగించేవారని, నేడు బ్యాంకులకు వెళ్లడానికి కూడా అవకాశం లేకుండా సమాజంలోని ప్రతి వ్యక్తి ఏటీఎం, డిజిటల్ కరెన్సీ ద్వారా తమ నిత్య కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు అన్నారు. ప్రొఫెసర్ అమరవీని మాట్లాడుతూ బ్యాంకింగ్ రంగాలలో వచ్చిన ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం కంప్యూటర్ తో ముడిపడి ఉందన్నారు, బ్యాంకులను పెద్దపెద్ద వారు డోకా చేసి అప్పుల ఎగ్గొట్టే వారు కూడా సాంకేతికంగానే తమ విధానాలను అనుసరిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రిన్సిపల్ జ్యోతి మాట్లాడుతూ ప్రపంచీకరణ, సరళీకరణ విధానాలు ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక లావాదేవీలు నిర్వహించడం, ప్రపంచాన్ని ఒక కుగ్రామంగా మార్చడంలో సాంకేతిక పరిజ్ఞానం ఎంతో దోహద పడిందని అని అన్నారు. డాక్టర్ రమేష్, సెమినార్ డైరెక్టర్ డాక్టర్. కనకయ్య ఈ రెండు రోజుల జాతీయ సదస్సు ముఖ్య ఉద్దేశాలను పేర్కొన్నారు . కార్యక్రమంలో మహిళా పీజీ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ వరలక్ష్మి, ప్రొఫెసర్ రాజేందర్, డాక్టర్ గిరిప్రసాద్, పి ఆర్ ఓ డాక్టర్ ఆదిరెడ్డి, డాక్టర్ హరికుమార్, కామర్స్ బిజినెస్ మేనేజ్మెంట్ విభాగం అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
గురువారం
28 మార్చి 2024



అన్న పోలన్న సూక్తి సుధ..!

వేదవిద్యలెన్ని నేర్చినా..!
శాస్త్రీయ గ్రంథాలెన్ని పఠించినా..!

వ్యాయామం చేయకున్న...!
యోగాసనాలు వేయకున్న..!

బొజ్జగణపయ్య నీకు అన్నేరా..!
సంపూర్ణ ఆరోగ్యం నీకు సున్నేరా...!

అన్న పోలన్న సుభాషితం..!
విన్న మీ జీవితం సువర్ణశోభితం..!!

కొంచమైన వ్యాయామం
లేకున్న క్రొవ్వు పెరిగేనురా..!

నరనరాల్లో ఒత్తిడివల్ల
ముఖాన నవ్వు తరిగేనురా ..!

గుట్టుచప్పుడు కాకుండా
వచ్చేది గుండె జబ్బేనురా..!

అన్న పోలన్న సుభాషితం..!
విన్న మీ జీవితం సువర్ణశోభితం..!!

రచన: పోలయ్య కవి కూకట్లపల్లి
అత్తాపూర్
హైదరాబాద్
9110784502

'లద్దాఖ్'కు ప్రత్యేక రాష్ట్ర హోదా?

'లద్దాఖ్' ప్రజల హక్కుల పోరాటం కొనసాగుతున్నది. ప్రత్యేక రాష్ట్రం హోదా కావాలని,రాజ్యాంగం లోని 6 వ షెడ్యూల్‌లో చేర్చాలని వారు డిమాండ్ చేస్తున్నారు. తమ భూభాగం రక్షణ కోసం వారు పోరాటం చేస్తున్నారు. ఈ నెల 6 నుంచి ప్రముఖ పర్యావరణ పరిరక్షణ, లద్దాఖ్ పరిరక్షణ ఉద్యమ కారుడు సోనం వాంగ్ చుక్ 21 రోజుల పాటు తమ డిమాండ్ల సాధనకోసం ఆమరణ దీక్ష చేయగా, దీక్షల్లో ఆయన వెంట 350 మంది పాల్గొన్నారు. వేల మంది అక్కడికి వరదలా వచ్చుడు పోవుడు, కూర్చోవడం కొనసాగింది. దీక్ష శనివారం ముగిసినా తమ పోరు ఆపేది లేదని చుక్ పేర్కొన్నారు. నటుడు ప్రకాశ్ రాజ్ దీక్ష విరమణ రోజు పాల్గొని తన పుట్టినరోజు జరుపుకుని మద్దతు తెలిపాడు.జమ్మూ-కశ్మీర్ ప్రత్యేక ప్రతిపత్తి రద్దు చేసి,ఆర్టికల్ 370 లద్దాఖ్ ఆదివాసుల హక్కులను కేంద్రం హరించిన తీరు పట్ల గుర్రుగా ఉన్నారు.

ఎవరీ సోనమ్ వాంగ్ చుక్ : సోనమ్ వాంగ్ చుక్ ఒక బీటెక్ చేసిన ఇంజినీర్, పర్యావరణ ఉద్యమకారుడు. 1994లో ప్రభుత్వ పాఠశాల వ్యవస్థలో సంస్కరణల కోసం గ్రామ సంఘాలు ఏర్పాటు చేసి, పౌర సమాజం సహకారంతో అపరేషన్ 'న్యూ హెూప్'ను ప్రారంభించాడు. 2013లో న్యూ లద్దాఖ్ ఉద్యమం ప్రారంభించాడు. చైనా ఉత్పత్తుల బహిష్కరణ లాంటి ఉద్యమం మొదలు పెట్టాడు. పెద్దఎత్తున సోనమ్ పిలుపు మీద జనం కదిలారు. తమ ప్రాంతం వనరుల దోపిడీని తెలుసుకున్నారు. ఇదే నేపథ్యంలో రామన్ మెగసెసే, రియల్ హీరో, గ్లోబల్ అవార్డు ఫర్ సస్టైనబుల్ ఆర్కిటెక్చర్, లాంటి ఎన్నో అవార్డులు సోనమ్ కు లభించాయి. సంస్కరణవాదిగా, ఇంజనీర్ గా, సాంస్కృతిక, పర్యావరణ ఉద్యమకర్తగా పేరు సాధించాడు. అందరికీ ఆయన ఒక వెలుగుగా కనిపించాడు.

చైనా చొరబాటు : మరోవైపు సోనమ్ ఆదివాసీలను చైతన్యవంతులను చేసే పనిలో పడ్డాడు. లద్దాఖ్ కు జరిగిన, జరుగుతున్న అన్యాయం ను వివరించాడు. లక్షల మంది న్యాయ పోరాటం లో

కదిలి వచ్చే విధంగా చేసాడు. ఇప్పుడు కేంద్రం సోనమ్ ను తక్కువ అంచనా వేయడానికి లేదు!తమ భూభాగంలో చైనా చొచ్చుకు వస్తున్నా కేంద్రం కనీసం ఒక్క మాట అయినా మాట్లాడక పోవడం వారిని తప్పని సరిగా బతుకు పోరుకు వెళ్లాల్సిన పరిస్థితి కి నెట్టింది అంటే అతిషయోక్తి కాదు, అంతకు ముందు హెూమ్ మంత్రి అమిత్ షా తమకు ఇచ్చిన ఒక్క హామీని కూడ అమలు చేయక పోగా కనీసం మాట్లాడడానికి సిద్ధం కాకపోవడం ఆందోళన కలిగిస్తున్నది అంటున్నారు ప్రత్యేక రాష్ట్రం కోరుతున్న ఉద్యమ కారులు!మూడు లక్షల జనాభా కలిగి ఉన్న లద్దాఖి సమాజానికి సోనమ్ కొంగు బంగారం లాంటి వాడు,ఇతని మీద ఆమీర్ ఖాన్ ప్రధాన పాత్రగా 'త్రీ ఈడియట్స్ ' సినిమా ఒకటి వచ్చింది. సూపర్ హిట్ అయింది. కాని లద్దాఖి ల బతుకు మారలేదు.

లద్దాఖ్‌లో మినరల్స్?

లద్దాఖ్‌లో సల్ఫర్, అర్సెనిక్ దాతువు, బోరాక్స్, బంగారం, గ్రయినేట్, మార్బుల్, సున్నపు రాయి,లాంటి మినరల్స్ ఉన్నాయి.యురేనియమ్ పుష్కలంగా ఉన్నది. ఇది విద్యుత్ ఉత్పత్తికి ఉపయోగ పడుతుంది. కార్గిల్, ద్రాస్, లేహ్ లాంటి లద్దాక్ డివిజన్ లో మినరల్స్ ఉన్నాయి. అయస్కాంతం కొండ ఒకటి లేహ్ లో ఉన్నది. వీటన్నింటి మీద హక్కు ఒకరిదైతే, కబ్జా మన దేశంలోని కార్పొరేట్లది అనే పరిస్థితి ఉన్నది. అందుకే లద్దాఖ్ లో ఇప్పుడు వారి హక్కుల పరిరక్షణ తో పాటు బతుకు పోరు కొనసాగుతున్న పరిస్థితి ఉన్నది.

370 నిప్పులు పోసింది!

అక్కడి మినరల్స్, సంపద దోచుకుని వారి జీవితాల్లో ఆర్టికల్ 370 ద్వారా నిప్పులు పోశారు, అనక తప్పదు,2014,2019 ఎన్నికల్లో పీఎం మోడీ మాట నమ్మి ఓట్లు బీజేపీ కి వేస్తే నష్టం మీద నష్టమే తప్ప జరిగిన లాభం ఏమీ లేదు.2020 లో గల్వాన్ లో 20 మంది ప్రాణాలు కోల్పోయిన విషయం కూడ కేంద్రానికి గుర్తుందో లేదో, ఎన్నికలు, ఓట్లు, అధికారం కోసం 2019 లో సైనికుల మరణాలను వాడుకున్నారు, ఇప్పుడు మందిర్, మస్జీత్, కులం, మతం అనుకుంటూ, అదే విద్వేశాలను రెచ్చగొట్టే మాటలు మాట్లాడుతున్నారు. అటు కశ్మీరి పండిట్ లకు ఇచ్చిన హామీలు కూడ ఒక్కటి అమలు చేయలేదు.పాకిస్తాన్, చైనా బోర్డర్ లలో ఉన్న లద్దాఖి ల సేవలు, త్యాగాలు విలువ కట్టలేనివి, అలాంటి వారి న్యాయ మైన హక్కుల పరిరక్షణ డిమాండ్ లను కేంద్రం చర్చించి పరిష్కారం చేయాలి.

ఎండి.మునీర్
సీనియర్ జర్నలిస్ట్, విశ్లేషకులు
9951865223

మంచిని పంచడమే.. మానవత్వం!

ట్రాన్స్‌ఫర్లు...
ప్రమోషన్లు లేని
ఉద్యోగ మెక్కడిది..?

లాభనష్టాల కష్టాలు
ఎరుగని వ్యాపారమేది..?

రేయింబవళ్ళు దుక్కిదున్ని
రెక్కలు ముక్కలు చేయక...
స్వేదం చిందించక వ్యవసాయమేది..?

కలతలు.. కన్నీళ్లు...
అలకలు...అపార్థాలు
చింతలు...చీకాకుల్లేని సంసారమేది..?

అలల తాకిడి...అల్లకల్లోలం లేని
కడలి కాదురా.. ఈ మనిషి జీవితం

జీవితమంటే ..?అడగడుగున
గండాలే...అగ్నిగుండాలే...
సుఖదుఃఖాల సుడిగుండాలే...

సమస్యలన్నవి మనిషికి సహజం
బెల్లానికి ఈగలు ముసిరిన వైనంగా...

ప్రతి ఊరికి.. దారి ఉంటుంది
ప్రతి చెట్టుకు...వేరు ఉంటుంది
ప్రతి మనిషికి...పేరు ఉంటుంది
ప్రతి సమస్యకు...పరిష్కారముంటుంది

ఔను ఆపదలో ఉన్నవారిని
ఆదుకోవడమే...దాతృత్వం..!
మంచిని పంచడమే...మానవత్వం..!
సమస్యలను జయించడమే...ధీరత్వం..!
దిక్కులేని వారినుద్ధరించడమే...దైవత్వం!

పోలయ్య కూకట్లపల్లి
అత్తాపూర్ హైదరాబాద్
చరవాణి : 9110784502

యెమెన్ దేశంలో అంతర్గత సంక్షోభం

యెమెన్ దేశంలో అంతర్గత సంక్షోభం పదవ సంవత్సరంలోకి అడుగుపెట్టింది. యెమెన్ పశ్చిమాసియాలోని ఒక దేశం. 2023 నాటికి దేశ జనాభా 34.7 మిలియన్లుగా ఉంది. ప్రపంచంలో అతిపెద్ద మానవతా సంక్షోభాలలో యెమెన్ సంక్షోభం ఒకటి. యెమెన్ అంతర్యుద్ధం 2015లో ప్రారంభమైంది. లక్షలాది మంది తమ ఇళ్లను విడిచిపెట్టేలా చేసింది.

ప్రస్తుత సంక్షోభానికి ముందు కూడా దాని జనాభాలో సగం మంది పేదరికం ఉండేది. తాగడానికి మంచినీరు కూడా తగినంత అందుబాటులో లేదు. పోషకాహారలోపం కూడా ఎక్కువగా ఉండేది. ఈ అంతర్యుద్ధం కొనసాగుతున్న పోషకాహార లోపం సంక్షోభాన్ని మరింత తీవ్రతరం చేసింది. కరువు, హింస, అందుబాటులో లేని సేవలు, ప్రజల స్థానభ్రంశం యెమెన్‌లో అతిపెద్ద సవాళ్లు. ప్రకృతి వైపరీత్యాలు, కరువు, వరదలు వంటి వాతావరణ ప్రేరిత సంఘటనలు కూడా జనాభా స్థానభ్రంశాన్ని పెంచుతున్నాయి.

యెమెన్ సంక్షోభం: 2015 నుండి యెమెన్ దేశంలో 4.5 మిలియన్ల మంది ప్రజలు అంతర్గతంగా స్థానభ్రంశం చెందుతూనే ఉన్నారు. వారి కొద్దిపాటి వనరులను అతి కష్టం వినియోగిస్తూ కఠినమైన పరిస్థితులను ఎదుర్కొంటున్నారు. ఇంకా సంఘర్షణ ఉన్నప్పటికీ యెమెన్ 97,000 కంటే ఎక్కువ మంది సోమాలియా, ఇథియోపియా శరణార్థులకు ఆతిథ్యం ఇస్తూ వస్తుంది. దేశం లోని సగానికి పైగా జనాభాకు సహాయం అవసరం. యెమెన్‌లో 21.6 మిలియన్ల మందికి మానవతా సహాయం రక్షణ సేవలు అవసరం. వారిలో 50% మంది పిల్లలు. ఏప్రిల్ 2022 నుండి సంఘర్షణ తగ్గుదల పౌర ప్రాణనష్టం తగ్గుముఖం పట్టినప్పటికీ స్థిరమైన రాజకీయ పరిష్కారం లేకపోవడం వలన పరిస్థితి అంత ఆశాజనకంగా లేదు. యెమెన్ యొక్క జాతీయ సామాజిక ఆర్థిక వ్యవస్థలు పతనం అంచున ఉన్నాయి. అనేక సంవత్సరాల సంఘర్షణ కష్టాలు దుఃఖం వలన లక్షలాది మంది ప్రజల మానసిక ఆరోగ్యం బాగాలేదు. తొమ్మిదేళ్ల సుదీర్ఘ సంఘర్షణ దేశాన్ని ఆర్థిక పతనం అంచుకు నెట్టి వేయడమే కాకుండా ఆర్థిక వ్యవస్థను సగానికి పైగా కుదించింది. జాతీయ సామాజిక ఆర్థిక వ్యవస్థలు మొత్తం పతనం అంచున ఉన్నాయి. సంఘర్షణ పెద్ద ఎత్తున స్థానభ్రంశం పునరావృతమయ్యే వాతావరణ షాక్‌లు కుటుంబాలు అంటువ్యాధుల వ్యాప్తికి హాని కలిగిస్తున్నాయి.

పిల్లల పరిస్థితి : సంఘర్షణ ప్రారంభమైనప్పటి నుండి వేలాది మంది పిల్లలు చంపబడడమో, వైకల్యానికి గురి కావడమో కాకుండా వేల మంది పిల్లలు పోరాటంలో చేర్చబడ్డారు. దాదాపు 2.7 మిలియన్ల మంది పిల్లలు తీవ్రమైన పోషకాహార లోపంతో బాధపడుతున్నారు. 9.8 మిలియన్ల పిల్లలకు మానవతా సహాయం అవసరం. లక్షలాది మంది పిల్లలను రక్షించడంలో నేటి వరకు ఉన్నత స్థాయి మానవతా ప్రతిస్పందన చాలా ప్రభావవంతంగా ఉన్నప్పటికీ దేశం యొక్క సంఘర్షణకు సమగ్ర రాజకీయ పరిష్కారం లేకపోవడం వల్ల పిల్లలు, వారి కుటుంబాల అవసరాలు పెరుగుతూనే ఉన్నాయి. పిల్లలకు సురక్షితమైన నీరు, పారిశుద్ధ్యం, పరిశుభ్రత సేవలు అందుబాటులో లేవు. దేశంలో కలరా, మీజిల్స్, డిఫ్తీరియా వంటి ఇతర టీకాతో నివారించగల వ్యాధుల క్రమం తప్పకుండా వ్యాప్తి చెందుతూనే ఉన్నాయి. అత్యవసరంగా చికిత్స చేయకపోతే ప్రాణాపాయ స్థితి. పాఠశాలలు, ఆసుపత్రులు మూసివేత విద్య, ఆరోగ్య సేవలకు అంతరాయం కలిగించింది. పాఠశాల వయస్సులో ఉన్న 4.5 మిలియన్ల కంటే ఎక్కువ మంది పిల్లలు పాఠశాలలకు హాజరుకావడం లేదు. పాఠశాలకు వెళ్లే వారికి రద్దీగా ఉండే తరగతి గదులు, ఉపాధ్యాయుల లేమి దర్శనమిస్తున్నాయి. వీటి వలన కొంత మంది పిల్లలు బాలకార్మికులుగా మారుతున్నారు. హింస లేదా హత్యలలో పాల్గొంటున్నారు.

మహిళల పరిస్థితి : యెమెన్ అంతటా అధికారులు మహిళల స్వేచ్ఛను అడ్డుకుంటున్నారు. ఆంక్షలు మహిళల పని, విద్య ఆరోగ్య సంరక్షణను పొందగల సామర్థ్యాన్ని దెబ్బతీశాయి మరియు ఇది ఒక రకమైన వివక్ష. 30 శాతం మంది బాలికలు 18 ఏళ్ల లోపే వివాహాలు జరుగుతున్నాయి. మహిళలు మరియు బాలికలు అమానవీయ హింసకు , శారీరక మరియు మానసిక వేధింపులకు మరియు దోపిడీకి గురవుతున్నారు.

ఉక్రెయిన్ యుద్ధం ప్రభావం : ఉక్రెయిన్‌లో యుద్ధం ప్రపంచ ఆహారం, ఇంధన ధరలను పెంచింది. ప్రధానమైన ఆహారాలు ప్రాథమిక వస్తువుల సరఫరా గొలుసులకు అంతరాయం కలిగించింది. ప్రస్తుతం అపూర్వమైన ఆకలిని అనుభవిస్తున్న యెమెన్లో గోధుమలు, ధాన్యం ధరలకు రెక్కలొచ్చాయి. గత సంవత్సరం భారీ వర్షాలు, ఆకస్మిక వరదలు యెమెన్‌లో కొత్త స్థానభ్రంశానికి ప్రధాన కారణం. సంఘర్షణ అన్నింటినీ నాశనం చేసింది. అనేక ఆరోగ్య సౌకర్యాలు మూతపడ్డాయి. అంటువ్యాధులు వ్యాపించాయి. పోలియో, కలరా వంటి వ్యాధులు తిరిగి వచ్చాయి. పిల్లలు పోలియో, మీజిల్స్, పెర్టుసిస్ డిఫ్తీరియా వంటి వ్యాధులకు గురవుతున్నారు. ఐదు సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలలో సగం మంది పిల్లలు మధ్యస్థం నుండి తీవ్రమైన కుంగుబాటుతో బాధపడుతున్నారు.

అంతర్జాతీయ సంస్థలు మద్దతు : పిల్లల జీవితాలను రక్షించడానికి, సంఘర్షణల ప్రభావాన్ని ఎదుర్కోవడంలో వారికి సహాయం చేయడానికి, వారి బాల్యాన్ని పునరుద్ధరించడానికి యునిసెఫ్ ఎంతో పాటుపడుతుంది.

ఇంకా అవసరమైన చికిత్సా ఆహారం, వైద్య సామాగ్రిని అందించడ ద్వారా తీవ్రమైన పోషకాహార లోపానికి చికిత్స చేయడంలో సహాయం చేస్తోంది.దెబ్బతిన్న పాఠశాలలను పునరుద్ధరిస్తున్నారు. సురక్షితమైన అభ్యాస స్థలాలను ఏర్పాటు చేస్తున్నారు. యెమెన్‌లో యునిసెఫ్ ప్రజల ప్రాణాలను రక్షించే ఎన్నో మానవతా కార్యక్రమాలను చేపడుతోంది. సుమారు ఐదు లక్షల మంది పిల్లల ఎత్తుకు తగ్గ బరువు లేని వారికి చికిత్సను, విటమిన్ ఎ సప్లమెంట్లను, వ్యాక్సీన్లను అందిస్తుంది. శరణార్థుల కోసం ఐక్యరాజ్యసమితి హై కమిషనర్ (యు ఎన్ హెచ్ సి ఆర్) దేశ వ్యాప్త శరణార్థులతో పాటుగా స్థానభ్రంశం చెందిన వ్యక్తులకు ఆహారం, ఔషధం, అత్యవసర ఆశ్రయం, పరుపులు, దుప్పట్లు, స్లీపింగ్ మ్యాట్‌లు, కిచెన్ సెట్‌లు, సోలార్ ల్యాంప్స్ వంటి ప్రధాన ఉపశమన వస్తువులను కొనుగోలు చేయడానికి నగదు సహాయాన్ని అందిస్తుంది.

మరిన్ని వివరాలు అవసరం: 2024లో యెమెన్‌లోని మానవతా సంక్షోభానికి ప్రతిస్పందించడానికి పిల్లలు,కుటుంబాల అవసరాలను తీర్చడానికి యునిసెఫ్‌కి142 మిలియన్ల అమెరికన్ డాలర్లు అవసరమవుతాయి. ఒకవేళ నిధులు కొరత వస్తే కీలక సేవల కొనసాగింపునకు రాజీపడి పిల్లల జీవితాలు, శ్రేయస్సు ప్రమాదంలో పడతాయి. అలాగే వనరులపై ఒత్తిడి ఉన్నప్పటికీ సుమారు ప్రపంచ ఆరోగ్య సంస్థ కూడా అంతర్జాతీయ ప్రమాణాల స్థాయిలో 270 కంటే ఎక్కువ కేంద్రాలలో పోషకాహార సేవలను అందిస్తుంది. 2023లో ప్రసూతి, నవజాత శిశువుల సంరక్షణకు కావలసిన మందులు, సామాగ్రి, ఆరోగ్య సంరక్షణ పరికరాలను అందించింది. గత 5 సంవత్సరాలలో దేశానికి ప్రపంచ ఆరోగ్య సంస్థకి నిధులు గతంలో కంటే 45 శాతంతగ్గాయి. 2024 లో అవసరమైన సహాయం అందించడానికి 77 మిలియన్ల అమెరికన్ డాలర్లు కావాలి.

జనక మోహన రావు దుంగ
శ్రీకాకుళం, ఆంధ్రప్రదేశ్
8247045230

డబ్బుపై నిఘా మంచిదే..!

దేశములో త్వరలో జరుగనున్న లోకసభ ఎన్నికల్లో డబ్బు ప్రభావానికి అడ్డుకట్ట వేసేందుకు వ్యూహాత్మకంగ వ్యవహరించనున్నట్లు కేంద్ర ఎన్నికల సంఘం (సి'ఇసీ) రాష్ట్ర అధికారులను ఆదేశించడం హర్షణీయం. గత ఏడాది రాష్ట్రంలో, అసెంబ్లీ ఎన్నికల సమయంలో విచ్చలవిడిగా డబ్బు ప్రభావం జరిగిన నేపథ్యాన్ని దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వ అధికారులు మరింత అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిక ద్వారా స్పష్టం చేసింది. ఎన్నికల షెడ్యూల్ సమీపిస్తుంది. స్వాధీనమైన డబ్బు వివరాల మీద నివేదిక సి'ఇసి నివేదిక కోరింది.

రాష్ట్రంలో లోక్‌సభకు నాలుగో దశలో మే13 న ఎన్నికలు జరుగనున్న దృష్ట్యా ప్రస్తుతం డబ్బు ప్రభావం అంతగా లేదని సమాచారం. రాష్ట్ర అసెంబ్లీఎన్నికల్లో ఎన్నికల అధికారులు స్వాధీనం చేసుకున్న నగదు మద్యం విలువైన వస్తువులు చీరలు మొన్నగు వాటి విలువ రూ" 778 కోట్లు అని ఎన్నికల కమిషన్ ప్రకటించింది. 2018 లో జరిగిన రాష్ట్ర శాసన సభ ఎన్నికలతో పోలిస్తే ఇది 506 శాతం ఎక్కువ కావడం గమ నార్హం. ఎన్నికల సందర్భంగా ఏర్పాటైన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అధికారులతో ఏర్పాటు చేయ బడిన 20 శాఖల అధికారులతో కూడుకున్న ఎన్ఫోర్స్ మెంట్ ఏజెన్సీలు ఎన్నికల సందర్భంగా నిర్వహించే తనిఖీలు పట్టుబడిన డబ్బు వివరాలు ప్రతి వారం నివేదిక రూపంలో ఎన్నికల కమిషన్ కు సమర్పించాలని ఆదేశాలు జారీ చేయడం వల్ల ఎన్నికల్లో నల్లధనం ప్రవాహాన్ని అడ్డుకునే చర్యగా పేర్కోవచ్చు.

నగదు బదిలీలపై నిఘా : రాష్ట్రంలో ఎన్నికల సమయంలో జరిగే నగదు బదిలీలపై నిఘా వ్యవస్థను పటిష్టం చేస్తామని ఓటర్లను ప్రలోభాలకు గురిచేసిన వారిమీద కఠిన చర్యలు ఉంటాయని ఎన్నికల నిర్వహణలో భాగస్వాములయ్యే అధికార్ల పై నిఘా వుంటుందని ఎన్నికల్లో పనిచేసే అధికార్లు ప్రత్యేక నిఘా వ్యవస్థ పరిధిలో ఉంటారని ఎన్నికల కమిషన్ స్పష్టం చేయటం ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతానికి దోహదపడే చర్యగా అభివర్ణించవచ్చు.

ధన ప్రవాహానికి అడ్డుకట్ట : డబ్బు లావాదేవీలపై తక్షణమే అప్రమత్తం చేసే వ్యవస్థను బలోపేతం చేయడం. ఎన్నికల్లో డబ్బులు విచ్చలవిడి వినియోగానికి అడ్డుకట్ట వేస్తామని ప్రకటించడం ఎన్నికల్లో ధన ప్రవాహాన్ని అడ్డుకునే చర్య ఆన్లైన్ నగదు బదిలీ వివరాలను తెలుసుకునేందుకు బ్యాంకులు (ఏ.ఐ) కృత్రిమ మేధా సాంకేతికతను వినియోగిస్తామని నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్పిసిఐ) ను రంగములోకి దింపడం హర్షణీయం.

141 గోదాములపై ప్రత్యేక నిఘా : ఎన్నికల సమయంలో రాజకీయ పార్టీలు ఓటర్లకు నగదు మద్యం బహుమతులు లాప్టాప్లు సైకిల్స్ చీరలు దోతులు వివిధ ఉచితాలపంపిణీకి అవకాశం వున్న దృష్ట్యా వాటి తయారీ కేంద్రాలకు సంబంధించిన రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న141 గోదాములను గుర్తించి వాటి పైన ప్రత్యేక నిఘా వ్యవస్థను పటిష్టం చేశారు. అంతరాష్ట్ర చెక్ పోస్టుల ఏర్పాటు రాష్ట్ర సరిహద్దులతో సంబంధమున్న మహారాష్ట్ర' ఛత్తీస్గఢ్ ' కర్ణాటక ఎ'పి నుండి తెలంగాణలోకి ప్రవేశించే మార్గాల

వద్ద ఆంధ్రరాష్ట్ర చెక్ పోస్టులను ఏర్పాటు చేశారు. లోకసభ ఎన్నికలు దృష్టిలో పెట్టుకొని దేశంలో650 చెక్ పోస్టులను' స్ట్రాటజిక్ పాయింట్స్ గుర్తించారు. పోలీస్.'రవాణా 'అటవీ' వాణిజ్య పన్నుల శాఖ అధికారులతో చెక్ పోస్టులను ఏర్పాటు చేశారు. ఉచితాలు ఓటుకు నోటు నేరం రాజకీయ పార్టీలు ఓటర్లకు ఉచితాలను ఎరగా చూపడం ఓటుకు నోటు ఇవ్వడం తీసుకోవడం రెండు నేరమే అని ఎన్నికల కమిషన్ పేర్కొంది.ఓటర్లకు డబ్బు మద్యం బహుమతుల పంపిణీ చేసే వారిని కట్టడి చేయడం పరోక్షంగా ఎన్నికల అక్రమాలకు పాల్పడే వారి పైకేసులు నమోదు చేయడం ఎన్ఫోర్స్మెంట్ ఏజెన్సీల మధ్య అనుసంధానం కోసం ఎన్నికల్లో జరిగే అక్రమాలకు అడ్డుకట్ట సి.వి.జి.ట్ 'యాప్ ను ఏర్పాటు చేయటం వల్ల ఎన్నికల్లో జరిగే అక్రమాలకు అడ్డుకట్ట వేయవచ్చు. ఫ్రీ అండ్ ఫేర్ ఎన్నికల నిర్వహణకు అనువైన వాతావరణం ఏర్పరచాలి.

రాష్ట్రంలో యువతపెద్ద సంఖ్యలో వున్నారు. 18-19 సంవత్సరాల వయసు వున్న యువ ఓటర్ల సంఖ్య ఎక్కువగా వుంది. యువత తమ ఓటు హక్కును వినియోగించుకనే విధంగా ఎన్నికల సంఘం ప్రత్యేక దృష్టి పెట్టాలి.తెలంగాణ రాష్ట్రంలోకి మాదక ద్రవ్యాలు "డ్రగ్స్" సరఫరా' రావణా అధికంగా వుంది .ప్రభుత్వం డ్రగ్స్ నియంత్రణకు కఠిన చర్యలు తీసుకోవాలి. దక్షిణాది రాష్ట్రాల్లో తెలంగాణ' ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీకి గతంలో జరిగిన ఎన్నికల్లో నగదు డబ్బు కేసులు ఎక్కువ నమోదైనాయి. ఎన్నికల్లో హింస తగ్గుతుందని రాజకీయ పార్టీలు ఓటర్లకు ప్రలోభాలు ఇవ్వడంలో పోటీ పెరగడం పట్ల ఎన్నికల కమిషన్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. రాష్ట్రంలో ప్రతి 1000 మంది పురుష ఓటర్లకు 998 మంది మహిళా ఓటర్లు నమోదు కావడం లింగ నిష్పత్తిలో మెరుగుదల హర్షణీయం. ఎన్నికల కమిషన్ కె.వై.సీ అంటే నో యువర్ క్యాండిడేట్ ద్వారా అభ్యర్థుల క్రిమినల్ బ్యాక్ రౌండ్ చెక్ చేసుకునే అవకాశం కల్పించడం స్వాగతించదగిన అంశం. పోలింగ్ శాతం పెరుగుతుంది 80 యేళ్ళ వృద్ధులకు ఇంటి నుండే ఓటు వేసే సౌకర్యం కల్పించడం వల్ల పోలింగ్ శాతం పెరుగుతుంది. ఎన్నికల కమిషన్ ఒకరికి బదులు మరొకరు ఓటు వేయకుండా కఠిన చర్యలు తీసుకోవాలి.ఫ్యామిలీ సభ్యులు అందరూ ఒకే పోలింగ్ కేంద్రంలో ఓటు వేసే సౌకర్యం కల్పించాలి.

నేర రాజకీయాలను అడ్డుకోవాలి : ఎన్నికల కమిషన్ అభ్యర్థులు తమ నేర చరిత్రను పత్రికా ప్రకటనల్లో బహిరంగ పరచాలని స్పష్టం చేయడం హర్షణీయం. అంతేగాకుండా అభ్యర్థిని ఎందుకు ఎంపిక చేశారనే కారణాలను రాజకీయ పార్టీలు వివరించాలని పేర్కోవడం వల్ల చట్టసభల్లోకి నేర చరితుల ప్రవేశాన్ని అడ్డుకునే అవకాశం ఉంటుంది. నేరరాజకీయలను ప్రారంభంలోనే అరికట్టడం మీద కమిషన్ ప్రత్యేక దృష్టి పెట్టాలి.

ఎన్నికల వాజ్యలు ఫాస్ట్ ట్రాక్ కోర్టుల ఏర్పాటు సత్వర పరిష్కారం : ఎన్నికల్లో గెలిచిన అభ్యర్థులు నామినేషన్ సమయంలో తప్పుడు అఫిడవిట్లు తప్పుడు కుల ధ్రువీకరణ సర్టిఫికేట్ దాఖలు చేసిన వారిపై గెలిచిన తర్వాత హైకోర్టు ' సుప్రీమ్ కోర్టులో కేసులు వేయడం పదవీ కాలం ముగిసే సమయానికి గెలిచిన అభ్యర్థి ఎన్నిక చెల్ల దంటూ కోర్టులు తీర్పులివ్వడం సాధారణ మైంది. ఎన్నిక పై దాఖలైన వాజ్యం ఎన్నికైన 6 నెల్ల లోపు పరిష్కరించాలి. ఎన్నికల వాజ్యాలను విచారించడానికి ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేయాలి.

పారదర్శనికతకు పెద్దపీట : ఎన్నికల కమిషన్ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో స్వతంత్ర ప్రతిపత్తితో వ్యవహరించాలి. ఓటరు నమోదు 'దొంగ ఓటర్ల బెడద కొత్త 'ఓటర్ల నమోదు ఓటర్ల జాబితాలో మార్పులు చేర్పులు చేయడంలో జవాబుదారీతనం పారదర్శనికతకు పెద్ద పీట వేయాలి.కొత్త ఓటర్ల నమోదు కొరకు గ్రామాల్లో గ్రామసభ మరియు పట్టణాలలో రెసిడెన్షియల్ అసోసియేషన్స్ సభ్యులను భాగస్వాములను చెయ్యాలి. ఎన్నికలకు2 నెలల ముందు ఓటర్ల జాబితా బూతు స్థాయిలో ప్రకటించాలి. ఓటర్లకు కేటాయించిన నియోజక వర్గం పేరు 'పోలింగ్ కేంద్రం' మొన్నగు వివరాలు ప్రతి ఓటరుకు అందుబాటులో ఉంచాలి.పౌరులు ఓటింగ్ లో పాల్గొనేట్లు స్వేచ్ఛాయుత ఎన్నికల వాతావరణం కలిగించాలి. పోలింగ్ కేంద్రాల్లో కట్టుదిట్టమైన ఏర్పాట్లు శాంతి భద్రతలు పరిరక్షించబడాలి. హింస' బెదిరింపులకు తావు లేకుండా ఓటరు ప్రశాంత వాతావరణం ఓటును సద్వినియోగం చేసుకునే పరిస్థితులను కల్పించాలి.ఎన్నికల కమిషన్ 'ప్రభుత్వం 'స్వచ్ఛంద సంస్థలు 'పౌర సమాజం ' మీడియా ప్రతినిధుల క్రియాశీలక పాత్ర పోషించి ప్రజాస్వామ్య నిర్మాణంలో ప్రభుత్వాల ఏర్పాటులో కీలక పాత్ర పోషించాలి.

పౌర సమాజం బినిఘా సంఘాలు(ఎలక్షన్ వాచ్)

ఎన్నికల్లో జరిగే నగదు డబ్బులు మద్యం బహుమతుల పంపిణీ మీధ పౌర సమాజం ఎన్నికల కమిషన్ కు పిర్యాదులు ఇవ్వాలి . స్వచ్ఛంధ సంస్థలు ప్రజాస్వామ్య వాదులు ఎన్నిక నిఘా (ఎలక్షన్ వాచ్) సంఘాలుగా ఏర్పడి ఓటర్లను ఓటింగ్ విధానం మీధ అవగాహన చైతన్య కార్యక్రమాలు నిర్వహించాలి. ప్రజాస్వామ్య బలోపేతానికి చైతన్యం గల ఓటర్లు నిరంతర అప్రమత్తతతో ప్రజాస్వామ్య రక్షణలో సారథులుగా నిలువాలి.

నేదునూరి కనకయ్య
అధ్యక్షులు, తెలంగాణ
ఎకనామిక్ ఫోరం,
సామాజిక ఆర్థిక
అధ్యయన వేదిక
కరీంనగర్, 9440245771

వన్ టైమ్ సర్వీస్ (ఓటిఎస్)ను సద్వినియోగం చేసుకోండి

కమిషనర్ రోనాల్డ్ రోస్

హైదరాబాద్ సిటీ, మార్చి 27(జనం సాక్షి):

వన్ టైమ్ సర్వీస్ (ఓటిఎస్) ద్వారా కూకట్ పల్లి ఐడిపిఎల్ కంపెనీ బకాయి ఉన్న రూ.16 కోట్ల చెక్కును జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్ కు కంపెనీ ప్రతినిధులు బుధవారం అందజేశారు. ఓటిఎస్ ద్వారా ఐడిపిఎల్ సంస్థ బకాయిలు చెల్లించినందుకు కమిషనర్ కృతజ్ఞతలు తెలిపారు. మిగతా ప్రభుత్వ కంపెనీలు, కార్యాలయాలు, ఆస్తిపన్ను బకాయిదారులు వన్ టైమ్ సర్వీస్ ద్వారా బకాయిలు మార్చి31 వరకు చెల్లించి వడ్డీపై 90 శాతం రాయితి పొందవచ్చని తెలిపారు. ఈ అవకాశాన్ని వినియోగించుకొని తమ బకాయిలను వెంటనే చెల్లించాలని 2023-24 సంవత్సరంలో ఇంటి పన్ను బకాయిలను కూడా చెల్లించవచ్చునని కమిషనర్ కోరారు. ఈ కార్యక్రమంలో ఐడిపిఎల్ కంపెనీ ప్రతినిధులు, అడిషనల్ కమిషనర్లు జయరాజ్ కెన్నెడీ, గీతరాధిక, వాల్యుయేషన్ ఆఫీసర్ మహేష్ కులకర్ణి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు కీలకం

కమిషనర్ తాజ్ మోహన్ రెడ్డి, మెప్మా పిడి అనిల్

జవహర్ నగర్ మార్చి 27, (జనం సాక్షి):

ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు కీలకమని జవహర్ నగర్ మున్సిపల్ కమిషనర్ తాజ్ మోహన్ రెడ్డి, మెప్మా పిడి అనిల్ అన్నారు. జవహర్ నగర్ లోని ప్రభుత్వ పాఠశాలలో, రాష్ట్ర ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు స్వీప్ అధ్వర్యంలో, ఓటు హక్కు వినియోగంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బుధవారం జడ్పీహెచ్ఎస్ స్కూల్‌లో పిల్లలకు వారి కుటుంబ సభ్యులకు, 18 సంవత్సారాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకొని ఓటు వేసేలా తెలియ పరచాలని, ఓటు ప్రాముఖ్యతను తెలపాలన్నారు. ఎటువంటి ప్రలోబాలకు గురి కాకుండా ఓటు హక్కు ప్రాముఖ్యతను వివరించారు. ప్రజాస్వామ్య మనుగడ ఓటు హక్కుతోనే ముడి పడి ఉందని స్వీప్ అధికారులు వివరించారు. నీ ఓటు నీ హక్కు అనే నినాదంపై మున్సిపల్ సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. ఇట్టి కార్యక్రమంలో మెప్మ పిడి అనిల్, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లాలో ఇప్పటివరకు రూ. 2,57,05,390ల నగదు పట్టివేత

జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్

హైదరాబాద్ సిటీ, మార్చి 27(జనం సాక్షి):

జిల్లాలో ఎన్నికల ఎన్ ఫోర్స్మెంట్ బృందాల ద్వారా ఇప్పటివరకు రూ.2,57,05,390 నగదు, రూ.37,05,841 విలువైన ఇతర వస్తువులు, 1386.28 లీటర్ల అక్రమ మద్యంను సీజ్ చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్ తెలిపారు.మంగళవారం ఉదయం 6 గంటల నుండి బుధవారం ఉదయం ఆరు గంటల వరకు నిర్వహించిన తనిఖీలలో రూ. 16,19,000 నగదుతో పాటు రూ.1,81,689 విలువ గల ఇతర వస్తువులు, 49.37 లీటర్ల అక్రమ మద్యాన్ని సీజ్ చేసినట్లు పేర్కొన్నారు. అందులో ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు రూ.69,000, పోలీస్ అధికారులు రూ. 15 లక్షల 50వేల నగదును, రూ.1,81,689 విలువైన ఇతర వస్తువులను సీజ్ చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు. 13 మంది పై ప్రోహిబిషన్ కేసులు నమోదు చేసి,13 మందిని అరెస్టు చేసినట్లు పేర్కొన్నారు.ఇప్పటి వరకు నగదు, ఇతర వస్తువులపై 156 ఫిర్యాదులు అందగా పరిశీలించి పరిష్కరించారని, 124 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసినట్లు రోనాల్డ్ రోస్ పేర్కొన్నారు.

లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో కలెక్టరేట్‌లో ప్రత్యేకంగా టోల్ ఫ్రీ నెంబర్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మర్చి 27 (జనం సాక్షి)

లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో కలెక్టరేట్ లో ప్రత్యేకంగా టోల్ ఫ్రీ నెంబర్, ఏర్పాటు చేశామని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ తెలిపారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వ్యాప్తంగా ప్రజలు, ఓటర్ల సౌకర్యార్థం కలెక్టరేట్లో ఇరవై నాలుగు గంటలు పని చేసే విధంగా, ప్రత్యేకంగా టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎన్నికల సమయంలో ప్రజల సౌకర్యార్థం ఏమైనా ఫిర్యాదులు ఉన్నట్లయితే టోల్ ఫ్రీ నెంబర్ 1800 425 2050 కు ఫోన్ చేయడానికి అవకాశం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. దీంతో పాటు రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు డబ్బు తరలింపులు, ఇతర ప్రలోభాలకు గురి చేసినట్లు ఎవరైనా గుర్తించినట్లయితే, వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ కు సమాచారం అందచేయాలని, అందుకు సంబంధించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ స్పష్టం చేశారు.

ఎన్నికల నిర్వహనకు అన్ని ఏర్పాట్లు

జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి

కొడంగల్ మార్చి 27 (జనం సాక్షి):

శాసనమండలి ఎన్నిక పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి సంబంధిత అధికారులకు సూచించారు. బుధవారం కొడంగల్ పట్టణ కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రాన్ని జిల్లా ఎస్పీ ఎన్. కోటిరెడ్డితో కలిసి కలెక్టర్ పరిశీలించారు. మహబూబ్ నగర్ స్థానిక సంస్థల శాసనమండలి ఎన్నికకు సంబంధించి కొడంగల్ నియోజకవర్గం లో 56 మంది ప్రతినిధులు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఓటరు జాబితాలోని పేర్లను సరిచూసుకొని పోలింగ్ కేంద్రంలోకి ఓటరుకు ప్రవేశం కల్పించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. పోలింగ్ కేంద్రం వద్ద మౌలిక సదుపాయాల కల్పనతో పాటు విద్యుత్తు అంతరాయం లేకుండా చూసుకోవాలని కలెక్టర్ తెలిపారు.వికారాబాద్ జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి, కడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి, తాండూర్ ఆర్డీవో శ్రీనివాసరావు, తహసిల్దార్ విజయ్ కుమార్, ఎంపీడీవో ఉషశ్రీ మేడం తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఉప ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి

జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ జి.రవినాయక్

మహబూబ్ నగర్ బ్యూరో మార్చి 27 (జనం సాక్షి)

మహబూబ్ నగర్ స్థానిక సంస్థల నియోజకవర్గ శాసన మండలి ఉప ఎన్నిక సజావుగా నిర్వహించేందుకు ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు విధులు నిర్వహించాలని ఎన్నికల రిటర్నింగ్ అధికారి, మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ జి.రవి నాయక్ అన్నారు. బుధవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని సమావేశ మందిరంలో ఈ నెల 28 న జరగనున్న మహబూబ్ నగర్ స్థానిక సంస్థల శాసన మండలి ఉప ఎన్నికల పోలింగ్‌కు నియమించిన జోనల్ అధికారులు, రూట్ అధికారులు, సెక్టార్ అధికారులు, పిఓలు, ఏపిఓలకు తుది శిక్షణా కార్యక్రమం నిర్వహించి మహబూబ్ నగర్ స్థానిక సంస్థల నియోజకవర్గ పరిధి లోని 10 పోలింగ్ కేంద్రాలకు పోలింగ్ కేంద్రాల వారీగా బ్యాలెట్ బాక్స్‌లు, పోలింగ్ మెటీరియల్ పంపిణీ చేశారు. పోలింగ్ సిబ్బంది పోలింగ్ మెటీరియల్‌తో పోలింగ్ కేంద్రంకు చేరుకుని ఉప ఎన్నిక ఏర్పాట్లు చూసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ జి. రవి నాయక్ మాట్లాడుతూ జోనల్ అధికారులు, సెక్టార్ అధికారులు, రూట్ అధికారులు, పిఓ, ఏపిఓలు ఎన్నికల నియమ నిబంధనల పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా ఎం.ఎల్.సి ఉప ఎన్నిక విజయవంతంగా నిర్వహించాలని కోరారు. పోలింగ్ సందర్భంగా నిర్వహించ నున్న అన్ని విషయాలపై శిక్షణ ద్వారాఅవగాహన కలిగించి సందేహాలు నివృత్తి చేశారు. ఎమ్మెల్సీ ఉప ఎన్నిక ఈవియంల ద్వారా కాకుండా బ్యాలెట్ ద్వారా నిర్వహిస్తున్నందున పిఓ, ఏపిఓలు బ్యాలెట్ బాక్స్‌లు ఓపెన్ చేయడం, మూసివేయడం, సీలింగ్ చేసే పద్ధతిని గురించి తెలుసుకోవాలని అన్నారు. బ్యాలెట్ పేపర్ ఎలా మడత పెట్టాలి, సంతకం ఎక్కడ ఎలా పెట్టాలి అంశాలపై జాగ్రత్త వహించాలన్నారు. పోలింగ్ రోజు బాధ్యతగా ఎక్కడ లోపాలు లేకుండా బాధ్యతలు నిర్వర్తించాలని అన్నారు. పోలింగ్ డే రోజు పోలింగ్ కేంద్రం లోపలకి ఒకేసారి ఎక్కువ మందిని అనుమతించకుండా నలుగురు ఓటర్లు ను మాత్రమే లోపలికి పంపించాలన్నారు. బ్యాలెట్ బాక్స్ లోపల నియోజకవర్గం, పోలింగ్ స్టేషన్, పోలింగ్ తేదీ వివరాలను కలిగి ఉన్న చిరునామా ట్యాగ్‌ను ఉంచడంతోపాటు ఒక లేబుల్‌ను, బ్యాలెట్ బాక్స్ వివరాలు, బ్యాలెట్ పెట్టె క్రమ సంఖ్య వంటి విషయంలో చాలా జాగ్రత్త వహించాలని తెలిపారు. బ్యాలెట్ బాక్స్ ఖాళీగా ఉందని అభ్యర్థులకు వారి ఏజెంట్లకు చూపించిన తర్వాత పోలింగ్ కోసం బ్యాలెట్ పెట్టెను సిద్ధం చేయడం అభ్యర్థులు, ఏజెంట్లు సమక్షంలో బ్యాలెట్ పెట్టెను పోలింగ్ స్టేషన్‌లో ఏర్పాటు చేయాలన్నారు.బ్యాలెట్ పేపర్ అకౌంట్ సరి చూసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో ఎం.ఎల్.సి ఉప ఎన్నిక పరిశీలకు రాలు అటవీ, పర్యావరణ, శాస్త్ర సాంకేతిక శాఖ ముఖ్య కార్యదర్శి ఏ.వాణి ప్రసాద్, ఎస్పి హర్షవర్ధన్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎస్.మోహన్ రావు, మహబూబ్ నగర్ డిఆర్ఓ కెవి వి రవికుమార్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నూతన మున్సిపల్ కార్యాలయానికి కేటాయించిన స్థలంలో కబ్జా!

2 ఎకరాల 7 గుంటల స్థలంలో స్థిరాసి నిర్మాణ సంస్థకు రహదారి కేటాయింపు

రాజేంద్రనగర్, మార్చి 27 (జనం సాక్షి)

కిస్మత్పూర్ గ్రామం సర్వే నంబర్ 181లోని ప్రభుత్వ భూమి దర్జాగా కబ్జాకు గురైందని స్థానిక బీఆర్ఎస్ నాయకుడు మద్దెల ప్రేమ్ గౌడ్ పేర్కొన్నారు. బుధవారం డిప్యూటీ మేయర్ పి. రాజేందర్ రెడ్డి, కార్పొరేషన్ కార్పొరేటర్లతో కలిసి కబ్జాకు గురైన స్థలాన్ని పరిశీలించిన అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడుతూ నూతన మున్సిపల్ కార్పొరేషన్ భవనానికి జిల్లా కలెక్టర్ రిలీజ్ చేసిన ప్రొసీడింగ్ ప్రకారం 12-6-2020 నాడు 2 ఎకరాల 7 గుంటల ప్రభుత్వ భూమి కేటాయించారని, ఇదే అవకాశంగా మాజీ మేయర్ బుర్ర మహేందర్ గౌడ్ మున్సిపల్ కార్యాలయం వాస్తు పేరుతో పక్కనే నిర్మాణాలు చేస్తున్న ఓ నిర్మాణ సంస్థ యాజమాన్యంతో చేతులు కలిపి ప్రభుత్వ భూమి గుండా మున్సిపల్ కార్యాలయం వెనుక వైపు జరుగుతున్న నిర్మాణ సంస్థకు ప్రభుత్వ భూమి గుండా రహదారి ఏర్పాటుతో కబ్జా చేసే విధంగా ప్రోత్సహించారని, దీనిపై డిఇఇ యాదయ్యను వివరణ కోరగా, టౌన్ ప్లానింగ్ అధికారుల ఆదేశానుసారమే జరిగిందని ఆయన అక్కడి స్థలాన్ని చూపుతూ వివరించారు.అసలు జగదీశ్వర్ గౌడ్‌కు ఏమి సంబంధం ఉందని ప్రభుత్వ స్థలంలో కడీలు పాతి కబ్జాకు పాల్పడడం వెనుక ఎవరెవరి హస్తం ఉందో కార్పొరేషన్ ప్రజలకు తెలియాల్సిన అవసరం ఉందని అన్నారు. కబ్జాదారులు 800,900 ల గజాల స్థలాన్ని కబ్జా చేస్తుంటే అధికారులు చర్యలు తీసుకోలేక పోవడం పట్ల మర్మమేంటని ఆయన ప్రశ్నించారు. దీనిపై త్వరలో కలెక్టర్ కు ఫిర్యాదు చేసి ప్రభుత్వ భూమిని కాపాడుతామన్నారు.

మైక్రో అబ్జర్వర్స్ నియామకం

సాధారణ ఎన్నికల పరిశీలకురాలు ఎ. వాణి ప్రసాద్

మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)

మహబూబ్ నగర్ స్థానిక సంస్థల నియోజకవర్గ శాసనమండలి ఉప ఎన్నిక పోలింగ్ కు ర్యాండమైజేషన్ నిర్వహించి రిజర్వ్ 5 గురితో సహా మొత్తం 15 మంది సూక్ష్మ పరిశీలకులను నియమించారు. బుధవారం సమీకృత కలెక్టర్ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ జి.రవి నాయక్ ఆధ్వర్యంలో ఎన్నికల కమిషన్ నియమించిన ఎమ్మెల్సీ ఉప ఎన్నిక పరిశీలకురాలు ఏ.వాణి ప్రసాద్10 పోలింగ్ కేంద్రాలకు మైక్రో అబ్జర్వర్స్ ర్యాండమైజేషన్ ప్రక్రియను పూర్తి చేశారు. అనంతరం సూక్ష్మ పరిశీలకులతో సమావేశం నిర్వహించి సాధారణ ఎన్నికల పరిశీలకు రాలు ఏ.వాణి ప్రసాద్ పోలింగ్ సందర్భంగా వారు నిర్వహించ వలసిన విధులను గురించి అవగాహన కల్పించారు. సూక్ష్మ పరిశీలకులు పోలింగ్ కేంద్రాలలో పోలింగ్ ప్రక్రియ ను పరిశీలించి సాధారణ పరిశీలకు రాలుకు చెక్ లిస్ట్ ప్రకారం నమోదు చేసి రిపోర్ట్ సమర్పించాలని అన్నారు. ఎన్నికల కమిషన్ ప్రతినిధులుగా నిష్పక్షపాతంగా ఎటువంటి పిర్యాదులకు ఆస్కారం లేకుండా ఎన్నికల నిబంధనలు మేరకు విధులు నిర్వర్తించాలని, ఓటింగ్ కంపార్ట్మెంట్ వద్ద ఓటు గోప్యతను పాటించేలా వీడియో గ్రఫి నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశం లో రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు .

త్వరలో ఎల్బీనగర్‌లో టిఆర్ఎస్ బర్కాస్

- ఎల్బీనగర్ కాంగ్రెస్ ఇంచార్జ్ జకిడి ప్రభాకర్ రెడ్డి
- సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో భారీ చేరికలు

ఎల్బీనగర్ మార్చి 27 (జనం సాక్షి)

త్వరలోఎల్బీనగర్ నియోజకవర్గంలో టిఆర్ఎస్ పార్టీ ఖాళీ అవుతుందని ఎల్బీనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జక్కిడి ప్రభాకర్ రెడ్డి జోస్యం చెప్పారు. చంపాపేట్ డివిజన్ మాజీ కార్పొరేటర్ సామ రమణ రెడ్డి బుధవారం నాడు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధు యాష్కి నాయకత్వంలో మాజీ మంత్రి,ప్రస్తుత ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎల్బీనగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జక్కిడి ప్రభాకర్ రెడ్డి నేతృత్వంలో 100 మందితో నేడు సీఎం నివాసంలో కాంగ్రెస్ పార్టీలో జాయిన్ అవ్వడం జరిగింది. ఈ సందర్భంగా జక్కిడి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ..మల్కాజ్ గిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా..గత 9 సంవత్సరాలుగా ఈ దొంగ బిఆర్ఎస్ పార్టీలతో విసిగి పోయిన నాయకులు కార్యకర్తలు నేడు సమ సమాజ నిర్మాణం కోసం ప్రజా ప్రభుత్వానికి మద్దతుగా కాంగ్రెస్ పార్టీ లో చేరడం జరుగుతుందన్నారు. రానున్న రోజుల్లో ఎల్బి నగర్ కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు ఉంటాయని తెలిపారు. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో మళ్ళీ గెలిచేది కాంగ్రెస్ పార్టీ మాత్రమేనన్నారు.

కాంగ్రెస్‌లోకి వలసల వెల్లువ

కుత్బుల్లాపూర్ మార్చి 27 (జనం సాక్షి)

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీలోకి వలసల పరంపర కొనసాగుతోంది. బుధవారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్22వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మేడ శ్రీనివాస్, షేక్ రజియా బేగం ఆధ్వర్యంలో నియోజకవర్గ ఇన్చార్జ్ కొలను హనుమాన్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలను శ్రీనివాస్ రెడ్డి, కులను రాజశేఖర్ రెడ్డి సమక్షంలో పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కొలను హనుమంత రెడ్డి మాట్లాడుతూ రానున్న పార్లమెంటు ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయం కోసం ప్రతి కార్యకర్త కష్టపడి పని చేయాలని పిలుపునిచ్చారు. పార్టీలో పని చేసే ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు లభిస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో లోకనాథ్, టి శాంతి స్వరూప్, ఏం రాము, వేణుమాధవ్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యంలో ఓటు ఎంతో విలువైనది

జిల్లా కలెక్టర్ సి నారాయణరెడ్డి

వికారాబాద్ రూరల్ మార్చి 27 (జనం సాక్షి)

ప్రజాస్వామ్యంలో ఓటు ఎంతో విలువైనదని ,ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అన్నారు. బుధవారం ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఓట్ ఫర్ సూర్ నినాదంతో పట్టణంలో ఎన్నె పల్లి చౌరస్తా నుండి అలం పల్లి చౌరస్తా వరకు ఏర్పాటు చేసిన 5కే రన్‌ను జిల్లా ఎస్పి కోటి రెడ్డి, అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ గార్లతో కలిసి జెండా ఊపి జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు మే 13న జరిగే పార్లమెంటు ఎన్నికల కోసం ఓటర్ కార్డులు సవరణ కేంద్రాలు ఏర్పాటుచేయడం జరుగుతుందని అన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు తప్పక ఓటరుగా తమ పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. ఇందుకు గాను ప్రత్యేక వెబ్సైట్ ద్వారా ఆన్లైన్లో నమోదు చేసుకుని ఓటు హక్కు వినియోగించు కోవాలన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు నమోదు చేసుకునేందుకు అవకాశం ఉందని తెలిపారు. మీ ఇంటిలోగాని, పక్క ఇంటిలో ఎవరైనా అన్నాతమ్ముళ్ళు, అక్కా చెల్లెలు ఎవరు ఉన్నా వారికి 18 సంవత్సరాలు నిండిన వారిని ఓటర్ జాబితాలో నమోదు చేయించాలని అన్నారు. ముందుగానే ఓటు హక్కు ఉన్నవారు ఓటర్ జాబితాలో ఓటు ఉందా లేదా అని ఆన్లైన్‌లో చెక్ చేసుకోవాలన్నారు. కుల, మతాలకు అతీతంగా డబ్బు, మద్యం, ఎలాంటి ప్రలోభాలకు లోను కాకుండా స్వచ్ఛంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని అన్నారు. జిల్లా ఎస్పి కోటి రెడ్డి మాట్లాడుతూ ఓటింగ్ శాతం పెంచడానికి స్వీప్ కార్యక్రమాలు నిర్వహిస్తునామని ,పార్లమెంటు ఎన్నికలలో జిల్లాలో 80 శాతం ఓటింగ్ పెరిగేలా అందరు ఓటు హక్కు పై అవగాహనా కలిపించుకొని ఓటు హక్కును వినియోగించుకోవాలని అన్నారు. అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ నేను తప్పక ఓటు వేస్తాను అనే కార్యక్రమం నిర్వహించడం వల్ల ప్రతి ఒక్కరికి ఓటు హక్కుపై అవగాహన కలుగుతుందని అన్నారు. ఓటు అమూల్యమైనదని, ఎలాంటి ప్రలోబాలకు లొంగకుండా ఓటు హక్కును నిర్భయంగా మే 13 వినియోగించుకోవాలని తెలిపారు. ఎంపీలను ఓటు హక్కు ద్వారా ఎన్నుకుంటామని, డబ్బు, మద్యం ఇతర ఆకర్షణలకు లొంగకుండా ఓటు వినియోగించుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమములో స్వీప్ నోడల్ అధికారి ఏం.ఎ సత్తార్, డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా అధికారులు, వివిధ శాఖల ఉద్యోగులు, అన్ని కళాశాలల విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

బిజెపి గెలుపుకు ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేయాలి

మహబూబ్ నగర్ బిజెపి ఎంపీ అభ్యర్థి డీకే అరుణ

మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)

మహబూబ్ నగర్ పార్లమెంటు మేనేజ్ మెంట్ కమిటీ సమావేశం బుధవారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని మహబూబ్ నగర్ బిజెపి ఎంపీ అభ్యర్థి డీకే అరుణ నివాసంలో జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికలలో బిజెపి గెలుపుకై ప్రతి ఒక్కరు భాద్యత యువతంగ పనిచేయలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు నాగురావు నామాజీ, డోకుర్ పవన్ కుమార్, కొండయ్య ,సుదర్శన్ రెడ్డి, శ్రీనివాస రెడ్డి, పగడల శ్రీనివాస్, రాజవర్ధన్ రెడ్డి, నర్సింలు గౌడ్, పాండురంగ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, పాండురంగ రెడ్డి, కృష్ణవర్ధన్ రెడ్డి, అచ్చుగట్ల అంజయ్య, కె.సతీష్ కుమార్, రమేష్, బుడ్డన్న సాహితీ రెడ్డి, బాలత్రిపురసుందరి తదితరులు పాల్గొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
గురువారం
28 మార్చి 2024

చలివేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే

నారాయణపేట జిల్లా బ్యూరో మార్చి 27 (జనం సాక్షి):
బాటసారుల దాహార్తిని తీర్చడం కోసం చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని ఎమ్మెల్యే చిట్టెం పర్నికా రెడ్డి ప్రశంసించారు. పట్టణానికి చెందిన పండ్ల వ్యాపారి, జై భవాని ఫ్రూట్ మర్చంట్ యజమాని చందు సింగ్ తన తండ్రి కీ.శే. శివ సింగ్ జ్ఞాపకార్థం గత తొమ్మిది సంవత్సరాలుగా చలివేంద్రాన్ని నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో బుధవారం స్థానిక కొత్త బస్టాండ్ ఎదురుగా ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని బుధవారం ఎమ్మెల్యే ఫర్నిక రెడ్డి ప్రారంభించి మజిగా, చల్లటి ఫిల్టర్ నీరు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. వేసవికాలం వివిధ పనుల నిమిత్తం పట్టణానికి వస్తున్న బాటసారులు, వాహనదారులు, ప్రయాణికులకు దప్పిక తీర్చేందుకు ప్రతి సంవత్సరం చలివేంద్రం ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. సొంత డబ్బులతో బిస్లరీ కూల్ వాటర్ ను అందించడం అభినందనీయమన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు మరిన్ని చేపట్టాలని ఆకాంక్షించారు. నీటిని వృధా చేయకుండా సంరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిదని తెలియజేశారు. ఎండాకాలంలో పక్షులను రక్షించేందుకు ప్రతి ఒక్కరు తమ ఇంటిదగ్గర నీటిని ఉంచి ఆదుకోవాలని అన్నారు. కార్యక్రమంలో లలిత భాయి, చందు సింగ్, దేవి సింగ్, సుదీర్ సింగ్, వకిల్ సంతోష్ కుమార్, రాజేష్, బాబు, శీను, లింగం, పాషా పాల్గొన్నారు.

బిజెపినీ పటిష్టం చేద్దాం

ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు కృష్ణ

నారాయణపేట జిల్లా బ్యూరో మార్చి 27 (జనం సాక్షి):
జిల్లాలో బిజెపినీ ఎస్సీ మోర్చా కార్యకర్తలు పట్టుదలతో పని చేసి బిజెపిని పటిష్టం చేద్దామని ఎస్సీ మో ర్చా జిల్లా అధ్యక్షుడు కృష్ణ కోరారు. బుధవారం దన్వాడ మండల కేంద్రంలో మండల ఎస్సీ మోర్చా కార్యకర్తల సమావేశం జరిగింది. సమావేశంలో కృష్ణ మాట్లాడుతు కేంద్ర ప్రభుత్వం ఎస్సీల అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నాడని అన్నారు. ఎస్సీ వర్గీకరణకు నరేంద్ర మోడీ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఇప్పటికే కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి గెలుపు కోసం కృషి చేయాలని పిలుపనిచ్చారు. అనంతరం మండల ఎస్సీ మోర్చా కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల బిజెపి సురేందర్ మాట్లాడుతూ కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. మండల ఎస్సీ మోర్చా అధ్యక్షుడుగా జై శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు టి.రాములు, ప్రధాన కార్యదర్శి పెంటయ్య, కోశాధికారి గోదం రాములు, కార్యదర్శి యు. తిమ్మయ్య, చింతల్పూర్ నరసింహులు సభ్యులు ఎన్నికయ్యారు.

వేసవిలో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా పటిష్ట చర్యలు

జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

వనపర్తి బ్యూరో మార్చి 27 (జనం సాక్షి)
వేసవిలో తాగునీటి ఇబ్బందులు లేకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశించారు. బుధవారం కలెక్టరెట్ లోని కాన్ఫరెన్సు హాల్లో తాగునీటి సమస్య, ఉపాధిహామీ పనులపై అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్ తో కలిసి పంచాయతీరాజ్, మిషన్ భగీరథ, మున్సిపల్ కమిషనర్లతో వెబెక్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో తాగు నీటికి ఎలాంటి కొరత లేదని మిషన్ భగీరథ నీటిని సరఫరా చేయడంలో సరైన పర్యవేక్షణ, సమన్వయం అవసరం ఉందన్నారు. కొన్నిసార్లు సరఫరాలో ఇబ్బందులు తలెత్తవచ్చని స్యిన ప్పటికి ప్రజలకు తాగు నీటి ఇబ్బందులు కలుగకుండా ప్రత్యామ్నాయ పద్ధతుల్లో నీటి సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇందుకు స్థాని కంగా ఉన్న బోర్లు, మోటార్లు రిపేర్లు చేయించి పెట్టుకోవడం, లీకేజీ లు లేకు ండా చూసుకోవడం అవసరమైతే ప్రైవేట్ బోర్లు లీజుకు తీసుకుని నీటి సరఫరా సక్రమంగా జరిగే విధంగా చూడాలని సూచించారు. పంచాయతీ రాజ్, మిషన్ భగీరథ సిబ్బంది ఉదయాన్నే క్షేత్ర స్థాయిలో పర్యటించి తాగునీటి సమస్యలు తెలుసుకొని, పరిష్కారం చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వారంలో 3 రోజులు తప్పనిసరిగా పంచాయతీ కార్యదర్శులు, ప్రత్యేక అధికా రులు, ఎంపీడీవోలు క్షేత్ర స్థాయిలో పర్యటించాలని ఆదేశించారు. ఎట్టి పరిస్థి తుల్లో వేసవిలో ప్రజలకు తాగు నీటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవా లని ఆదేశించారు. గ్రామాల వారీగా వేసవి యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసుకోవాలని సూచించారు. నీటి సరఫరా వ్యవస్థలో ఏమైనా సమస్యలు ఉంటే గుర్తించి త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను అదేశించారు. అదేవిధంగా, తాగు నీటి వృధాను అరికట్టి, నీటిపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీల్లో నీటి వనరులు, సరఫరా వ్యవస్థలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. సమస్యలను వేగంగా పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజలు తమ సమస్యల కోసం సంప్రదించేందుకు పంచాయతీ కార్యదర్శి, ప్రత్యేకాధికారి, ఎంపీడీవో, ఎంపీవో, ఆర్ డబ్ల్యూఎస్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఫోన్ నంబర్లు ప్రతి గ్రామపంచాయతీ భవనం ముందు బోర్డులు రాయించి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. లేబర్ మొబిలైజేషన్ పెంచాలి. ఉపాధి హామీ పనుల్లో లేబర్ మొబిలైజేషన్ తక్కువ ఉందని కారణాలపై నివేదిక సమర్పించాలని సిబ్బందిని కలెక్టర్ అదేశించారు. ఈ సమావేశంలో పిడి డీఆర్డీవో ఉమాదేవి, డీపీవో రమణ మూర్తి, మిషన్ భగీరథ ఎస్. ఈ జగన్మోహన్, వెబ్ ఎక్స్ ద్వారా ఎంపీడీవోలు, ఎపిఒలు, డిఈలు, ఎఈలు పంచాయతీ సెక్రెటరీ లు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల నిర్వహణలో సెక్టార్ అధికారులది కీలక బాధ్యత

- సెక్టార్ అధికారులకు మాక్ పోల్ శిక్షణ
- జిల్లా ఎన్నికల అధికారి / కలెక్టర్ క్రాంతి వల్లూరు

సంగారెడ్డి టౌన్ మార్చి 27 (జనం సాక్షి)
ఎన్నికల షెడ్యూల్ ప్రకటన వెలువడినప్పటి నుండి ఎన్నికల నిర్వహణలో సెక్టార్ అధికారులదే కీలక బాధ్యతలు నిర్వాహర్తించాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ క్రాంతి అన్నారు. బుధవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం, మెదక్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని సంగారెడ్డి, పఠాన్ చెరువు పరిధిలోని సెక్టార్ అధికారులకు పోలింగ్ నిర్వహణ పై మాక్ పోల్ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఎల్ ఈ డి ప్రొజెక్టర్ ద్వారా మాక్ పోల్ డాక్యూమెంటరీని ప్రదర్శించారు. ఈ సందర్భముగా జిల్లా ఎన్నికల అధికారి క్రాంతి వల్లూరు మాట్లాడుతూ సెక్టార్ అధికారులకు సాంకేతిక అవగాహన కలిగి ఉండాలని తెలిపారు . ఎన్నికల అధికారులు, గతం లో ఎన్నికల విధులు నిర్వహించినా

శిక్షణ అనేది చాల ముఖ్యమైనదిని తెలిపారు .ఎన్నికలు సజావుగా జరిగేందుకు అవసరమైన అన్ని రకాల చర్యలను తీసుకోవాలని అధికారులకు సూచించారు. పోలింగ్ రోజు ప్రతి పోలింగ్ స్టేషన్ లలో మాకేపోలింగ్ నిర్వహించాలని , పోలింగ్ ప్రారంభానికి 90 నిమిషాల ముందు ఎన్నికల ఏజెంట్ల సమక్షంలో మాక్ పోలింగ్ నిర్వహించాలని తెలిపారు. ప్రతి సెక్టార్ అధికారులకు 12 పోలింగ్ స్టేషన్ ల పరిధి ఉంటుందని, సెక్టార్ అధికారులు ప్రతి పోలింగ్ స్టేషన్లో మౌలిక సదుపాయాలు, ఓటర్ లిస్టు ముందుగా పరిశీలించాలన్నారు. పిఓలకు 01.04.2024న, ఏపిఓ లకు 02.04.2024 తేదీలలో ఎన్నికల శిక్షణ ఉంటుందని, ఎన్నికల విధుల ఉత్తర్వులు ప్రకారం ఈ శిక్షణా కార్యక్రమానికి హాజరు కావాలని, హాజరు కానివారికి షోకాజ్ నోటీసులు అందజేయాలని అధికారులను ఆదేశించారు. ఏఆర్ఓలు, తహసీల్దార్లు ఈ శిక్షణా కార్యక్రమానికి హాజరుకావాలని అన్నారు. శిక్షణా కార్యక్రమంలో ట్రైనింగ్ మెటీరియల్ అందించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం సమావేశ మందిరం లో ఈవీఎంలు ఎర్పాటు చేసి మాక్ పోలింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి, డిఆర్ఓ పద్మజారాణి, ఆర్డీఓలు, నోడల్ అధికారులు, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు

ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలి

కలెక్టర్ శ్రీహర్ష

నారాయణపేట జిల్లా బ్యూరో మార్చి 27 (జనం సాక్షి):
ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు వైద్యాధికారులు ఎల్లవేళలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు. బుధవారం వీడియో కాన్ఫరెన్స్ హాల్లో వైద్య శాఖ పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఏ సిబ్బంది ఏ పని నిర్వహిస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. ఫీల్డ్‌లో ఏమి చేశారు ఎన్ని ఇల్లు విజిట్ చేశారు తదితర వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. మందులు ఎలా ఇస్తున్నారు. ఎలా పంపిణీ చేస్తున్నారు లేదా అడిగారు ఫీల్డ్ లో సబ్ సెంటర్లు పీహెచ్సీల వారీగా మందుల పంపిణీపై ఆరా తీశారు. లెప్రసి కేసులు ఎన్ని వచ్చాయి మార్చిలో ఏ పని చేశారు అని అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో స్ట్రెస్ మేనేజ్మెంట్ ఎన్ని క్యాంపులు పెట్టారు ఈ నెలలో ఇంకా ఎన్ని క్యాంపులు పెట్టలేదని అడిగారు. కమ్యూనిటీ మొబైల్ జేషన్ అంటే ఎలా చేస్తారు తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు. మక్తల్ లో ప్రైవేటు హాస్పిటల్‌లకు ఎన్ని దరఖాస్తులు వచ్చాయని అడిగారు. కొత్తగా రెండు దరఖాస్తులు వచ్చాయని కలెక్టర్కు తెలిపారు. దరఖాస్తుల వారీగా ఇన్స్పెక్షన్ చేసి క్లియర్ చేయాలని ఆదేశించారు. ఎవరి పనులు వాళ్లే చేసుకోవాలని ఆదేశించడం జరిగింది. బయోమెట్రిక్ హాజరు లేకపోతే జీతం కట్ చేయాల్సి వస్తుందని డిఎంహెచ్వో కు హెచ్చరించారు. విధులకు మూడు రోజులు ఆలస్యమైనచో జీతం కట్ చేస్తారని కలెక్టర్ తెలిపారు. టూర్ డైరీ ముందే సబ్మిట్ చేయాలని బయోమెట్రిక్ ప్రతిరోజు వేయాలని కలెక్టర్ సిబ్బందిని ఆదేశించారు. ఈ సమావేశంలో డిఎంహెచ్వో సౌభాగ్య లక్ష్మి, డిప్యూటీ డిఎంహెచ్వో, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఉయ్యాలవాడ సబ్ సెంటర్‌నీ ఆకస్మికంగా తనిఖీ

జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డా.రవి కుమార్ నాయక్

నాగర్ కర్నూల్ ఆర్సీ మార్చి 27(జనం సాక్షి):
నాగర్ కర్నూల్ జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డా. రవి కుమార్ నాయక్ బుదవారం ఉయ్యాలవాడ సబ్ సెంటర్ నందు నిర్వహిస్తున్న ఇమ్యునైజేషన్ కార్యక్రమాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ, అర్హులైన ప్రతి చిన్నారికి వాక్సినేషన్ చేయ లని, ముందుగానే తయారుచేసుకున్న లబ్దిదారుల వివరాల ప్రకారం వా క్సిన్ చేయించాలని ఏ ఒక్క చిన్నారిని వదిలేయొద్దని సూచించారు. వాక్సిన్ నమోదు వివరాలను యూ విన్ ఆన్లైన్ పోర్టల్ లో ఎప్పటికప్పుడు నమోదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వాక్సిన్ స్టోర్ మేనేజర్ కుమార్, ఎమ్ఎల్ఎచ్పి, ఏఎన్ఎమ్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ పోలింగ్‌కు పటిష్ట బందోబస్తు ఏర్పాటు

జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్

నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):
మహబూబ్ నగర్ స్థానిక సంస్థల నియోజకవర్గ శాసనమండలి ఉప ఎన్నిక కు పోలింగ్ కు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్పీ.యోగేష్ గౌతం తెలిపారు. గురువారం జరిగేపోలింగ్‌కు జిల్లా కేంద్రంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయనికి బుధవారం మధ్యాహ్నం జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ పోలీసు అధికారులు చేరుకొని బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం సీసీ కెమెరాలు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలింగ్ కేంద్రం వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు. 80 మంది లోకల్ పోలీసులతో పాటు కేంద్ర సాయుధ పోలీసు బలగాలచే పోలింగ్ కేంద్రం వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని ఎస్పీ తెలిపారు. పోలింగ్ కేంద్రం వద్ద 144 సెక్షన్ అమల్లో ఉన్నందున ఎవరు గుంపులు గుంపులుగా ఉండకుండా చూడాలని తెలిపారు. పోలింగ్ కేందం చుట్టూ బారికెడ్స్ ఏర్పాటు, క్యూ లైన్స్ ఏర్పాటు, ట్రాఫిక్ డైవర్షన్ తదితర

ఏర్పాట్లను చేయాలని పోలీసు అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ ఎన్ లింగయ్య, ఎస్బి. సిఐ రామ్ లాల్, నారాయణపేట సిఐ శివ శంకర్, ఎస్ఐ వెంకటేశ్వర్, ఎంపీడీఓ తదితరులు పాల్గొన్నారు.

ఈవీఎం గోడౌన్‌ను తనిఖీ చేసిన జిల్లా అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్

మక్తల్ మార్చి 27 (జనం సాక్షి)
మక్తల్ మున్సిపాలిటీ పరిధిలో పరిశుభ్రత కార్యక్రమాలు నిత్యం జరగాలని జిల్లా అదనపు కలెక్టర్ మాయాంకుమిత్తల్ అన్నారు. బుధవారం మక్తల్ మున్సిపాలిటీ సందర్శించి పట్టణంలో జరిగే పరిశుభ్రత కార్యక్రమాలు ఇతర కార్యక్రమాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా సిబ్బంది వివరాలు తదితర అంశాలపై అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఈవీఎం గోడౌన్ ను జిల్లా అదనపు కలెక్టర్ తనిఖీ చేశారు. ఈవీఎం గోడౌన్‌కు గట్టి బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు.

ఉద్యమకారులను మోసం చేసిన బిఆర్ఎస్

- బిఆర్ఎస్ ఎంపీ టికెట్‌ను 100 కోట్లకు అమ్ముకున్నారు
- బిజెపి పార్లమెంట్ అభ్యర్థి రఘునందన్ రావు
- మాజీ మంత్రి హరీష్ రావుపై తీవ్రంగా మండిపడ్డ రఘునందన్ రావు
- సంగారెడ్డిలో బిజెపి ముఖ్య కార్యకర్తల సమావేశం

సంగారెడ్డి టౌన్ మార్చి 27 (జనం సాక్షి)
మెదక్ ఎంపీ టికెట్లు టిఆర్ఎస్ 100 కోట్లకు టికెట్ అమ్ముకున్నారని బిజెపి మెదక్ పార్లమెంట్ అభ్యర్థి రఘునందన్ రావు హరీష్ రావ్ మరియు వెంకట్రాంరెడ్డిపై ఫైర్ అయ్యారు. బుధవారం సంగారెడ్డి పట్టణంలోని కార్యాలయంలో పట్టణ అధ్యక్షులు ద్వారకారవి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన బిజెపి అధ్యక్షులు, శక్తి కేంద్రం ఛార్జీలు, కార్యక్రమంలో మెదక్ పార్లమెంట్ అభ్యర్థి రఘునందన్ రావు పాల్గొని హరీష్ రావు మరియు వెంకట్ రామ్ రెడ్డి కొత్త ప్రభాకర్ రెడ్డి పైన మండిపడ్డారు. వెంకట్రామిరెడ్డి, మెదక్ జిల్లాలో బి ఆర్ఎస్ ఎంపీ టికెట్ ను 100 కోట్లకు అమ్ముకున్నారని, రింగ్ రోడ్డు చుట్టూ ఉన్న భూములను ఎకరాకు 100 కోట్ల చొప్పున 10 ఎకరాలను అప్పట్లో కొన్నాడని, అందులోనుంచి నుంచి కెసిఆర్ కు ఒక ఎకరం, హరీష్ రావుకు మరోకరం, మిగతా ఎమ్మెల్యేలకు ఇంకో ఎకరం ఇచ్చి ఎంపీ టికెట్ను కొన్నాడని ఆరోపించారు. మెదక్ జిల్లాలో నాయకులేలేరా! ఇతర ప్రాంతాల వారికి టికెట్ ఇవ్వడం ఎంతవరకు సమంజసమని, మెదక్ జిల్లాపై తన పెత్తనం చూపెట్టుకోవడం మానుకోవాలని, దమ్ముంటే కరీంనగర్ లో పోటీ చేయాలని రఘునందన్ రావు హరీష్ రావుపై విరుచుకుపడ్డారు. రఘునందన్ రావుని కలెక్షన్ కింగ్ అంటావా, మీలెక్క రఘునందన్ అక్రమంగా అన్యాయంగా డబ్బు సంపాదించలేదని, అరేయ్ హరీష్ దమ్ముంటే సంగారెడ్డి అంబేద్కర్ చౌక్ వద్దకు రా బట్టలూడదీసి కొడతా. మల్లొకసారి రఘునందన్ రావుకు ఎత్తి చూపిస్తే రఘునందన్ ను ఊరుకోడు. మేము కూడా ఉప్పు కారం తిన్న వాళ్ళమే అని తెలియజేశారు. చూసుకుందాం రా. రఘునందన్ అంటే ఏమనుకుంటున్నావ్. అని సవాలు విసిరాడు. కొత్త ప్రభాకర్ రెడ్డిని గెలిపిస్తే పదేళ్లలో ఒక్కసారి కూడా పార్లమెంట్లో ఒక్కసారి కూడా మాట్లాడలేదని, ఎంఆర్ఎఫ్ కంపెనీలో బస్సుల కాంట్రాక్టు, ఇతర బిజినెస్ ల గురించి ఆలోచన తప్ప, ప్రజలను పట్టించుకోలేదని తెలిపారు. టిఆర్ఎస్ పాలనలో మెదక్ పార్లమెంట్ నియోజకవర్గం వెనకబడిందని గుర్తు చేశారు. తెలంగాణ ఉద్యమంలో పని చేసినటువంటి బీరయ్య యాదవ్ లేదా, తెలంగాణ ఉద్యమం కోసం తన యొక్క ఆరు సంవత్సరాల ఎమ్మెల్సీ పదవిని త్యాగం చేసిన ఆర్ సత్యనారాయణ కి ఎంపీ టికెట్ ఇవ్వడం చేతగాని దద్దమ్మలని కెసిఆర్ హరీష్ రావు బిఆర్ఎస్.లో ఎంపీ టికెట్లను కోట్ల రూపాయలకు అమ్ముకుంటున్నారని ఇప్పటికే కారు పంచర్ అయ్యిందని, కవిత చెల్లెమ్మ అక్రమ మద్యం కేసులో తీఆర్ జైలుకుపోయిందని, ఇటువంటి దొంగలకు మళ్లీ ప్రజలు ఎలా ఓటు వేస్తారని అనుకుంటున్నారు. మద్యం అమ్మిన కవిత తీఆర్ జైల్లో కూడా బంగారు నగలు పెట్టుకోవడానికి కోర్టు పర్మిషన్ అప్లై చేసిందని, ఎంత విడ్డూరమని ఆయన ఎద్దేవా చేశారు. వెంకటరామిరెడ్డి రైతులకు వరి పండిస్తే ఉరి వేసుకోవాలని స్టేట్మెంట్ ఇచ్చిన సందర్భాన్ని మర్చిపోయారా ప్రజలు. అటువంటి నీతి, నిక్కృష్టుడికి, బిఆర్ఎస్ సీటు అమ్ముకోవడం ఎంతవరకు సమంజసం అని రఘునందన్ రావు మండిపడ్డారు. త్వరలోనే హరీష్ రావు కూడా తన ఆత్మ రక్షణ కొరకై కాంగ్రెస్ లో చేరే అవకాశం ఉందని జ్యోతిష్యం చెప్పారు. కెసిఆర్‌ది కుటుంబ పాలనని, వేల కోట్ల ఆస్తులు సంపాదించారని, పటాన్చెరులో హరీష్ రావు అక్రమ మైనింగ్ నిర్వహించారని, త్వరలోనే జైలుకు పోవడం ఖాయమని ఇది ప్రజలందరూ గమనించాలని మీడియా సాక్షిగా తెలియపరిచారు. ఇకనుండి మీడియా కూడా ప్రజలకు ఉన్నది ఉన్నట్లుగా చూపించాలని మీడియా మిత్రులను కోరారు. ఇప్పటివరకు దేశంలో మన ప్రధాని నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన పథకాలను, తెలంగాణకు అందించిన ఫలాలను ప్రజలకు తెలియపరచాలన్నారు. ఈసారి కచ్చితంగా బిజెపి సాధించే 400 సీట్లలో మెదక్ సీటు కచ్చితంగా ఉండబోతుందని తెలియజేశారు. కావున కార్యకర్తలు అందరూ భారీ మెజార్టీ సాధన దిశలో పనిచేయాలని దిశా నిర్దేశం చేశారు. సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి, సంగారెడ్డి అసెంబ్లీ ఇన్చార్జ్ పులిమామిడి రాజు, మెదక్ పార్లమెంట్ కన్వీనర్ కొవ్వూరి సంగమేశ్వర్, జిల్లా ప్రధాన కార్యదర్శులు ఓదెల మాణిక్ రావు, కొలుకూరి రాజశేఖర్, డాక్టర్ రాజు, సుధాకర్ రెడ్డి, ద్వారక రవి, ప్రవీణ్ యాదవ్, బిజెపి మండలాధ్యక్షులు, శక్తి కేంద్రం ఇన్చార్జిలు, మహిళా నాయకులు డాక్టర్ అరుణ, తేజస్విని, ఈశ్వరి రెడ్డి, మీనా గౌడ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం

కొమురవెల్లి మార్చి 27 (జనం సాక్షి)
కాంగ్రెస్ పార్టీ తోనే అభివృద్ధి సాధ్యమవుతుందని జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మరి ప్రతాప్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ నాగపురి రాజలింగం అన్నారు. కొమురవెల్లి గ్రామ గౌడ సంఘం 43 మంది సభ్యులు బుధవారం రోజున మూకుమ్మడిగా కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారిని కొమ్మూరి ప్రతాప్ రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల పట్ల ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నుకోబడిన కొమురవెల్లి గ్రామ నూతన కమిటీ గౌడ సంఘం అధ్యక్షుడు తాళ్లపల్లి రాజు గౌడ్ మాట్లాడుతూ గ్రామంలో గౌడ సంఘం సభ్యులు మొత్తం 65 మంది ఉండగా అందులో కొంతమంది సభ్యులు వారి సొంత లబ్ధి కోసం కులం పేరు చెప్పుకొని లబ్ధి పొందుతున్నారు కులానికి ఎలాంటి సమాచారం ఇవ్వకుండా వారి కుటుంబ లబ్ధికోసం ఎన్నో ఎత్తుగడలు వేస్తూ మాయ మాటలు చెప్పుకుంటూ కుల సభ్యులకు ఏలాంటి సమాచారం ఇవ్వకపోవడంతోనే 43 మందితో కమిటీ ఏర్పాటు చేసుకున్నామన్నారు. మా గౌడ సంఘంలో కొంతమంది వ్యక్తులు వారి దొంత లబ్ది కోసమే ఆలోచన అలాంటి వ్యక్తులతో ఎప్పటికైనా సంఘం బాగుపడే లక్షణాలు లేవని అన్నారు ఎన్ని రోజులైనా సంఘానికి మేలు చేసే ఆలోచన లేదని అన్నారు. ఇలాంటి వ్యక్తులు ఉండడం వల్లనే గ్రామాలలో కుల సంఘాలు దెబ్బతీస్తున్నాయని అన్నారు మా సంఘం అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమ వుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కొమురవెల్లి మల్లన్న ఆలయ చైర్మన్ పర్పాటక లక్ష్మారెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మహాదేవుని శ్రీనివాస్, ఆలయ డైరెక్టర్ లింగంపల్లి



శ్రీనివాస్, ఎంపిటిసి లింగంపల్లి కవిత, కనకరాజ్, సార్ల లింగం తదితరులు పాల్గొన్నారు.

రామాలయ నిర్మాణానికి భూమిపూజ

రుద్రంగి మార్చి 27 (జనం సాక్షి): రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండలకేంద్రంలో నూతనంగా నిర్మించబోయే శ్రీ సీతారామ ఆలయానికి ఆంజనేయ స్వాములతో కలిసి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ చైర్మన్ కొమిరె శంకర్ దంపతులు భూమిపూజ చేశారు.వేద పండితులు ఆలయ నిర్మాణనికి ప్రత్యేక పూజ కార్యక్రమలు చేశారు. అనంతరం ఆంజనేయ స్వాములు మాట్లా డుతూ ఘనంగా రామాలయ నిర్మాణానికి భూమిపూజ చేయడం జరిగిందని గ్రామ ప్రజలు రామ భక్తులు ఆలయ నిర్మాణానికి సహకరించాలని కోరారు.రామాలయ నిర్మాణానికి అంజన్న స్వాములు ఎంతో కృషి చేస్తున్నరని అన్నారు.రాముడి గుడి నిర్మాణం కొరకు ప్రతి ఒక్కరు సహకారం అందించాలని కోరారు.రామాలయ భూమిపూజ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్,జడ్పిటిసి గట్ల మానయ్య,సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం,మాజీ సర్పంచ్ తర్రె ప్రభాలత మనోహర్,వివిధ పార్టీల నాయకులు,గ్రామ ప్రజలు,ప్రజాప్రతినిధులు భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు.

పార్థివ దేహానికి నివాళులర్పించిన మంత్రి శ్రీధర్ బాబు

మంథని(జనంసాక్షి): హైదరాబాద్ లో నిమ్స్ ఆసుపత్రి లో మంథని నియోజకవర్గ పరిధిలోని కాటారం మండలం విలాసాగర్ గ్రామ మాజి సర్పంచ్ సీనియర్ కాంగ్రెస్ నాయ కుడు అందే సత్యనారాయణ భా ర్య అనారోగ్యంతో మృతి చెందగా వారి పార్థివ దేహా నికి మంత్రి శ్రీధర్ బాబు పూలమాలవేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

సోషల్ మీడియా పోస్టులపై ప్రత్యేక దృష్టి

మీడియా సెంటర్‌ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్ బ్యూరో(జనంసాక్షి): పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్ వెలువడిన నేపథ్యంలో కరీంనగర్ కలెక్టరేట్ జిల్లా ట్రైనింగ్ సెంటర్లో ఏర్పాటు చేసిన మీడియా సెంటర్, మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ సెల్ (ఎంసీఎంసీ)ను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మీడియా కోసం అందుబాటులో ఉన్న సదుపాయాలు, ఎంసీఎంసీ పనితీరుకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. ఎలక్ట్రానిక్, సోషల్ మీడియా విభాగాలను పర్యవేక్షించారు. అనంతరం జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ... పార్లమెంటు ఎన్నికలకు సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు అందించేందుకే మీడియా సెంటర్ ను ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. ఎలక్షన్ కమిషన్ ఆదేశాల ప్రకారం మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ సెల్ ను ఏర్పాటు చేశామని తెలిపారు. పెయిడ్ న్యూస్ ను గుర్తించడంతో పాటు ప్రచురణ, ముందస్తు అనుమతి లేకుండా ప్రకటనలు ప్రసారం చేస్తే తగిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఎవరైనా ఎన్నికల ప్రవర్తన నియమావళి అతిక్రమిస్తే కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు. అలాగే సోషల్ మీడియాలో వచ్చే పోస్టులపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. సోషల్ మీడి యాలో అభ్యర్థులు, రాజకీయ పార్టీల ప్రకటనల వంటి వాటిని సకాలంలో ఆమోదిస్తూ అనుమతి ఇవ్వాలని పేర్కొన్నారు. శాటిలైట్ ఛానెల్స్ లో వచ్చే వార్తలను పూర్తిసాయిలో రికార్డు చేయాలని సూచించారు. వార్తా పత్రికలు, ఈ-పేపర్లు, టెలివిజన్ ఛానెల్‌లు, స్థానిక కేబుల్ నెట్‌వర్క్‌లు, సోషల్ మీడియా, మూవీ హౌస్‌లు, సంక్షిప్త సందేశాలు, ఇతర ఆడియో-వీడియో విజువల్ మీడియాతో సహా ప్రకటనలను ఎంసీఎంసీ నుంచి ముందస్తు అనుమతి పొందిన తర్వాతే విడుదల చేయాల్సి ఉంటుందని కలెక్టర్ వెల్లడించారు. స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా మీడియా కీలక పాత్ర పోషించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మి కిరణ్, డిఆర్ఓ పవన్ కుమార్, సమాచార, పౌర సంబంధాల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ లక్ష్మణ్ కుమార్, ఏపీఆర్ఓ వీరాంజనేయులు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇన్ఫర్మేషన్ ఇంజనీర్ కొండయ్య, కలెక్టరేట్ ఏవో సుధాకర్, డీఐఓ శివ రాములు, అధికారులు ఉష, సిబ్బంది శ్రీధర్, రాజ్ కుమార్ రాంబాబు,శ్రీధర్ చిట్టెమ్మ తదితరులు పాల్గొన్నారు.

రేకుర్తి కంటి ఆసుపత్రిలో అధునాతన వైద్యసేవలు

ప్రారంభించిన జీయర్ స్వామి

కరీంనగర్ బ్యూరో (జనంసాక్షి): బుధవారం శ్రీ త్రిదండి చిన్న శ్రీరామన్నరయన రామానుజ జీయర్ స్వామి రేకుర్థి కంటి ఆసుపత్రి కి సంబందించిన రూ. 37,00,000 ఖరీదు చేసిన లెజియన్ ఫాకో మెషీన్ ను ప్రారంబినీచారు. ఈ మెషీను ద్వారా అతి చిన్న గాటుతో కేటరాక్ట్ ఆపరేషన్లు నిర్వహించ వచ్చుని పరికరం ప్రారం భించిన తరువాత స్వామి వారు ఆసుపత్రిలోని పలు విభాగలను కలియ తిరిగి ఆసుపత్రి నిర్వహణను అభినందించారు. ట్రస్ట్ బోర్డ్ సభ్యులకు , డాక్టర్ల కు మంగలశాసనాలను అందచేసి ఆసుపత్రి సిబ్బందిని అభినందించారు. అదేవిధంగా తరువాత వచ్చిన భక్తులకు మంగలశాసనలను అందించారు. ఈ కార్యక్రమంలో రెకుర్తి కంటి ఆసుపత్రి చైర్మన్ కొండ వేణు మూర్తి, వైస్ చైర్మన్ చిదుర సురేష్, కోశాధికారి బొమ్మ పవన్, ట్రస్ట్ సభ్యులు మురళీధర్ రావు, కోల అన్నా రెడ్డి, రాజి రెడ్డి, వెనీకటేశ్వేర్ రావు, కోదండ రాములు, మోర బద్రేశం, సుధాకర్ రెడ్డి, ఆసుపత్రి డాక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

ఇంటి అవసరాలకు ఉచిత ఇసుక

కాంగ్రెస్ అధ్యక్షుడు ఏళ్ల బాల్ రెడ్డి

ముస్తాబాద్ మార్చి 27(జనంసాక్షి): ముస్తాబాద్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏళ్ళ బాల్ రెడ్డి, ఆధ్వర్యంలో విలేకరుల సమావేశంలో జడ్పిటిసి గుండం నరసయ్య మాట్లాడుతూ . తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేద బడుగు బలహీన వర్గాలకు ఇసుక ఒక మాఫియాగా ఉండదు అని చెప్పి ప్రత్యక్షంగా ఏ లాంటి డీడీలు లేకుండా నేరుగా వాళ్ళ ఇంటి అవసరాలకు దళారుల మధ్యన కాకుండా వారి ఇంటికి ఇసుక అందజేయడానికి తీసుకున్న నిర్ణయం చాలా మంచి నిర్ణయం. ఎందుకంటే గత ప్రభుత్వ 10 సంవత్సరాలు ఇష్టాను సారంగ మార్చుకొని క్వారీలంటూ గవర్నమెంట్ ఆఫీసులకు పర్మిషన్ లంటూ ఇసుకను ఏదేచ్ఛగా అమ్మడం జరిగింది.ఈ ఇసుకను అక్రమంగా తరలించడం ద్వారా ప్రమాదాలు జరిగి ఎంతో మంది తమ ప్రాణాలను కోల్పోవడం జరిగింది.అంతేకాకుండా ఇక్కడ ఉన్న కొంతమంది బడా బాబులు మండల నాయకులు అక్రమంగా ఎక్కడ పడితే అక్కడికి ఇసుకను తరలించడం,అడ్డు వచ్చిన వాళ్లను కేసులు పెట్టి తీవ్ర ఇబ్బందులకు గురి చేసిన వైనం మనం చూసాం.కానీ ఇప్పుడు ముఖ్యమంత్రి ఏలాంటి ఇబ్బందులు జరగకుండా ఇల్లు కట్టుకుని ప్రతి పేదవానికి ఇబ్బందులు లేకుండా ఇసుకను అందించడానికి ముఖ్యమంత్రి తీసుకున్న నిర్ణయానికి ధన్యవాదాలు తెలియ చేశారు ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గజ్జలరాజు ఎంపీటీసీ గుండెలి శ్రీనివాస్, వెలుముల రామ్ రెడ్డి వుచిడి బాల్ రెడ్డి రంజాన్ నరేష్ తలారి నర్సింలు, కొమురయ్య, శీల ప్రశాంత్, కొమురయ్య కొండల్ రెడ్డి .కొప్పు రమేష్ .సద్ది మధు .ఆంజనేయులు, తదితురులున్నారు

నేటి నుంచి రేణుక ఎల్లమ్మ ఉత్సవాలు

మంథని(జనంసాక్షి): పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల కేంద్రంలో రేణుక ఎల్లమ్మ కళ్యాణ మహోత్సవ వేడుకలు నేటి నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ ఉత్సవ వేడుకలకు గౌడ సామాజిక వర్గంతో పాటు అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కమాన్ పూర్ గౌడ సంఘం నాయకులు కోరారు. బుధవారం పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల కేంద్రంలోని పిల్లిపల్లే గ్రామంలో గల రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద గౌడ కులసంఘం నాయకులు విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. రేణుక ఎల్లమ్మ కళ్యాణ ఉత్సవ వేడుకలు ఈ నెల 28న ప్రారంభమై ఎప్రిల్ 2వ తేదీ వరకు కొనసాగుతాయని తెలిపారు. ఈ నెల 28న పాలపొరక వేయడంతో ప్రారంభమవుతుందని , దేవాలయం శుద్ధి, కొబ్బరికాయలు కొట్టడం , 29న పుట్టకు పాలు పోయడం, జోగు తిరగడం, 30న జోగు తిరగడం, 31న పోచమ్మ బోనాలు, ఏప్రిల్ 1న ప్రత్యేక పూజా కార్యక్రమాలు, 2న ఎల్లమ్మ బోనాల కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ రేణుక ఎల్లమ్మ ఉత్సవ వేడుకల్లో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ఛత్తీస్‌గఢ్‌లో ఎన్‌కౌంటర్

మృతదేహాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మృతుల్లో ఇద్దరు మహిళలు ఉన్నట్లు బస్తర్ రేంజ్ ఐజీ సుందర్‌రాజ్ వెల్లడించారు. ఎన్‌కౌంటర్ జరిగిన ప్రాంతంలో భారీ ఎత్తున ఆయుధాలు, పేలుడు పదార్థాలు లభించినట్లు తెలిపారు. ప్రస్తుతం ఈ అటవీ ప్రాంతంలో గాలింపు కొనసాగుతున్నట్లు పేర్కొన్నారు.బీజాపుర్ జిల్లా బస్తర్ లోక్‌సభ నియోజకవర్గం పరిధిలో ఉంది. ఈ స్థానానికి ఏప్రిల్ 19న తొలి విడతలోనే పోలింగ్ జరగనుంది.ఈ నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా భద్రతను కట్టుదిట్టం చేశారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా యాంటీ-నక్సల్ ఆపరేషన్ చేపట్టారు.

సంగారెడ్డి జిల్లాలో ఘోర ప్రమాదం

పడింది. ఈ ప్రమాదంలో అక్కడికక్కడే ముగ్గురు ప్రాణాలు కోల్పోగా, మరో 20 మందికి పైగా తీవ్రంగా గాయపడ్డారు.సమాచారం అందుకున్న పోలీసులు, స్థానికులు ఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం జోగిపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మృతదేహాలను స్వాధీనం చేసుకున్నారు. మృతుల నివాసాల్లో విషాదఛాయలు అలుముకున్నాయి. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

రంజిత్‌రెడ్డి అంటే జనాలకి తెలీదు

- ఆయనను ఎంపిగా గెలిపించాకనే ప్రజలకు పరిచయం
- కేవలం అధికారం, ఆస్తుల కోసమే కాంగ్రెస్‌లో చేరిక
- చేవెళ్ల ఎంపి రంజిత్ రెడ్డి తీరుపై కెటిఆర్ విమర్శలు

హైదరాబాద్,మార్చి27(జనంసాక్షి): ఈ లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేయను.. రాజకీయాల నుంచి తప్పుకుంటానని చెప్పిన చేవెళ్ల ఎంపీ రంజిత్ రెడ్డి.. కేవలం అధికారం, ఆస్తుల కోసమే బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. రంజిత్ రెడ్డికి బీఆర్ఎస్ పార్టీ టికెట్ ఇచ్చి గెలిపించుకున్న తర్వాతనే, ఆయన ఎవరో ప్రపంచానికి తెలిసిందన్నారు. చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ ఎమ్మెల్యేలతో కేటీఆర్ సమావేశమై, లోక్‌సభ ఎన్నికలపై చర్చించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. 2019లోనే ఆయన రాజకీయాల్లోకి వచ్చారు. అయినా కూడా ప్రతి కార్యకర్త కష్టపడి గెలిపించారని గుర్తు చేశారు. రంజిత్ రెడ్డికి రాజకీయంగా పార్టీలో అత్యధిక ప్రాధాన్యత ఇచ్చామన్నారు. నియోజకవర్గంలో కూడా ఆయనకు స్వేచ్ఛ ఇచ్చామని తెలిపారు. రంజిత్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీకి ద్రోహం చేశారు. పార్టీ సీనియర్ నాయకురాలు కవిత తన సోదరి అని చెప్పుకునే రంజిత్ రెడ్డి.. ఆమెను అరెస్టు చేసిన రోజే నవ్వుకుంటూ కాంగ్రెస్ పార్టీలో చేరిన స్వార్థపరుడు అని ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ పార్టీ శ్రేణులే కాదు.. తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి ఒక్కరు కూడా రంజిత్ రెడ్డికి పార్టీ ఏం తక్కువ చేసిందని, పార్టీకి మోసం చేసి వెళ్ళాడు అని చర్చించుకుంటున్నారని కేటీఆర్ తెలిపారు. గతంలో ఎన్నికలకు ముందు అప్పటి మాజీ ఎంపీ విశ్వేశ్వర్ రెడ్డి కూడా పార్టీ కన్నా తానే ఎక్కువ అనుకొని ఇతర పార్టీలోకి వెలితే ఫలితం ఏమైందో అందరికీ తెలుసు. ఒక పార్టీ కన్నా తానే పెద్ద అనే అహంకారం ఉన్న వ్యక్తులు రాజకీయాల్లో గెలవరు. అదే నిజమైతే దేశంలో పార్టీలు ఉండవు. స్వతంత్ర అభ్యర్థులే గెలుస్తారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రంజిత్ రెడ్డి మనసులు కలిసినంత మాత్రాన? మిలాఖత్ అయినంత మాత్రనా.. కాంగ్రెస్ బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు క్షేత్రస్థాయిలో కలిసిపోతాయనుకోవడం వారి రాజకీయ అజ్ఞానానికి నిదర్శనం. ఎంపీ ఎలక్షన్లో కాంగ్రెస్ పార్టీలో తీవ్రమైన అయోమయం నెలకొని ఉంది. చేవెళ్లలో కాంగ్రెస్ పార్టీకి కనీసం అభ్యర్థి కూడా దొరకలేదు. సొంతంగా అభ్యర్థి లేని కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల, మల్కాజిగిరి, సికింద్రాబాద్ నియోజకవర్గాల్లో గెలవడం అసాధ్యం అని కేటీఆర్ పేర్కొన్నారు.చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గం ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మె ల్యేలతో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కీలక సమావేశం నిర్వహించారు. పార్లమెంట్ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూ హాలు, ప్రచారంలో ప్రస్తావించాల్సిన అంశాలపై రోజుకో నియోజ కవర్గం నేతలతో మాట్లాడుతున్నారు. ఈ క్రమంలోనే ఇవాళ చేవెళ్ల పార్లమెంట్ పరిధిలోని నేతలతో సమావేశమయ్యారు. గత ఎన్నికల్లో చేవెళ్ల నుంచి విజయం సాధించిన రంజిత్ రెడ్డి ఈ మధ్య కాలంలోనే కాంగ్రెస్‌లో చేరారు. దీనిపై కేటీఆర్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. పార్టీ వీడిపోతున్న వారిని, ముఖ్యంగా ఎంపీ రంజిత్ రెడ్డిపై కేటీఆర్ తీవ్రవ విమర్శలు చేశారు. పార్టీ సీనియర్ నాయకురాలు తన సోదరి అని చెప్పుకుని కవితపైన కేంద్ర ప్రభుత్వ సంస్థలు సోదాల పేరుతో దాడి చేసి అరెస్టు చేసిన రోజే.. రంజిత్ రెడ్డి నవ్వుకుంటు పార్టీకి ద్రోహం చేసి కాంగ్రెస్ లో చేరిన స్వార్థపరుడు. బిఆర్ఎస్ పార్టీ శ్రేణులే కాదు తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి ఒక్కరు కూడా రంజిత్ రెడ్డికి పార్టీ ఏం తక్కువ చేసిందని, పార్టీకి మోసం చేసి వెళ్ళారని చర్చించుకుంటున్నారని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రంజిత్ రెడ్డి మనుసులు కలిసినంత మాత్రాన మిలాఖత్ అయినంత మాత్రనా.. కాంగ్రెస్ బిఆర్ఎస్ శ్రేణులు క్షేత్రస్థాయిలో కలిసిపోతాయనుకోవడం వారి రాజకీయ అజ్ఞానానికి నిదర్శనం. ఎంపీ ఎలక్షన్‌లపై కాంగ్రెస్ పార్టీలో తీవ్రమైన అయోమయం నెలకొని ఉంది. చేవెళ్లలో కాంగ్రెస్ పార్టీకి కనీసం అభ్యర్థి కూడా దొరకలేదు. సొంతంగా అభ్యర్థి లేని కాంగ్రెస్ పార్టీ, చేవెళ్ల, మల్కాజిగిరి, సికింద్రాబాద్ నియోజకవర్గాల్లో గెలవడం అసాధ్యం. చేవెళ్ల నియోజకవర్గంలో 13న కెసిఆర్ బహిరంగ సభ ఉంటుంది. సామాజిక సమీకరణాల రీత్యా కాసాని జ్ఞానేశ్వర్ గెలుపు సులభం అవుతుంది. అని కేటీఆర్ విశ్వాసం వ్యక్తం చేశారు. కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజులతోపాటు బీసీల కోసం కొన్ని దశాబ్దాలుగా అండగా నిలబడిన వ్యక్తి అని అన్నారు. ఒకవైపు బీసీల కోసం పాటుపడుతూనే, మరోవైపు అన్ని సామాజిక వర్గాలను, మైనార్టీలను కలుపుకుపోయిన మంచి మనిషి, నాయకుడు కాసాని అంటు కితాబు ఇచ్చారు.

బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా హరిబాబు

మంథని(జనంసాక్షి): పెద్దపల్లి జిల్లా మంథని బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా బుధవారం కె.వి ఎల్ ఎన్ హరిబాబు పదవ సారి ఎన్నికై రికార్డు నెలకొల్పారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా హరిబాబు ఎన్నిక కావడం ఇది పదవసారి. అలాగే మంథని బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా ముస్కుల సహేందర్ రెడ్డి, ఉపాధ్యక్షుడిగా రఘోతంరెడ్డి సహాయ కార్యదర్శిగా విజయ్ కుమార్ కోశాధికారిగా అంజనేయులు, లైబ్రరీ కార్యదర్శిగా ఆర్ల నాగరాజు, సాంస్కృతిక కార్యదర్శిగా కటకం శ్రీనివాస్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

నవగ్రహా విగ్రహా ప్రతిష్ట మహోత్సవం

యైటింక్లయిన్ కాలనీ (జనంసాక్షి)

పట్టణములోని శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయంలో పంచలోహ ఉత్సవ విగ్రహా చరప్రతిష్ట, నవగ్రహా విగ్రహ ప్రతిష్ట, కుంభిషేకం ఘనంగా నిర్వహిం చారు. బుధవారం ఆలయ అర్చకులు సౌమిత్రి సుమంత్ కుమారాచార్యులచే అగ్నిప్రతిష్ట, మూలమంత్ర హోమం, నవగ్రహా హోమం నిర్వహించారు. సాయంత్రం 6గంటలకు నిత్య హోమం, ఫలపుష్ప ధాన్య శయ్యాధి వాసం నిర్వహించారు. ఆనంతరం భక్తులు తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

పట్టణ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తా..

ఆర్మూర్‌మార్చి 27(జనంసాక్షి): ఆర్మూర్ పట్టణ అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తాననిమున్సిపల్ చైర్మన్ వన్నెల్ దేవి లావణ్య శ్రీనివాస్ అన్నారు. ఆర్మూర్ మున్సిపల్ కార్యాలయంలో బుధవారం అధికారికంగా పదవి బాధ్యతలు చేపట్టారు.పురోహితుల సమక్షంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఛాంబర్ పై కూర్చున్నారు. ఉర్దూ అకాడమీ చైర్మన్ తహేర్ బీన్ అందన్, నియోజకవర్గ ఇంచార్జి వినయ్ రెడ్డి, కౌన్సిలర్లు నూతన మున్సిపల్ చైర్మన్ కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపల్ నూతన భవన నిర్మాణానికి నిధులు మంజూరు అయ్యేలా చూస్తామన్నారు.గతంలో నిలిచిపోయిన అభివృద్ధి పనులను పూర్తిచేసే విధంగా కృషి చేస్తానని చెప్పారు. నూతనంగా చైర్మన్ బాధ్యతలు చేపట్టిన మున్సిపల్ చైర్మన్ కి పలువురు శాలువా పూలమాలలతో ఘనంగా సత్కరించారు.

నిరుపేద యువతి పెండ్లికి సహాయం

రామగిరి, (జనంసాక్షి) : పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం లోంకకేసారం గ్రామానికి చెందిన నాంసాని లక్ష్మి - రాజయ్య దంపతులు గతంలో అనారోగ్యం తో మృతి చెందారు. నిరుపేద కుటుంబానికి చెందిన తల్లి తండ్రులు ఇద్దరు మృతి చెందగా వారి కూతురు సుస్మిత వివాహం ఈ నెల 28 న జరగనుందని తెలిసి మాజీ జడ్పిటిసి గంట వెంకటరమణ రెడ్డి యువతి ఆర్థిక పరిస్థితిని రామగిరి సేవ సమితి సభ్యుల దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించిన దాతలు నుండి 7,000 రూపాయలు, మాజీ వార్డ్ నెంబర్ ఒర్రే సరూప సదయ్య 10,000 రూపాయలు, 100కిలోల బియ్యం యువతికి అందజేసి అండగా నిలిచారు. సందర్భంగా దాతలకు కృతజ్ఞతలు ఆమె కృతజ్ఞతలు తెలియజేశారు. ఇంకా ఎవరైనా సహాయం చేయాలనుకునేవారు ఎవరైనా 9849655990 ఫోన్ పే చేసి సహాయం చేయాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ వేము కనకయ్య,ఒజ్జ ఓదెలు,మాజీ వార్డ్ సభ్యులు ఓర్రే స్వరూప సదయ్య,కొప్పుల సునీల్, పొట్యల అంజి రాజు మరియు కొయ్యడ పరుశురాం, మామిడి హరీష్,రంగు తిరుపతి తదితరులు పాల్గొన్నారు

పార్లమెంట్ ఎన్నికలను సజావుగా నిర్వహించాలి

మంథని ఆర్.డి.ఓ. హనుమా నాయక్

మంథని, (జనంసాక్షి): రానున్న పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ పై మంథని ఆర్డిఓ హనుమా నాయక్ బుధవారం రామగిరి లోని మంథని జే.ఎన్.టి.యు.హెచ్, యూనివర్సిటి కళాశాల లో గోదావరిఖని, ఎసిపి, రామగుండం, డి.ఎస్.పి కాటారం, నియోజకవర్గ స్థాయి ఎలక్షన్ టీంలు, సెక్టార్ అధికారులు, మాడల్ కోడ్ అధికారులు, తహసిల్దార్లు, వివిధ నోడల్ అధికారులు, సర్కిల్ ఇన్స్పెక్టర్లు, ఎస్.హెచ్.ఓ లతో మరియు రాజకీయ పార్టీలతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎలక్షన్ కమిషన్ ఇండియా ద్వారా లోక్ సభ ఎన్నికలు, 2024 షెడ్యుల్ జారీ చేయడం జరిగిందని, షెడ్యుల్ క్రమము తేది. 18.04.2024 నుండి 25.04.2024 వరకు రిటర్నింగ్ అధికారి, 02 -పెద్దపల్లి (ఎస్.సి.) పార్లమెంటరి నియోజకవర్గము, కలెక్టర్ కార్యాలయము, పెద్దపల్లి యందు నామినేషన్లు స్వీకరించబడునని తెలిపారు మరియు రాష్ట్రం అంతట తేది. 13.05.2024 నాడు లోక్ సభ ఎన్నికలకు సంబంధించిన పోలింగ్ తదుపరి తేది. 04.06.2024 నాడు కౌంటింగ్ నిర్వహించబడుతుందని తెలిపారు. ఈ సందర్భంగా, ఆర్.డి.ఓ మాట్లాడుతూ లోక్ సభ ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించడానికి, మంథని నియోజకవర్గం లో ఎలక్షన్ ఖర్చుల వివరాలను పర్యవేక్షించడానికి, జిల్లా ఎన్నికల అధికారి, పెద్దపల్లి ద్వారా, (3) ఫ్లైయింగ్ స్క్వాడ్ టీం లను, చెక్ పోస్టుల వద్ద 24 గంటలు పర్యవేక్షించే విధంగా (3) స్టాటిక్ సర్వీలన్స్ టీం లను, వీడియో వీవింగ్ టీం, వీడియో సర్వీలన్స్ టీం, ప్రతీ మండలానికి ఒక మాడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఆఫీసర్ ను మరియు పోలింగ్ స్టేషన్ ల యొక్క పర్యవేక్షనకై (37) సెక్టార్ ఆఫీసర్లను నియమించడం జరిగిందని తెలిపారు. లోక్ సభ ఎన్నికల నిర్వహణ లో బాగంగా, మంథని నియోజకవర్గంలో శాంతి భద్రతల విషయమై మరియు సరిహద్దులలో ఏర్పాటు చేసిన చెక్ పోస్టుల యందు షిఫ్ట్ ల వారిగా పోలీసు సిబ్బంది హాజరు మరియు తనిఖీ విషయమై ఎసిపి, గోదావరిఖని, ఎసిపి, రామగుండం, డి.ఎస్.పి కాటారం వారితో చర్చించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి దృష్ట్యా, సభలు, సమావేశాలు, ర్యాలీలకై రాజకీయ పార్టీలు ముందస్తుగా తమ ద్వారా అనుమతి తీసుకోవాలని, కనీసం (2) రోజుల ముందుగానే ఆన్లైన్ ద్వారా సువిధా పోర్టల్ లో దరఖాస్తు సమర్పించాలని కోరారు. లోక్ సభ ఎన్నికల నిర్వహణ లో బాగంగా, ప్రతీ తహసిల్దారు, సెక్టార్ ఆఫీసర్ తమ పరిధిలోని అన్ని పోలింగ్ స్టేషన్ లను తనిఖీ చేయాలని, ప్రతీ బి.ఎల్.ఓ ద్వారా ఓటరు లిస్టు లో అర్హులైన ప్రతీ పౌరుడు ఓటరుగా నమోదు అయ్యేలా చూడాలని, ప్రతీ బి.ఎల్.ఓ. ద్వారా అర్హులైన 85 ప్లస్ వయసు గల ఓటర్లకు, పి.డబ్లు.డి. ఓటర్లకు ఫారం ? 12 డి లను నిభందనల మేరకు అందజేయాలని తెలిపారు. తుది ఓటర్ల జాబితా క్రమము మంథని నియోజకవర్గములో మొత్తం ఓటర్లు (2,39,108) ఉండగా, ఇందులో మహిళలు :1,21,820, పురుషులు :1,17,271, ట్రాన్స్ జెండర్ : 17 మంది ఓటర్లు గా నమోదు అయినట్లు గా తెలిపారు.జిల్లా కలెక్టరు, పెద్దపల్లి ఆదేశాల క్రమము నియోజక వర్గములోని పోలింగ్ కేంద్రాలలో ఓటర్ల కొరకై ఎలక్షన్ కమిషన్ ద్వారా సూచించ బడిన అన్ని రకాల మౌలిక సదుపాయాలు ఉండే విధంగా, ప్రతీ తహసిల్దారు వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అంతేకాకుండా, మంథని నియోజకవర్గం లోని అన్నిపోలింగ్ కేంద్రాలకు బూత్ లెవెల్ ఏజెంట్లను ఒక్కొక్క బూత్ కు ఒక ఏజెంట్ ను పార్టీ నుండి నియమించాలని ఆయన ఆదేశించారు. ఈ సమావేశంలో ఎసిపి, గోదావరిఖని, ఎసిపి, రామగుండం, డి.ఎస్.పి కాటారం, నియోజక వర్గ స్థాయి ఎలక్షన్ టీంలు, సెక్టార్ అధికారులు, మాడల్ కోడ్ అధికారులు, తహసిల్దార్లు, వివిధ నోడల్ అధికారులు, నోడల్ ఆఫీసర్ మీడియా, సర్కిల్ ఇన్స్పెక్టర్లు, ఎస్.హెచ్.ఓ లు మరియు వివిధ రాజకీయ పార్టీల మరియు (10) మండలాలకు సంబంధించిన తాసిల్దార్లు, ఎలక్షన్ సిబ్బంది పాల్గొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
గురువారం
28 మార్చి 2024
తెలంగాణ

విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసిన జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్

తల్లాడ మార్చి 27 (జనం సాక్షి):
విద్యార్థుల నమోదు పెరిగేలా ప్రణాళికాబద్ధ కార్యాచరణ అమలుచేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. బుధవారం కలెక్టర్, తల్లాడ మండలంలోని గొల్లగూడెం, తెలగవరం, అంజనాపురం, మల్సూర్ తాండ గ్రామాల్లోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలు, మిట్టపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠాశాలలు సందర్శించారు. పాఠశాలల్లో ఏర్పాటుచేయనున్న పోలింగ్ కేంద్రాల్లో వసతుల కల్పన తనిఖీ పిమ్మట, పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో విద్యార్థుల నమోదు, ఉపాధ్యాయుల సంఖ్యను అడిగి తెలుసుకున్నారు. నమోదు తక్కువగా ఉండడంతో వచ్చే విద్యా సంవత్సరంలో నమోదులు పెరిగేలా చర్యలు చేపట్టాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నిష్ణాతులైన ఉపాధ్యాయులు, ఆంగ్ల మాధ్యమంలో బోధన, ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్, మధ్యాహ్న భోజనం అందిస్తున్నట్లు, ఈ దిశగా పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పించి, నమ్మకం పెంచాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మల్సూర్ తాండ లోని మండల పరిషత్ ప్రాథమికొన్నత పాఠశాలలో విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. పిల్లలతో ముచ్చటించి వారిని ఉత్తేజ పరిచారు. మంచిగా చదువుకొని ఉన్నతంగా ఎదగాలని తెలిపారు.కలెక్టర్ తనిఖీ సందర్భంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తల్లాడ మండల తహసీల్దార్ రవికుమార్, ఎంపిడివో చంద్రమౌళి, అధికారులు తదితరులు ఉన్నారు.

అరుదైన రికార్డు సృష్టించిన ఎంపీ నామ

- పార్లమెంట్ కు 88.3 శాతం హాజరు
- వివిధ సమస్యలపై 202 ప్రశ్నలు సంధించిన నామ

ఖమ్మం ఆర్సి, మార్చి 27 (జనంసాక్షి)
ఖమ్మం ఎంపీ, బీఆర్ఎస్ పార్టీ లోక్ సభా పక్ష నేత నామ నాగేశ్వరరావు అరుదైన రికార్డు నెలకొల్పారు. 17వ లోక్ సభకు తెలంగాణ నుంచి అత్యధిక రోజులు హాజరైన ఎంపీల్లో నామ నాగేశ్వరావు టాప్ లో ఉన్నారు. మొత్తం 273 రోజులకుగాను 241 రోజులు (శాతం 88.3) ఆయన సభకు హాజరై.. వివిధ సమస్యలపై 202 ప్రశ్నలు అడిగారు. నామా తర్వాత ఎక్కువ రోజులు హాజరైన వారిలో నిజామాబాద్ ఎంపీ అర్వింద్ ఉన్నారు. ఈయన 240 రోజులు హాజరై.. 78 ప్రశ్నలు మాత్రమే అడిగారు. తెలంగాణ నుంచి అత్యధికంగా ప్రశ్నలు అడిగిన బీఆర్ఎస్ లోక్ సభ సభ్యుల్లో చేవెళ్ల ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డి ఉన్నారు. ఆయన 194 రోజుల్లో 345 ప్రశ్నలు అడిగారు. తెలంగాణ ప్రాంత సమస్యలను ఖమ్మం జిల్లా ప్రజల ప్రజా ఆకాంక్షలను నెరవేర్చే దిశగా పార్లమెంటులో గళం ఎత్తి దక్షిణాది రాష్ట్రాల నుంచి పార్లమెంటులో 88.3 % శాతం హాజరై తెలంగాణ, ఖమ్మం ప్రజల హక్కుల కోసం నిత్యం పోరాడి నెరవేర్చిన నేత నామ నాగేశ్వరావుకు అభినందనలు వెల్లువెత్తు తున్నాయి. పార్టీలకు అతీతంగా ఆదరించి, మళ్లీ ఖమ్మం పార్లమెంట్ సభ్యుడిగా గెలిపించుకొని ఖమ్మం జిల్లా, తెలంగాణ ప్రయోజనాల కోసం మీ సేవలను పొందుతామని ప్రజలు అంటున్నారు. ఎంపీ పదవికి వన్నె తీసుకురావడమే కాదు తెలంగాణ రాష్ట్ర సాధన నాటి నుండి నేటి వరకు రాష్ట్రానికి, జిల్లాకు కేంద్రం నుండి రావాల్సిన ప్రాజెక్టులు, నిధులు కోసం పార్లమెంట్ లో రాష్ట్ర ప్రజల గొంతుకను వినిపించి ఉమ్మడి ఖమ్మం జిల్లా గౌరవాన్ని మరింతగా పెంచిన నాయకుడు నామ నాగేశ్వరరావు అని ప్రశంశలు అందుకుంటున్నారు. ఎన్నో సమస్యల పై ఎన్నో బిల్లుల పై పార్లమెంట్ లో జరిగిన చర్చల్లో పాల్గొని హిందీ, ఇంగ్లీష్ భాషల్లో అద్భుతంగా మాట్లాడిన నామను రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో మంచి మెజార్టీ తో గెలిపించి మళ్లీ పార్లమెంట్ కు పంపిస్తామని ధీమా వ్యక్తం చేస్తున్నారు.

వైద్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలి

కలెక్టర్ వి పి గౌతమ్

తల్లాడ మార్చి 27:(జనం సాక్షి)
పల్లె దవాఖానలో వైద్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. బుధవారం కలెక్టర్, తల్లాడ మండలం మిట్టపల్లి గ్రామంలోని పల్లె దవాఖాన ను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రజలకు అందుతున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. షుగర్, బి పి. వ్యాధిగ్రస్థులకు ప్రతి నెలా మందులు ఇవ్వాలన్నారు. వ్యాధినిరోధక టీకాలు ఎంతమంది పిల్లలకు ఇచ్చినది, ఇంకా ఎంత మందికి ఇవ్వాల్సింది అడిగి తెలుసుకున్నారు. వ్యాధినిరోధక టీకాలు ఇవ్వాల్సిన ప్రతి ఒక్క పిల్లవాడికి అందించాలన్నారు. పాము, కుక్క కాట్లకు మందులు అందుబాటులో ఉంచాలన్నారు. ఇడిడి చార్ట్ ప్రదర్శించాలన్నారు. గర్భిణులకు అవసరమైన పరీక్షలు సమయానుసారం చేయించాలని ఆయన తెలిపారు. పేద ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని కలెక్టర్ అన్నారు.కలెక్టర్ తనిఖీ సందర్భంగా తల్లాడ మండల తహసీల్దార్ రవికుమార్, ఎంపిడివో చంద్రమౌళి, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది తదితరులు ఉన్నారు.

సూర్యాపేటలో కదం తొక్కిన కలం వీరులు

- జర్నలిస్టుల జోలికి వస్తే సహించేది లేదు
- ఐఎంఏ చేసిన ప్రకటనపై జర్నలిస్టుల ఆగ్రహం
- నిరసనగా జిల్లా కేంద్రంలో బైక్ ర్యాలీ..
- జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లతకు వినతి పత్రం అందజేత

సూర్యాపేట ప్రతినిధి మార్చ్ 27 (జనంసాక్షి):సమాజంలో జర్నలిస్టుల పాత్ర చాలా కీలకమైందని, అలాంటి జర్నలిస్టులను అసభ్య పదజాలంతో దూషించడం తగదని పలు జర్నలిస్టు సంఘాల నాయకులు అన్నారు. జర్నలిస్టులను కించపరిచేలా ఐఎంఏ పేరుతో సోషల్ మీడియాలో ప్రెస్ నోట్ రిలీజ్ చేయడాన్ని నిరసిస్తూ సూర్యాపేట జర్నలిస్టులు యూనియన్లకు అతీతంగా ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని వాణిజ్య భవన్ సెంటర్ నుండి కలెక్టరేట్ వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించి కలెక్టరేట్ ఎదుట నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా పలువురు జర్నలిస్టులు మాట్లాడుతూ శుక్రవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు జిల్లా కేంద్రంలో ప్రైవేట్ హాస్పిటల్ లో తనిఖీలు నిర్వహించగా తమ బాధ్యతగా ఆయా పత్రికలు, టీవీ చానల్స్ వార్తను కవర్ చేశాయని, మరుసటి రోజు ఐఎంఏ పేరుతో సోషల్ మీడియాలో మీడియాను నల్ల గొర్రెలతో పోల్చడంతో పాటు బెదిరింపు ధోరణితో ప్రకటన వెలువరించడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. సమాజానికి ఫోర్త్ ఎస్టేట్ గా ఉన్న జర్నలిస్టులను, వారి వృత్తిని ఎద్దేవా చేస్తూ మాట్లాడటం సరికాదని హితవు పలికారు. కొందరు డాక్టర్లు ధనార్జనే ధ్యేయంగా పని చేస్తు న్నారని ఆరోపించారు.అలాంటి హాస్పిటల్స్ పై పరిశోధ నాత్మక వార్తలు రాస్తుంటే,రాసే వారిని నల్ల గొర్రెలతో పోల్చి భయభ్రాంతులకు గురి చేసే విధంగా ప్రవర్తించడం సిగ్గుచేటని,తక్షణమే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రానున్న రోజుల్లో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. కొందరు డాక్టర్లు కావాలనే జర్నలిస్టులను బెదిరించాలనే ధోరణితో, ఐఎంఏ పేరుతో ప్రకటనలు చేయడం దిక్కుమాలిన చర్యగా అభివర్ణించారు. కొందరు వైద్యులు ఆర్థికంగా బలోపేతం కావడం కోసం పేద ప్రజల నుండి నానా రకాలుగా ఫీజులు, టెస్టుల రూపంలో దండుకుంటు న్నారని అన్నారు. ఇలాంటి వార్తలను ప్రచురించిన వార్తా పత్రికలపై బెదిరింపు చర్యలకు పాల్పడుతున్న వారిపై జిల్లా కలెక్టర్, వైద్య శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా నడుపుతున్న హాస్పిటళ్లలో తనిఖీలు నిర్వహించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఐక్య కార్యాచరణ కమిటీ నాయకులు చలసాని శ్రీనివాస్ రావు, వజ్జె వీరయ్య యాదవ్, ఐతగాని రాంబాబు గౌడ్,డాక్టర్ బంటు కృష్ణ, నాయిని శ్రీనివాసరావు, కందుకూరి యాదగిరి, చల్లా చంద్ర శేఖర్, బుక్క రాంబాబు,గునగంటి సురేష్, యల్క సైదులు, ఊట్కూరి రవీందర్,రాపర్తి మహేష్,బందు శ్రీధర్,రూపా శ్రీనివాస్, సైదిరెడ్డి, ప్రవీణ్, శ్యామ్, రవి, మల్లిఖార్జున్, శిగ సురేష్ గౌడ్, ఫణి, నాగేందర్,యాకయ్య, సైదులు గౌడ్, మల్లేష్, రామకృష్ణ, అశోక్, సతీష్, ఉయ్యాల నరసయ్య, సుమన్, నరేష్, వెంకటేష్, చారి, రాంబాబు, శ్రవణ్, రమేష్, వెంకన్న, అజయ్,జహీర్, పాష, బాలు, ప్రభు, జర్నలిస్టుల ఐక్య కార్యచరణ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పార్లమెంట్ ఎన్నికల కోడ్ నేపథ్యంలో జిల్లాలో లైసెన్సు కలిగిన ఆయుదాలు వెంటనే డిపాజిట్ చేయాలి

యస్పి చందనా దీప్తి..

నల్లగొండ బ్యూరో, మార్చ్ 27 (జనంసాక్షి):
పార్లమెంట్ ఎన్నికల కోడ్ విడుదలైన నేపథ్యంలో నల్లగొండ జిల్లా పరిధిలోని మొత్తం 136 ఆయుదాలకు లైసెన్స్ లు కలిగి ఉన్నాయని వాటిని వెంటనే సమీప పోలీసు స్టేషన్‌లో లేదా జిల్లా పోలీసు కార్యాలయంలో డిపాజిట్ చేయాలని జిల్లా యస్పి ఆదేశాలు జారీచేశారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా ప్రజలు శాంతియుత వాతావరణంలో తమ ఓటు హక్కు వినియోగించుకొనుటకు, శాంతి భద్రతలకు భంగం వాటిల్లకుండా, ఎలాంటి హింసాత్మక ఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తుగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఆయుధాల చట్టం 1959 సెక్షన్ 21 ప్రకారం.. లైసెన్స్ ఆయుధాలు కలిగి ఉన్నవారు వెంటనే డిపాజిట్ చేయాలని, అలా చేయని వారిపై ఎన్నికల నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోబడుతాయని ఒక ప్రకటనలో తెలిపారు. డిపాజిట్ చేసిన ఆయుధాలను ఎన్నికల ప్రక్రియ ముగిసిన అనంతరం తీసుకోవచ్చని సూచించారు. ఈ విషయంలో జాతీయ బ్యాంకులు, ప్రభుత్వ రంగ సంస్థల్లో పనిచేసే భద్రతా సిబ్బంది, గార్డు డ్యూటీలో ఉన్నవారికి మినహాయింపు వర్తిస్తుందని తెలిపారు.

కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ సర్పంచులు

దేవరకొండ జనం సాక్షి మార్చి 27
దేవరకొండ మండలంలోని పడమటిపల్లి,పాతాలావత్ తండా గ్రామాల మాజీ సర్పంచులు టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు బుధవారం కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ కాంగ్రెస్ కండువా కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చిన 100 రోజుల పాలన సంక్షేమ పథకాలను చూసి పార్టీ మారినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి, ఎంపీపీ జాన్ యాదవ్, వివిధ సంఘాల నాయకులు పార్టీ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల్లో అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలి

కలెక్టర్ వి పి గౌతమ్

తల్లాడ, మార్చి 27(జనం సాక్షి)
పోలింగ్ కేంద్రాల్లో అన్ని మౌళిక వసతుల కల్పనపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. బుధవారం కలెక్టర్, తల్లాడ మండలంలోని గొల్లగూడెం, తెలగవరం, అంజనాపురం, మల్సూర్ తాండ గ్రామాల్లోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలు, మిట్టపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను సందర్శించి, పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పోలింగ్ కేంద్రాల్లో త్రాగునీరు, విద్యుత్, రన్నింగ్ వాటర్ తో టాయిలెట్ తదితర అన్ని మౌళిక సదుపాయాలు వుండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. కాంపౌండ్ వాల్ లేని పోలింగ్ కేంద్రాల పాఠశాలలకు కాంపౌండ్ వాల్/ ఫెన్సింగ్ వెంటనే ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఒకే లోకేషన్ లో ఒకటికి మించి ఎక్కువ పోలింగ్ కేంద్రాల ఏర్పాటు ఉన్నచోట, క్యూ రద్దీ, భద్రతా సమస్యలు తలెత్తకుండా వేర్వేరు బ్లాకులో పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. పోలింగ్ కేంద్రం లోపల ఫ్యాన్లు, లైట్లు వుండేలా, కేంద్రం వెలుపల వెలుతురు వుండేలా లైటింగ్ ఏర్పాట్లు చేయాలన్నారు. ఓటర్లకు, పోలింగ్ సిబ్బంది కి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలన్నారు.కలెక్టర్ తనిఖీ సందర్భంగా పీఆర్ ఎస్ఇ చంద్రమౌళి, మిషన్ భగీరథ ఇఇ పుష్పలత, విద్యాశాఖ ఇఇ నాగశేషు, తల్లాడ మండల తహసీల్దార్ రవికుమార్, ఎంపిడివో చంద్రమౌళి, ఇర్రిగేషన్ డిఇ శ్రీనివాసరావు, అధికారులు తదితరులు ఉన్నారు.

యసంగి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించేందుకు సిద్ధం

- కొనుగోలు కేంద్రాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలి
- రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్

నలగొండ మార్చ్ 27(జనంసాక్షి):
2023-24 యాసంగి దాన్యం కొనుగోలు కేంద్రాలలో అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలను కల్పించాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ ఆదేశించారు. ఈనెల 28 నుండి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు.2023- 24 యాసంగి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణపై బుధవారం ఆయన జిల్లా పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణంలోని ఉదయాదిత్య భవన్లో ఏర్పాటుచేసిన శిక్షణా కార్యక్రమానికి హాజరయ్యారు. ధాన్యం కొనుగోలులో గతంలో ఎదురైన సమస్యలు పునరావృతం కాకుండా పకడ్బందీగా ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇన్చార్జిలకు సూచించారు.ఎండలు ఎక్కువగా ఉన్నందున కొనుగోలు కేంద్రాల వద్ద త్రాగునీరు,నీడ వంటి మౌలిక సదుపాయాలను కల్పించాలని అన్నారు. ధాన్యం సగటు నాణ్యతా ప్రమాణాల ప్రకారం తేమ, తాలుశాతం సరిగా ఉండేలా చూసుకోవాలని, ఈ విషయం పై కొనుగోలు కేంద్రాల నిర్వహకులు రైతులకు అవగాహన కల్పించాలని కోరారు. రైతుల ద్వారానే ధాన్యాన్ని కొనుగోలు చేయాలని, మధ్య దళారుల ప్రమేయం ఉండరాదని, అంతర్ రాష్ట్ర సరిహద్దుల వద్ద చెక్ పోస్టులను ఏర్పాటు చేయడం జరిగిందని, అక్కడ నిరంతరం తనిఖీలు ఉంటాయని తెలిపారు. నిర్వాహకులు ఒకవేళ బయటి రాష్ట్రం నుండి వచ్చే ధాన్యాన్ని కొనుగోలు చేస్తే తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ధాన్యం కొనుగోలు సందర్భంలో ఏవైనా సమస్యలు వస్తే స్థానిక తహసిల్దార్ ,ఆర్డీవోలు పరిష్కరించడానికి అందుబాటులో ఉంటారని తెలిపారు.ప్రభుత్వం గ్రేడ్- ఏ ధాన్యానికి 2203/- రూపాయల మద్దతు ధరను, సాధారణ రకానికి 2183/- మద్దతు ధర చెల్లిస్తుందని, ఈ మద్దతు ధరల పట్టికలతో కొనుగోలు కేంద్రాల వద్ద బ్యానర్లు ఏర్పాటు చేసి రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు.లోక సభ ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల ను ప్రజా ప్రతినిధులు ఎవరు ప్రారంభించకూడదని అలాగే ప్రారంభంలో ప్రజా ప్రతినిధులెవరు పాల్గొనకూడదని స్పష్టం చేశారు. అలాగే ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ఎటువంటి రాజకీయపరమై ఫ్లెక్సీలు ఉండకూడదని, ఈ విషయంలో నిర్వాహకులు జాగ్రత్తగా ఉండాలని, లేనట్లయితే ఎన్నికల కోడ్ ఉల్లంఘన కింద క్రిమినల్ కేసులు నమోదు అవుతాయని హెచ్చరించారు.ధాన్యం కొనుగోలులో పౌరసరఫరాలు, డిఆర్డిఏ, వ్యవసాయ , జిల్లా కో-ఆపరేటివ్ , మార్కెటింగ్ , తూనికలు కొలతలు, ట్రాన్స్పోర్ట్ శాఖలు సమన్వయంతో పనిచేసి రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని చెప్పారు.ఈ శిక్షణా కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, సివిల్ సప్లై జిల్లా మేనేజర్ నాగేశ్వరరావు, డిఆర్డిఏ నాగిరెడ్డి,డి సి ఓ కరుణాకర్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రవణ్, జిల్లా తూనికలు కొలతలు అధికారి రామకృష్ణ,జిల్లా మార్కెటింగ్ అధికారి శ్రీకాంత్,జిల్లా ట్రాన్స్పోర్ట్ అధికారి తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాలలో మౌలిక వసతుల పరిశీలన

సూర్యాపేట కోదాడ నియోజకవర్గాలలో పీఎస్ లను ఆకస్మికంగా పరిశీలించిన జిల్లా కలెక్టర్ వెంకట్రావు

సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):
సూర్యాపేట, కోదాడ నియోజకవర్గం లోని పోలింగ్ కేంద్రాలను జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు. బుధవారం ఆకస్మికంగా పరిశీలించారు.సూర్యాపేట నియోజకవర్గంలోని చివ్వెంల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పీఎస్ నెంబర్ 202, 203ను పరిశీలించారు.మండల పరిధిలోని పీఎస్ నెంబర్ 47 వివరాలను ఎఎంఎఫ్, బిఎంఎఫ్ ల గురించి తహశీల్దార్ సిహెచ్.కృష్ణయ్యను అడిగి తెలుసుకున్నారు.పోలింగ్ కేంద్రాలు ఉన్న పాఠశాలలో పనులు జరిగిన తర్వాత కొన్ని చోట్ల కంకర, రాళ్లు అలాగే వదిలి వేస్తున్నారని ఇంజనీరింగ్ అధికారులు పరిశీలించి పని పూర్తయిన వెంటనే తొలగించాలని పేర్కొన్నారు.కోదాడ నియోజకవర్గంలోని మోతె మండలం నామవరం గ్రామంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ నందు పీఎస్ నెంబర్ 37, 38ని పరిశీలించారు.ప్రతి పోలింగ్ స్టేషన్ లో ర్యాంపు నిర్మాణం తప్పక ఉండాలని, కనీస వసతుల ఏర్పాట్లను తహాశీల్దార్లు పరిశీలించాలని అన్నారు. ఓటర్లకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మోతె తహశీల్దార్ కె.సంఘమిత్ర, ఎంపీడీవో సంతోష్ కుమార్, ఎంపీవోలు హరిసింగ్, గోపి, డిఈ పాండు, ఏఈలు మౌనిక, మణికంత, జనార్ధన్, ఆర్ఐ అజయ్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్‌బీఐ డెబిట్ కార్డు ఛార్జీల పెంపు

ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి

ముంబయి మార్చి 27 (జనం సాక్షి):

దేశీయ అతిపెద్ద ప్రభుత్వరంగ బ్యాంకు ఎస్‌బీఐ తమ డెబిట్‌కార్డు నిర్వహణ ఛార్జీలను సవరించింది. గరిష్ఠంగా రూ.75 (జీఎస్‌టీ అదనం) వరకు పెంచింది. కొత్త ఛార్జీలు ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి రానున్నాయి. ఎస్‌బీఐ వెబ్‌సైట్‌లోని వివరాల ప్రకారం ప్రస్తుతం క్లాసిక్, గ్లోబల్, కాంటాక్ట్‌లెస్ డెబిట్ కార్డులపై బ్యాంకు రూ.125 (జీఎస్‌టీ అదనం) వసూలు చేస్తోంది. ఏప్రిల్ నుంచి దీన్ని రూ.200 చేసింది. యువ, గోల్డ్, కాంబో కార్డులపై ఇప్పుడు రూ.175 ఛార్జీ ఉండగా.. దాన్ని కొత్త ఆర్థిక సంవత్సరం నుంచి రూ.250కు సవరించింది. అలాగే ప్లాటినం డెబిట్ కార్డు ఛార్జీని రూ.250 నుంచి రూ.325కు పెంచింది. ప్రైడ్, ప్రీమియం బిజినెస్ కార్డుపై రూ.350 వార్షిక నిర్వహణ ఛార్జీలను వసూలు చేస్తుండగా.. దాన్ని రూ.425కు సవరించింది. కొత్త ఛార్జీలన్నింటికీ జీఎస్‌టీ అదనం.

'ఎక్స్' ప్రీమియంలో కొత్త ఫీచర్..!

ఏఐ చాట్‌బాట్ 'గ్రోక్'కు యాక్సెస్

కాలిఫోర్నియా మార్చి 27 (జనం సాక్షి):

బిలియనీర్ ఎలాన్ మస్క్‌కు చెందిన సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో ప్రీమియం సబ్‌స్క్రైబర్లకు మరో కొత్త ఫీచర్ రానుంది. కృత్రిమ మేధ సంస్థ 'ఎక్స్‌ఏఐ' అభివృద్ధి చేసిన ఏఐ చాట్‌బాట్ గ్రోక్‌ను వచ్చేవారం నుంచి ప్రీమియం చందాదారులందరికీ అందించనున్నట్లు మస్క్ మంగళవారం వెల్లడించారు. ఇప్పటి వరకు ఇది కేవలం ప్రీమియం ప్లస్ సబ్‌స్క్రైబర్లకు మాత్రమే అందుబాటులో ఉంది. 'ఎక్స్'ను వాడుతున్న వారి సంఖ్య తగ్గిపోతున్నట్లు వార్తలు వస్తున్న తరుణంలో మస్క్ ఈ నిర్ణయం తీసుకోవడం ప్రాధాన్యం సంతరించుకుంది. మరోవైపు ఈ సామాజిక మాధ్యమానికి వాణిజ్య ప్రకటనల ద్వారా వచ్చే ఆదాయం సైతం పడిపోతున్నట్లు నివేదికలు వెల్లడిస్తున్నాయి. ఈ నేపథ్యంలో సబ్‌స్క్రైబర్ల ద్వారా వచ్చే ఆదాయంతో నష్టాన్ని పూడ్చుకునేందుకు మస్క్ ప్రయత్నాలు చేస్తున్నారు. అందులో భాగంగానే తాజాగా గ్రోక్‌ను ఎక్స్‌కు అనుసంధానిస్తున్నట్లు స్పష్టమవుతోంది. ఫిబ్రవరి నాటికి అమెరికాలో ఎక్స్‌ను వాడుతున్న వారి సంఖ్య వార్షిక ప్రాతిపదికన 18 శాతం తగ్గినట్లు ఇటీవల సెన్సర్ టవర్ విడుదల చేసిన నివేదిక వెల్లడించింది. ఈ సామాజిక మాధ్యమాన్ని మస్క్ కొనుగోలు తర్వాత యూజర్ల సంఖ్య 23 శాతం పడిపోయినట్లు తెలిపింది. మరోవైపు చాట్‌జీపీటీ సహా మార్కెట్‌లో ఉన్న ఇతర ఏఐ చాట్‌బాట్‌లకు పోటీగా గ్రోక్‌ను తీసుకొచ్చిన విషయం తెలిసిందే. ఎక్స్‌కు అనుసంధానించడం వల్ల ఈ చాట్‌బాట్‌కూ ఆదరణ పెరుగుతుందని మస్క్ భావిస్తున్నట్లు తెలుస్తోంది.

యాపిల్ వరల్డ్‌వైడ్ డెవలపర్స్ కాన్ఫరెన్స్ 2024 తేదీలు వచ్చేశాయ్..

ప్రముఖ టెక్ సంస్థ యాపిల్ కొత్త ఆవిష్కరణలు తీసుకురావడానికి సిద్ధమైంది. ఏటా ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే యాపిల్ వరల్డ్‌వైడ్ డెవలపర్స్ కాన్ఫరెన్స్ తేదీలను ప్రకటించింది. రానున్న ఏడాదిలో కంపెనీ తీసుకురానున్న కొత్త సాఫ్ట్‌వేర్ ఫీచర్లు, ఉత్పత్తుల గురించి యూజర్లకు పరిచయం చేస్తుంటుంది. ఈ ఏడాది కాన్ఫరెన్స్ 2024ను వర్చువల్ వేదికగా జూన్ 10 నుంచి జూన్14 వరకు నిర్వహించనున్నట్లు వెల్లడించింది. ప్రస్తుతం ఎక్కడ చూసినా ఏఐ హవా నడుస్తోంది. ఈ తరుణంలో యాపిల్ తీసుకురానున్న సాఫ్ట్‌వేర్ అప్‌డేట్‌లలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఫీచర్లను జోడించే అవకాశం ఉందని టెక్ వర్గాలు భావిస్తున్నాయి. క్లౌడ్ ఆధారిత జెన్‌ఏఐ ఫీచర్‌ను తీసుకొచ్చేందుకు గూగుల్, బైదూ.. వంటి ఏఐ సంస్థలతో భాగస్వామ్యం గురించి సమాచారం అందొచ్చని కొన్ని నివేదికలు తెలుపుతున్నాయి. ఐపాడ్ ఎయిర్, ఓఎల్‌ఈడీ ఐపాడ్ ప్రోలో కొత్త మోడల్స్‌ను లాంచ్ చేసే అవకాశం ఉందని టెక్ నిపుణులు అంచనా వేస్తున్నారు. యాపిల్ నిర్వహించనున్న కాన్ఫరెన్స్ ఆన్‌లైన్ అయినప్పటికీ మొదటి రోజు వ్యక్తిగతంగా వెళ్లి హాజరయ్యే అవకాశం ఉందని సంస్థ తెలిపింది. ఆసక్తి ఉన్న వాళ్లు యాపిల్ డెవలపర్ యాప్, కంపెనీ వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొంది. యాపిల్ స్విఫ్ట్ స్టూడెంట్ ఛాలెంజ్ విజేతలు కూడా దరఖాస్తు చేసుకోవచ్చని వెల్లడించింది.

28 నుంచి టి+0 సెటిల్‌మెంట్



తొలుత ఈ 25 షేర్లకే

దిల్లీ మార్చి 27 (జనం సాక్షి):

స్టాక్ ఎక్స్ఛేంజీల్లో షేర్లు అమ్మినా, కొనుగోలు చేసినా అదే రోజు సెటిల్‌మెంట్ చేసే ప్రక్రియను సెబీ వేగవంతం చేస్తోంది. గురువారం నుంచి ఐచ్ఛిక ప్రాతిపదికన టి+0 సెటిల్‌మెంట్ బీటా వర్షన్‌ను ఆవిష్కరించనుంది. ప్రయోగాత్మకంగా తొలుత కేవలం 25 షేర్లకు, పరిమిత బ్రోకర్లకు మాత్రమే దీన్ని వర్తింపజేయనుంది. ప్రస్తుతం మనం స్టాక్ మార్కెట్లో ఏదైనా షేర్లు కొనుగోలు చేస్తే టి+1 రోజున అంటే ట్రేడ్ చేసిన తదుపరి రోజున సెటిల్‌మెంట్ జరుగుతోంది. అయితే టి+0తో ట్రేడ్ జరిగిన రోజే సెటిల్‌మెంట్ పూర్తవుతుంది. దీని బీటా వర్షన్‌ను మూడు, ఆరు నెలల తర్వాత సమీక్షించనుంది. అన్ని సజావుగా జరిగితే విస్తృత స్థాయిలో టి+0 అమల్లోకి వస్తుంది.

25 షేర్లు ఇవే..

బజాజ్ ఆటో, వేదాంత, హిందాల్కో ఇండస్ట్రీస్, ఎస్‌బీఐ, బ్రెంట్, టాటా కమ్యూనికేషన్స్, నెస్లే ఇండియా, సిప్లా, ఎంఆర్ఎఫ్, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, బీపీసీఎల్, ఓఎన్‌జీసీ, ఎన్ఎండీసీ, అంబుజా సిమెంట్స్, ఇండియన్ హోటల్స్, ఎల్ఐసీ హౌసింగ్ ఫైనాన్స్, ఎల్‌టీఐమైండ్‌ట్రీ, పెట్రోనెట్ ఎల్ఎన్‌జీ, సంవర్ధన మదర్‌సన్ ఇంటర్నేషనల్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, దివీస్ లేబోరేటరీస్, బిర్లా సాఫ్ట్, కోఫోర్జ్, బ్యాంక్ ఆఫ్ బరోడా, అశోక్ లేల్యాండ్ టి+0 సెటిల్‌మెంట్ వల్ల బ్రోకర్ల సొంత నిధులను వాడాల్సిన అవసరం పెద్దగా ఉండకపోవచ్చు. తద్వారా మొత్తం మీద వ్యాపార వ్యయాలు తగ్గుతాయి. ప్రస్తుతం ఎవరైనా క్లయింటు షేర్లను విక్రయిస్తే.. తక్షణం అందుకు సంబంధించిన మొత్తం ట్రేడింగ్ ఖాతాలో పడిపోతోంది. ఆ మొత్తంతో షేర్ల కొనుగోళ్లు చేయడానికి వీలవుతుంది. సాయంత్రం 4:30 గంటలకల్లా బ్రోకర్లకు నిధులు జమవుతాయి. తక్షణ సెటిల్‌మెంట్ వల్ల మార్కెట్లో ద్రవ్యలభ్యత పెరుగుతుంది. అదే సమయంలో భారత స్టాక్ మార్కెట్ల సామర్థ్యం, పారదర్శకత మెరుగవుతుంది.

టి+5 నుంచి టి+0 దాకా

అప్పటి దాకా ఉన్న టి+5 సెటిల్‌మెంట్‌ను ఏప్రిల్ 2002లో టి+3కి సెబీ మార్చగలిగింది. ఆ తర్వాత సంవత్సరమే టి+2కు సవరించింది. 2021లో టి+1ను దశలవారీగా అమలు చేయడం ప్రారంభించింది. తుది దశను జనవరి 2023కు పూర్తి చేసింది. అక్టోబరు 1, 2023 నుంచి టి+1 సెటిల్‌మెంట్‌ను అన్ని స్క్రిప్‌లకు అమలు చేయనున్నట్లు సెబీ ప్రకటించింది. ప్రస్తుతం చాలా వరకు దేశాల్లో రెండు రోజుల్లో సెటిల్‌మెంట్ జరుగుతోంది. తక్షణ సెటిల్‌మెంట్ భారత్‌లో వస్తే.. చైనా తర్వాత ఆ ఘనత సాధించిన దేశం మనదే అవుతుంది.

లాభాల్లో స్టాక్ మార్కెట్ సూచీలు

నిఫ్టీ ఏ 22,066

ముంబయి మార్చి 27 (జనంసాక్షి):

దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు బుధవారం లాభాలతో ప్రారంభమయ్యాయి. ఆసియా మార్కెట్లలోని సానుకూల సంకేతాలు సూచీలకు దన్నుగా నిలుస్తున్నాయి. ఉదయం 9:23 గంటల సమయంలో సెన్సెక్స్ 180 పాయింట్లు లాభపడి 72,650 వద్ద ట్రేడవుతోంది. నిఫ్టీ 61 పాయింట్లు పెరిగి 22,066 దగ్గర కొనసాగుతోంది. డాలరుతో పోలిస్తే రూపాయి మారకం విలువ రూ.83.31 వద్ద ప్రారంభమైంది. సెన్సెక్స్-30 సూచీలో రిలయన్స్, బజాజ్ ఫైనాన్స్, టాటా మోటార్స్, బజాజ్ ఫిన్‌సర్వ్, యాక్సిస్ బ్యాంక్, ఎల్ అండ్ టీ, మారుతీ, ఎస్‌బీఐ, టెక్ మహీంద్రా, టాటా స్టీల్ షేర్లు లాభాల్లో ట్రేడవుతున్నాయి. నెస్లే ఇండియా, ఎం అండ్ ఎం, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, భారతీ ఎయిర్‌టెల్, సన్ ఫార్మా, ఐసీఐసీఐ బ్యాంక్ షేర్లు నష్టాల్లో కొనసాగుతున్నాయి. అమెరికా మార్కెట్లు మంగళవారం నష్టాలతో ముగిశాయి. నేడు ఆసియా- పసిఫిక్ ప్రధాన సూచీలు లాభాల్లో ట్రేడవుతున్నాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో బ్యారెల్ బ్రెంట్ చమురు ధర 85.51 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. 'విదేశీ సంస్థాగత మదుపర్లు' మంగళవారం నికరంగా రూ.10.13 కోట్ల విలువ చేసే షేర్లను కొనుగోలు చేశారు. 'దేశీయ సంస్థాగత మదుపర్లు' రూ.5,024.36 కోట్ల స్టాక్స్‌ను కొన్నారు.

అయిదేళ్లలో విప్రో జీఈ హెల్త్‌కేర్ రూ.8,000 కోట్ల పెట్టుబడులు

దిల్లీ మార్చి 27 (జనం సాక్షి):

విప్రో జీఈ హెల్త్‌కేర్ వచ్చే 5 ఏళ్లలో దేశంలో రూ.8,000 కోట్లకు పైగా పెట్టుబడులు పెట్టాలని నిర్ణయించింది. వైద్య పరికరాల స్థానిక తయారీని పెంచేందుకు, పరిశోధన-అభివృద్ధి (ఆర్ అండ్ డీ) కార్యకలాపాలపై ఈ పెట్టుబడులు పెట్టనున్నట్లు సంస్థ వెల్లడించింది. అంతర్జాతీయ వైద్య సాంకేతికత, ఫార్మాస్యూటికల్ డయాగ్నోస్టిక్స్, డిజిటల్ పరిష్కారాలు అందిస్తున్న దిగ్గజ సంస్థ ఇది. తాము దేశీయంగా తయారు చేసిన పెట్ సీటీ డిస్కవరీ ఐక్యూ స్కానర్‌ను 15 దేశాలకు ఎగుమతి చేసినట్లు సంస్థ వివరించింది. రెవల్యూషన్ ఆస్పైర్ సీటీ, రెవల్యూషన్ ఏసీటీ, ఎంఆర్ బ్రెస్ట్ కాయిల్స్‌ను ప్రపంచం కోసం భారత్‌లోనే తయారీ చేస్తున్నట్లు సంస్థ తెలిపింది. మెడ్‌టెక్ రంగంలో దేశీయ, అంతర్జాతీయ విపణులు వృద్ధి చెందుతున్నందున, సరఫరా వ్యవస్థను నిర్మిస్తున్నామని.. ఇందుకోసం వ్యూహాత్మక పెట్టుబడులు పెడుతున్నామని విప్రో జీఈ హెల్త్‌కేర్ ఛైర్మన్ అజీమ్ ప్రేమ్‌జీ వెల్లడించారు. విప్రో జీఈ హెల్త్‌కేర్ అనేది జీఈ ప్రెసిషన్ హెల్త్‌కేర్ ఎల్ఎల్‌సీ-యూఎస్ఏ, విప్రో ఎంటర్‌ప్రైజెస్ లిమిటెడ్‌ల సంయుక్త సంస్థ. 1990లో ఏర్పాటైంది. భారత్‌తో పాటు బంగ్లాదేశ్, శ్రీలంక, నేపాల్, మాల్దీవులు, భూటాన్‌లలో కార్యకలాపాలు నిర్వహిస్తోంది.

కేరళ సీఎం కుమార్తెపై మనీలాండరింగ్ కేసు

కొచ్చి మార్చి 27 (జనం సాక్షి):

కేరళ సీఎం పినరయి విజయన్ కుమార్తె వీణా విజయన్‌తో పాటు మరికొందరిపైనా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అక్రమ నగదు చలామణి చట్టం కింద కేసు నమోదు చేసింది. ఆమెకు చెందిన ఐటీ సంస్థకు ఓ ప్రైవేటు కంపెనీ అక్రమంగా చెల్లింపులు చేసిందనే ఆరోపణలతో కేసు నమోదు చేసినట్లు ఈడీ అధికారులు తెలిపారు. దీని విచారణకు సంబంధించి వీణాతో పాటు మరికొందరికి త్వరలో సమన్లు జారీ చేయనుంది. కొద్ది రోజుల క్రితం కేంద్ర కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలోని సీరియస్ ఫ్రాడ్ ఇన్వెస్టిగేషన్ కార్యాలయం దాఖలు చేసిన ఫిర్యాదును పరిగణనలోకి తీసుకుని వీణాతోపాటు ఆమె సంస్థ, మరికొందరిపై ఈడీ పీఎంఎల్ఏ కేసు నమోదు చేసింది. కొచ్చిన్ మినరల్స్ అండ్ రూటైల్ లిమిటెడ్ అనే సంస్థ వీణాకు చెందిన ఎక్సాలాజిక్ సొల్యూషన్స్ కంపెనీకి 2018-19 మధ్య అక్రమంగా రూ.1.72 కోట్లు చెల్లింపులు చేసినట్టు ఆదాయపన్ను శాఖ గుర్తించింది. కొచ్చిన్ మినరల్స్‌కు ఎక్సాలాజిక్ ఎలాంటి సర్వీస్‌ను అందించకుండానే ఈ చెల్లింపులు జరిగినట్లు ఐటీ శాఖ పేర్కొంది. దీంతో ఎక్సాలాజిక్‌పై ఎస్ఎఫ్ఐఓ విచారణ జరిపి అక్రమంగా చెల్లింపులు జరిగినట్లు వెల్లడించింది. మరోవైపు ఎస్ఎఫ్ఐఓ విచారణకు వ్యతిరేకంగా ఎక్సాలాజిక్ దాఖలు చేసిన పిటిషన్‌ను కర్ణాటక హైకోర్టు ఇప్పటికే కొట్టివేసింది.

జాతీయం అంతర్జాతీయం



'మీ వల్లే ఎన్నో ప్రాణాలు నిలిచాయి'

నౌకలోని భారత సిబ్బందికి బైడెన్ ప్రశంసలు

వాషింగ్టన్ మార్చి 27 (జనం సాక్షి):

నౌక ఢీకొనడంతో పటాప్‌స్కో నదిపై ఉన్న ఫ్రాన్సిస్ స్కాట్ కీ వంతెన కుప్పకూలిన సంగతి తెలిసిందే. ఈ ఘటనపై అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ స్పందించారు. సహాయక సిబ్బంది, నౌకలో ఉన్న భారత సిబ్బందిపై ప్రశంసలు కురిపించారు. 'షిప్ తమ నియంత్రణ కోల్పోయిందని గుర్తించిన సిబ్బంది తక్షణమే స్పందించి, మేరీలాండ్ ట్రాన్స్‌పోర్టేషన్ అథారిటీని అప్రమత్తం చేశారు. దాంతో స్థానిక అధికారులు వంతెనపై రాకపోకలను ఆపివేయగలిగారు. వారి అప్రమత్తత ఎన్నో ప్రాణాలను కాపాడింది' అని బైడెన్ వెల్లడించారు. ఘటనాస్థలిలో సహాయక చర్యల్లో పాల్గొన్న సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ అత్యవసర పరిస్థితిలో అన్ని వనరులను అందుబాటులో ఉంచామన్నారు. తమ ప్రభుత్వం వంతెన పునర్నిర్మాణ పనులు చేపట్టనున్నట్లు వెల్లడించారు. అమెరికాలోని బాల్టిమోర్‌లో ఈ భారీ ప్రమాదం జరిగింది. సింగపూర్ జెండాతో 'దాలీ' అనే నౌక బాల్టిమోర్ నుంచి శ్రీలంక రాజధాని కొలంబోకు వెళ్తుండగా ఈ ఘటన చోటుచేసుకుంది. ఈ నౌకను మెర్స్క్ షిప్పింగ్ కంపెనీ అద్దెకు తీసుకుంది. నౌకలోని మొత్తం 22 మంది సిబ్బంది భారతీయులేనని కంపెనీ వెల్లడించింది. వారెవరికీ గాయాలు కాలేదని తెలిపింది.

స్పందించిన భారత ఎంబసీ

ఈ ఘటనపై అమెరికాలోని భారత రాయబార కార్యాలయం ఎక్స్(ట్విటర్)లో స్పందించింది. ఈ దుర్ఘటన వల్ల ప్రభావితమైన భారతీయ పౌరుల సహాయార్థం ప్రత్యేక హాట్‌లైన్ ఏర్పాటు చేసినట్లు తెలిపింది.

256 ఏళ్ల బ్రిటిష్ మ్యూజియం చరిత్రకు మచ్చ

1,800 పురాతన వస్తువుల చోరీ!

లండన్ మార్చి 27 (జనం సాక్షి):

ప్రఖ్యాత బ్రిటిష్ మ్యూజియంలో దాదాపు 1,800 పురాతన వస్తువులు చోరీకి గురైనట్లు దాని నిర్వాహకులు కోర్టుకు వెల్లారు. సంరక్షణాధికారి పీటర్ హిగ్స్ వాటిని అపహరించి ఆన్‌లైన్‌లో విక్రయానికి ఉంచినట్లు ఆరోపించారు. అతణ్ని 2023 జులైలోనే విధుల్లో నుంచి తొలగించారు. దాదాపు దశాబ్దకాలం పాటు మ్యూజియంలోని రత్నాలు, బంగారు ఆభరణాలు సహా ఇతర వస్తువులను మాయం చేసి హిగ్స్ తనపై ఉంచిన విశ్వాసాన్ని వమ్ము చేసినట్లు దావాలో పేర్కొన్నారు. దీనిపై విచారణ జరిపిన హైకోర్టు న్యాయమూర్తి హీథర్ విలియమ్స్.. నాలుగు వారాల్లోగా తన దగ్గర ఉన్న వస్తువులను మ్యూజియానికి అప్పజెప్పాలని హిగ్స్‌ను ఆదేశించారు. 'ఈబే', 'పేపాల్' ఖాతాల్లోని లావాదేవీల వివరాలను బహిర్గతం చేయాలని తెలిపారు. ఇప్పటి వరకు 356 వస్తువులను రికవరీ చేసినట్లు మ్యూజియం అధికారులు కోర్టుకు వెల్లడించారు. అపహరణకు గురైనవన్నీ చారిత్రక, సాంస్కృతికంగా చాలా ప్రాధాన్యం ఉన్న వస్తువులని తెలిపారు. నకిలీ పత్రాలను సృష్టించి మ్యూజియం రికార్డులను తారుమారు చేయడం సహా తన పేరు మార్చుకొని హిగ్స్ వాటిని విక్రయించేందుకు ప్రయత్నించారని పేర్కొన్నారు. మ్యూజియంలోని గ్రీస్, రోమ్ విభాగాల్లో దాదాపు రెండు దశాబ్దాలు పనిచేసిన హిగ్స్ తనపై వచ్చిన ఆరోపణలను ఖండించారు. అనారోగ్యం కారణంగా మంగళవారం విచారణకు హాజరు కాలేకపోతున్నారని ఆయన తరపు న్యాయవాదులు కోర్టుకు తెలిపారు. అపహరణపై పోలీసులు కూడా దర్యాప్తు జరుపుతున్నారు. ఇప్పటి వరకు వారు హిగ్స్‌పై ఎలాంటి నేరాభియోగాలను మోపలేదు. చోరీ విషయం వెలుగులోకి వచ్చిన ఆగస్టులోనే మ్యూజియం డైరెక్టర్ హార్ట్‌విగ్ ఫిషర్ రాజీనామా చేశారు. ఈబేలో మ్యూజియం కలెక్షన్ విక్రయానికి ఉన్నట్లు ఓ చరిత్రకారుడు హెచ్చరించినప్పటికీ తాను ఎలాంటి చర్యలు తీసుకోలేకపోయానని క్షమాపణలు చెప్పారు. ఈ చోరీ ఉదంతం వల్ల 256 ఏళ్ల మ్యూజియం చరిత్రకు మచ్చ ఏర్పడిందని ఛైర్మన్ ఆఫ్ ట్రస్టీస్ జార్జ్ ఒస్బోర్న్ అన్నారు. సెంట్రల్ లండన్‌లోని బ్లూమ్స్‌బరీ జిల్లాలో ఉన్న ఈ మ్యూజియాన్ని 18వ శతాబ్దంలో ఏర్పాటు చేశారు. ఈజిప్టు మమ్మీలు, పురాతన గ్రీకు విగ్రహాల నుంచి 12వ శతాబ్దపు చైనీస్ కవిత్వంతో కూడిన శాసనాలు, కెనడాలో స్థానిక ప్రజలు తయారు చేసిన మాస్కుల వరకు వేలాది చారిత్రక వస్తువులు ఇక్కడ ఉన్నాయి. బ్రిటన్‌లోని అతిపెద్ద పర్యాటక ప్రదేశాల్లో ఇదొకటి. ఏటా దాదాపు 60 లక్షల మంది సందర్శిస్తారు.

పుడమిని తాకిన శక్తిమంతమైన సౌరతుఫాన్

వాషింగ్టన్ మార్చి 27 (జనం సాక్షి):

ఆరేళ్లలో ఎన్నడూ లేనంత శక్తిమంతమైన సౌర తుపాను తాజాగా భూమిని తాకింది. ఫలితంగా భూ అయస్కాంత క్షేత్రంలో తీవ్ర అవరోధాలు తలెత్తాయని అమెరికా వాతావరణ సంస్థ పేర్కొంది. ప్రస్తుతం ఈ సౌర తుపాను చుట్టూ ఉన్న పరిస్థితులు బలహీనపడుతున్నాయని, తుపాను మాత్రం ఒక మోస్తరు స్థాయిలో కొనసాగుతోందని తెలిపింది. ఈ సౌర జ్వాల వల్ల భూమిపై కొన్నిచోట్ల హై ఫ్రీక్వెన్సీ రేడియో కమ్యూనికేషన్లకు విఘాతం కలగొచ్చని చెప్పారు. సుదూరంలోని ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ టవర్లతో సంబంధాలను సాగించడానికి విమానాలు ఈ తరంగాలనే ఉపయోగిస్తుంటాయి. అయితే లోహ విహంగాల్లో చాలావరకూ ఉపగ్రహ ట్రాన్స్‌మిషన్ వ్యవస్థను ప్రత్యామ్నాయంగా ఉపయోగిస్తుంటాయి. ఈ సౌరతుపాను వల్ల శాటిలైట్ సేవల సంస్థలు తమ ఉపగ్రహాల గమనాన్ని నిశితంగా పరిశీలించడం కష్టం కావొచ్చు. పవర్ గ్రిడ్లకు ఇబ్బందులు కలగొచ్చు. ధ్రువ ప్రాంతాల్లో వర్ణరంజితమైన ఆరోరాలు కూడా ఏర్పడతాయని పరిశోధకులు వివరించారు. 11 ఏళ్లకోసారి సూర్యుడి అయస్కాంత తీరుతెన్నులు మారిపోతుంటాయి. ఈ కాలచక్రానికి అనుగుణంగా సౌర చర్యలు కూడా మార్పులకు లోనవుతుంటాయి. ప్రస్తుతం అవి గరిష్ఠ స్థాయిలో కొనసాగుతున్నాయి. ఈ దశను 'సోలార్ మ్యాగ్జిమం'గా పేర్కొంటారు. ఈ కాలంలో భూఅయస్కాంత తుపాన్లు ఉత్పన్నమవుతుంటాయి.

దిలీప్ ఘోష్‌కు భాజపా షోకాజ్ నోటీసులు

క్షమాపణలు చెప్పిన ఎంపీ

కోల్‌కతా మార్చి 27 (జనం సాక్షి):

పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీపై ఎంపీ దిలీప్ ఘోష్ చేసిన వివాదాస్పద వ్యాఖ్యపై వివరణ కోరుతూ భారతీయ జనతా పార్టీ ఆయనకు బుధవారం షోకాజ్ నోటీసులు జారీ చేసింది. గౌరవనీయులైన దిలీప్ ఘోష్ మీరు చేసిన వ్యాఖ్యలు అసభ్యకరమైనవి. ఇటువంటి అన్‌పార్లమెంటరీ విధానాలకు భాజపా విరుద్ధం. మీ వ్యాఖ్యలను పార్టీ ఖండిస్తోంది. వీలైనంత త్వరగా మీ ప్రవర్తనకు గల కారణాలను పార్టీకి వివరించాలి" అని భాజపా అధికారిక ఎక్స్ ఖాతాలో పేర్కొంది. దీనిపై స్పందించిన ఘోష్ తాను చేసిన వ్యాఖ్యలకు క్షమాపణలు కోరారు. నోటీసులకు లేఖ ద్వారా అధికారికంగా సమాధానం ఇస్తానని తెలిపారు. ప్రస్తుతం బర్దమాన్-దుర్గాపూర్ లోక్‌సభ స్థానం నుంచి పోటీ చేస్తున్న ఆయన ఇటీవల తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీపై చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదమయ్యాయి. దుర్గాపూర్‌లో దిలీప్‌ఘోష్ విలేకరులతో మాట్లాడుతూ "బంగ్లా నిజేర్ మేయే కే చాయ్ (బెంగాల్‌కు సొంత కూతురే కావాలి) అని మమత చేసిన నినాదాన్ని ఎగతాళి చేశారు. దీదీ గోవాకు వెళ్లినప్పుడు తాను గోవా కూతురినని చెబుతుంటారు. త్రిపురలో త్రిపుర కుమార్తెనంటుంటారు. మమత ఏ రాష్ట్రానికి వెళ్తే ఆ రాష్ట్ర కుమార్తెగా చెప్పుకుంటుంటారు. ముందు ఆమె తన తండ్రి ఎవరో స్పష్టం చేయాలి" అంటూ అసభ్య పదజాలాన్ని ఉపయోగించారు. ముఖ్యమంత్రి మమతా బెనర్జీ కుటుంబ నేపథ్యాన్ని కించపరుస్తూ ఘోష్ చేసిన వ్యాఖ్యలపై తృణమూల్ కాంగ్రెస్ ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేసింది. ఎన్నికల కోడ్ అమలులో ఉన్న సందర్భంలో ఓ ముఖ్యమంత్రి గౌరవానికి, మర్యాదకు భంగం కలిగించేలా మాట్లాడి భాజపా ఎంపీ కోడ్‌ను ఉల్లంఘించారని పేర్కొంది. వారి వ్యాఖ్యలు మహిళలపై ద్వేషం, అగౌరవభావం పెంచేలా ఉన్నాయని ఆవేదన వ్యక్తంచేసింది. వెంటనే ఆయన క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేసింది. ఇటువంటి భాజపా నాయకుల మనస్తత్వం నారీ శక్తిని అవమానపరుస్తుంది. బెంగాల్ మహిళలపై ఘోష్‌కు గౌరవం లేదు. గతంలోను ఆయన మా దుర్గపై కించపరిచే వ్యాఖ్యలు చేశారు. మమతా బెనర్జీ గురించి ఇలా మాట్లాడినందుకు అతడిని పోక్సో చట్టం కింద అరెస్టు చేయాలి అని టీఎంసీ ఎన్నికల కమిషన్‌ను కోరింది.

జనంసాక్షి
www.janamsakshi.org
గురువారం
28 మార్చి 2024
తెలంగాణ

ప్రభుత్వం చేతకానితనంతో సాగునీరు అందడం లేదు

- రైతు పక్షాన పెద్దపల్లిలో 36 గంటల నిరసన దీక్ష..
- ప్రభుత్వం వెంటనే రైతులకు పంట నష్ట పరిహారం అందించాలి
- మాజీ మంత్రి, పెద్దపల్లి బి ఆర్ ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్

పెద్దపల్లి,మార్చి 27(జనంసాక్షి) :
రాష్ట్ర ప్రభుత్వం చేతగాని తనంతో రైతాంగానికి సాగునీరు అందించలేక పోతున్నారని మాజీ మంత్రి, పెద్దపల్లి భారత రాష్ట్ర సమితి పార్టీ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ అన్నారు.బుధవారం పెద్దపల్లి జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జడ్పీ చైర్ పర్సన్ పుట్ట మధుకర్, మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి , పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ తో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ నియోజక వర్గంలోని పెద్దపల్లి మండలం చీకురాయి గ్రామంలోని భోజన్న పేట శివారులో ఎండిన వరి పొలాలను పరిశీలించారు. సమావేశంలో మాట్లాడుతూ సాగునీరు అందక ఏసంగి పంటలు ఎండిపోయిన రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడంలేదని అన్నారు నష్టపోయిన పంటలకు రైతులకు ఎకరాకు రూ.25 వేల పంట నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. రైతులను మోసగించిన కాంగ్రెస్ పార్టీ కి పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్తారన్నారు యాసంగి పంటలకు సాగునీళ్లు ఇవ్వడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో 50 టీఎంసీల నీళ్లు సముద్రంలో కలిశాయన్నారు. ఎన్నికలకు ముందు రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం మాయమాటలు చెప్పి మోసగిచ్చిందన్నారు. మాజీ సీఎం కేసీఆర్ పిలుపుమేరకు పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఈనెల 30 వ తేదీన ఉదయం 8 గంటల నుంచి 31 వ తేదీ సాయంత్రం 6 గంటల వరకు 36 గంటల రైతు నిరసన దీక్ష కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిపారు.. రైతు నిరసన దీక్ష లో జిల్లాలోని రామగుండం, మంథని, పెద్దపల్లి నియోజకవర్గంలోని అన్ని గ్రామాల నుంచి పెద్ద ఎత్తున రైతులు తరలి రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ చైర్మన్ రఘువీర్ సింగ్, మండల పార్టీ అధ్యక్షులు మార్కు లక్ష్మణ్, పెద్దపల్లి కౌన్సిలర్లు పూదరి చంద్రశేఖర్, శ్రీధర్, మాజీ సర్పంచ్ లు తీగల సదయ్య, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ఉప్పు రాజ్ కుమార్, బీఆర్ఎస్ నాయకులు గుజ్జుల రాజిరెడ్డి, సలెంద్ర రాములు, ధర్మపురి, బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలోని రౌడీషీటర్స్‌కు సీపీ శ్రీనివాస్ కౌన్సెలింగ్..

- రౌడీలా కాదు.. పిల్లలకు మంచి తండ్రిలా మారాలి..
- భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని మారండి..

గోదావరిఖని, మార్చి 27, (జనంసాక్షి):
పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి జిల్లాలో రౌడీ షీటర్స్ మార్పులో

భాగంగా 'మానవీయ కోణంలో రౌడీషీటర్స్ మార్పు' కోసం కౌన్సెలింగ్ నిర్వహించామని రామగుండం పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ తెలిపారు.గోదావరిఖని 1వ టౌన్ మోడల్ పోలీసుస్టేషన్‌లో బుధవారం కౌన్సెలింగ్ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పోలీసు కమిషనర్ శ్రీనివాస్ హాజరయ్యారు.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ నేరజీవితం వీడి ప్రస్తుత సమాజంతో మంచి జీవితం గడుపుతూ హుందాగా జీవించాలన్నారు.తొందరపాటులో నేరాలు చేసినా సరే..తప్పు చేయని వారి కుటుంబం కూడా ఎన్నో ఇబ్బందులు పడుతుందని తెలిపారు. రౌడీషీటర్స్ పిల్లల భవిష్యత్ దృష్టిలో పెట్టుకొని మార్పు తెచ్చుకోవాలని, రౌడీషీటర్ అనే పదం తమ బిడ్డల భవిష్యత్ కూడా నాశనం చేస్తుందని గుర్తు చేశారు. పిల్లలకు మంచి తల్లిదండ్రులుగా ఉండాలని, హీరోగా మిగిలి పోవాలని సీపీ తెలిపారు.నేర ప్రవృతిలో మార్పురాకపోతే చట్ట పరంగా చర్యలు కఠినంగా ఉంటాయని సీపీ హెచ్చరించారు. ప్రతి ఒక్కరి కదలికలు, చర్యలు తెలిసిపోతా యాన్నారు. పార్ల మెంట్ ఎన్నికల నేపథ్యంలోనే కాకుండా భవిష్యత్తులో ఎలాంటి నేరాలకు పాల్పడకుండా మంచి సత్ప్రవర్తంతో ఉండాలని, ఎలాంటి ప్రలోభాలకు గురై నేరాలకు పాల్పడకుండా ఉండాలని సూచించారు.అదేవిదంగా ఎవరైనా నేరాలకు పాల్పడినప్పుడు నేరాలు జరగకుండా నియంత్రణలో క్రైమ్ స్టాఫర్స్‌గా ఉండాలని తెలిపారు. భూకబ్జాలు, ప్రజలను భయపెట్టడం, ఆస్తుల ధ్వంసం వంటి చట్ట విరుద్ధ పనులకు పాల్పడే వారిపై ఉక్కు పాదం మోపుతామని హెచ్చరించారు. నేరప్రవృత్తిని మార్చు కోవడానికి ఒక అవకాశం ఇస్తున్నామని, ఒకవేళ మారకపోతే కఠినంగా వ్యవహరించాల్సి వస్తుందని హెచ్చరించారు.గత పది సంవత్సరాల నుండి ఎలాంటి నేరా లకు పాల్పడకుండా మంచి సత్ప్రవర్తన కలిగి ఉండి పూర్తిగా మారితే రౌడీషీట్ తొలగించేందుకు కూడా అవకాశం ఉందని సీపీ అన్నారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి డీసీపీ చేతన, గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్, పెద్దపల్లి ఏసీపీ గజ్జి కృష్ణ, గోదావరిఖని, పెద్దపల్లి సబ్ డివిజన్ సీఐలు, ఎస్ఐ లు పాల్గొన్నారు.

ఆక్రమణల తొలగింపు..

గోదావరిఖని, మార్చి 27, (జనంసాక్షి):
శ్రీనగర్‌కాలనీ, ప్రశాంత్‌నగర్‌లో రాజీవ్ రహదారి సర్వీస్ రోడ్డు నిర్మాణానికి ఆటంకంగా ఉన్న సైన్ బోర్డులు, హెూర్డింగ్‌లు, విద్యుత్ స్తంభాలకు వేలాడదీసిన బోర్డులను, ఆక్రమణలను రామగుండం నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో బుధవారం తొలగించారు.రామగుండం నగర పాలక సంస్థ కమీషనర్ సిహెచ్ శ్రీకాంత్, అసిస్టెంట్ సిటీ ప్లానర్ శ్రీనివాసరావు ఆక్రమణల తొలగింపు పనులు పర్యవేక్షించారు.

సుల్తానాబాద్ బిజెపి పట్టణ శక్తికేంద్రం,బూత్ అధ్యక్షుల సమావేశం..

- కూకట్ల నాగరాజు బిజెపి అధ్యక్షులు

సుల్తానాబాద్,మార్చి 27(జనంసాక్షి) :
భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్ పిలుపు మేరకు సుల్తానాబాద్ మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షులు కూకట్ల నాగరాజు అధ్యక్షతన జరిగిన పట్టణ శక్తికేంద్రం, బూత్ అధ్యక్షుల సమావేశం సుల్తానాబాద్ పట్టణంలోని సాయిరామ్ గార్డెన్ లో నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా అసెంబ్లీ ప్రభారి అరుముళ్ళ పోషం రావడం జరిగింది. ఈసందర్భంగా మాట్లాడుతూ పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థిగా గోమాస శ్రీనివాస్ టికెట్ ఇవ్వడం జరిగిందని శక్తి కేంద్రం,బూత్ కమిటీల అధ్యక్షులు వారి బూత్ లలో ప్రతి ఓటరుకు శ్రీ నరేంద్ర మోడీ పరిపాలనను, ప్రవేశ పెట్టిన పథకాలను ప్రజలకు వివరించి బిజెపి పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి గోమాస శ్రీనివాస్ ను భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని, 3వ సారి భారత ప్రధానిగా నరేంద్ర మోడీ ఉండాలని ప్రజలు కోరుకోవడం జరుగుతుందని.ఈసందర్భముగా కార్యకర్తలకు దిశనిర్దేశం చేయడం జరిగింది. సుల్తానాబాద్ పట్టణ శక్తికేంద్రం ఇంచర్జ్ లుగా గజఖింకర్ పవన్, ఏలవేణి తిరుపతి, పంతంగి శ్రీకాంత్ వల్స సాయి కిరణ్, బుర్ర సతీష్ గౌడ్ నియమించడం జరిగింది. ఈకార్యక్రమములో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శీలారపు పర్వతాలు, పెద్దపల్లి అసెంబ్లీ కన్వీనర్ దాడి సంతోష్, పార్లమెంట్ విస్తరక్ స్వామి, దళితమోర్చ కో కన్వీనర్ ఈర్ల శంకర్, జిల్లా మహిళా మోర్చ ఉపాధ్యక్షురాలు వనజా, పట్టణ మహిళా మోర్చ అధ్యక్షురాలు కూకట్ల చంద్రకళ, ఉపాధ్యక్షురాలు మాటూరి లత, కార్యదర్శులు పోచంపల్లి ఈశ్వర్, కందునూరి మనోహర్, ఏలవేని కుమార్, మేకల రమేష్, గెల్లు కుమార్, అమ్ముల కుమార్, తదితరులు పాల్గొన్నారు.

పోషకాహారం తీసుకుంటూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి

పెద్దపెల్లి,మార్చి 27(జనంసాక్షి) :
పోషకాహారం తీసుకుంటూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలనీ, అలాగే మహిళా చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని మహిళా సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ స్వప్న,ఎమ్ ఎల్ హెచ్ పి డా.అభినయ్ లు అన్నారు.బుధవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ఐటిఐ కళాశాల నందు బేటి బచావో బేటి పడవ కార్యక్రమంలో భాగంగా మహిళ సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన సదస్సు కార్యక్రమంలో మహిళా సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ స్వప్న,ఎమ్ ఎల్ హెచ్ పి డా.అభినయ్ లు పాల్గొని మాట్లాడుతూ, బేటీ బచావో, బేటీ పడవో కార్యక్రమంలో భాగంగా పిల్లల రక్షణ చట్టాలు, పొక్సో చట్టం, హెల్ప్ లైన్ నంబర్లు, సఖి కేంద్రం సేవలు,పోష్ చట్టం, పి.సి. -పి.ఎన్.డి చట్టం, ఇతరులతో ఎలా వ్యవహరించలి, గుడ్, బ్యాడ్ టచ్ ల గురించి విద్యార్థులకు వివరించారు.అనంతరం వైద్య శాఖ అధికారుల అడపిల్లలకు ఆరోగ్యం, వ్యక్తిగత పరిశుభ్రత, ఋతు క్రమం, పోషక విలువలను వివరిస్తూ, పిల్లల ఎదుగుదలలో వచ్చే శారీరక మార్పులు గురించి అవగాహన పెంచుకొని ఆందోళనలను తగ్గించుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమం లో ఐటిఐ. ప్రిన్సిపాల్ ఎ.నరసింహా చారి,టి.ఒ.దత్తాద్రి, డిపిహెచ్ఎన్ఓ డోరుకమ్మ, హెచ్.ఈ మధు సూదన్, ఎస్ఓ సాలమ్మ, కళాశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

సమ్మర్ క్యాంప్‌ల ద్వారా విద్యార్థులకు సరైన గైడేన్స్ అందించాలి

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- 100 గ్రామాల్లో 3 నుంచి 5వ తరగతి చదివే విద్యార్థులకు సమ్మర్ క్యాంప్ నిర్వహణ
- సమ్మర్ క్యాంప్ వాలంటీర్లకు నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

పెద్దపల్లి,మార్చి 27(జనంసాక్షి) :
సమ్మర్ క్యాంపుల ద్వారా విద్యార్థులకు సరైన గైడేన్స్ అందించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.బుధవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో సమ్మర్ క్యాంప్ వాలంటీర్లకు నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, రాబోయే వేసవి సెలవులలో జిల్లాలోని 100 గ్రామాలలో 3 నుంచి 5వ తరగతి చదివే విద్యార్థుల కోసం తెలంగాణ ఎడ్యుకేషన్ లీడర్ షిప్ కలెక్టివ్ ఆధ్వర్యంలో భారత్ దేఖో టీమ్ ద్వారా ప్రత్యేక సమ్మర్ క్యాంపులు ఏర్పాటు చేస్తున్నామని, ప్రతిరోజు ఉదయం 9 గంటల నుండి 11 వరకు సమ్మర్ క్యాంప్ ఉంటుందని అన్నారు.సమ్మర్ క్యాంప్ ను వినియోగించుకుని వాలంటీర్లు విద్యార్థులకు చదువుపట్ల ఆసక్తి కలిగే విధంగా గైడేన్స్ ఇవ్వాలని అన్నారు. సమ్మర్ క్యాంపులో అందుబాటులో ఉన్న సమ యాన్ని సద్వినియోగం చేసుకుంటూ పిల్లలపై మంచి ప్రభావం పడే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు. విద్యార్థులకు గొప్ప లక్ష్యాలను ఏర్పరచు కోవడం నేర్పాలని, సమ్మర్ క్యాంపు ఉల్లాస వంతంగా నిర్వహిస్తూ జీవితానికి అవసరమైన ముఖ్య పాఠాలను సైతం బోధించాలని కలెక్టర్ తెలిపారు. సమ్మర్ క్యాంప్ లో పాల్గొని విద్యార్థుల జీవితంలో మార్పు తీసుకు రావాలనే ఉద్దేశ్యంతో స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన వాలంటీర్లకు కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు. సమ్మర్ క్యాంపులో విద్యార్థులకు క్రీడలు, నీతి కథలు చెప్పడం, చదువు ప్రాముఖ్యత వివరించడం, విలువలు, మోరల్స్ బోధించాలని కలెక్టర్ తెలిపారు.ప్రస్తుతం వాలంటీర్లు చేస్తున్న బాధ్యత చాలా గొప్పదని, సమ్మర్ క్యాంపుల ద్వారా విద్యార్థులకు మంచి అంశాలను నేర్పాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు సమ్మర్ క్యాంపులో రిజిస్టర్ చేసుకునే విధంగా ప్రభుత్వ ప్రధానోపాధ్యాయులు సమన్వయం చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. 63 మంది వాలంటీర్లకు సమ్మర్ క్యాంప్ నిర్వహణ పట్ల శిక్షణ అందించామని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల అకాడమిక్ అధికారి డాక్టర్ పీఎం షేక్, భారత్ దేఖో టీమ్ సభ్యులు, ఎం.ఈ.ఓలు, టీచర్ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

రెసిడెంట్ టీచర్స్ అసోసియేషన్ కార్యవర్గం ఎన్నిక

పెద్దపల్లి,మార్చి 27(జనంసాక్షి) :
ఉపాధ్యాయుల శ్రేయస్సు, విద్యా, సామాజికపరమైన అంశాలపై నిరంతరం కృషి చేయుట, ఉపాధ్యా యులలో ఐక్యతను పెంపొందించు టలో భాగంగా పెద్దపల్లి రెసిడెన్స్ టీచర్స్ అసోసియేషన్ ఏర్పడిందని పలువురు ఉపాధ్యాయ నాయకులు అన్నారు. బుధవారం పెద్దపల్లి రెసిడెన్స్ టీచర్స్ అసోసియేషన్ కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. ఎన్నికల అధికారి, జిల్లా సీనియర్ ప్రధానోపాధ్యాయుడు హనుమంతు నూతన జిల్లా కార్యవర్గాన్ని ప్రకటించారు. అహ్వక్షుడిగా సాదుల వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులుగా కేతిపెల్లి మహేందర్ రెడ్డి, టి.రామస్వామి, ప్రధాన కార్యదర్శిగా వేగోళం సత్యనారాయణ, ఆర్థిక కార్యదర్శిగా కర్రె ప్రవీణ్, మీడియా కన్వీనరుగా ఎలుగం కనకయ్య, కార్యవర్గ సభ్యులుగా కేతిపెల్లి కిషన్ రెడ్డి, కర్రె రాజు, సంది సంపత్ రెడ్డి, మునగంటి ఫణిందర్, మెతుకు తిరుపతి, ముఖ్య సలహాదారుగా చాట్ల ఆగయ్య ఎన్నికయ్యారు.

నేతకాని సామాజిక వర్గానికి కాంగ్రెస్ నేత క్షమాపణలు చెప్పాలి

పెద్దపల్లి,మార్చి 27(జనంసాక్షి): :
నేతకాని సామాజిక వర్గంపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కాంగ్రెస్ నాయకుడు గుమ్మడి కుమ్మరస్వామి వెంటనే బహిరంగ క్షమాపణలు చెప్పాలని పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గొల్లే రాజ్ కుమార్ డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం జరిగిన సమావేశంలో రాజ్ కుమార్ మాట్లాడుతూ, నేతకాని జాతికి నీతి, జాతి లేదంటూ తమ ఆత్మ గౌరవాన్ని దెబ్బ తీసే విధంగా కాంగ్రెస్ నాయకుడు మాట్లాడటం పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ జాతి సామాజిక ఉద్యమాలలో, పోరాటాలలో ఉందని, నేతకానికి స్వతహాగా సంస్కృతి, సంప్రదాయం ఉందని, అది తెలియని కుమారస్వామి పిచ్చిపిచ్చిగా మాట్లాడటం అతని అవివేకానికి నిదర్శనమని దుయ్యబట్టారు. రాబోయే ఎన్నికల్లో పెద్దపల్లి పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణకు ఒక్క ఓటు కూడా వేయవద్దని ప్రజలకు పిలుపునిచ్చారు. వంశీని ఘోరంగా ఓడిస్తామని స్పష్టం చేశారు. వివేక్ వెంకటస్వామి రాసిచ్చిన స్క్రిప్టునే కుమారస్వామి చదివి వినిపించాడని ఆరోపించారు. వివేక్ కుటుంబం ఎన్నో ఏళ్లుగా నేతకాని ఓట్లు దండుకొని, రాజకీయ దోపిడీ చేశారని అన్నారు. ఈ ప్రాంతంలో నేతకాని సామాజిక వర్గం అధికంగా ఉన్నారని వారికి సముచిత స్థానం ఇస్తామని చెప్పి కాంగ్రెస్ పార్టీకి ఎన్నో ఏళ్లుగా సేవలందించిన గోమాస శ్రీనివాస్ కి టికెట్ ఇవ్వకుండా పారాషూట్ గా వచ్చినటువంటి వివేక్ వెంకట్ స్వామి కి చెన్నూరు ఎమ్మెల్యేగా టికెట్ ఇచ్చి, ఇప్పుడు అతని కుమారుడు గడ్డం వంశీకృష్ణ కి ఎంపీగా టికెట్ ఇవ్వడం సిగ్గుచేటని రాజ్ కుమార్ విమర్శించారు. ఈ సమావేశంలో గ్రామ అధ్యక్షులు పైడి సత్యనారాయణ, రాష్ట్ర కార్యదర్శి మంచినీళ్ల లింగయ్య, ముడి మడుగుల రాజేశం, మంచినీళ్ల బాబునాథ్, మంచినీళ్ల తిరుపతి, జాడి పోచయ్య, తాటుకూరి మధుకర్, జాడి ప్రవళిక, మంచినీళ్ళ అనిల్, మంచినీళ్ల శివలింగయ్య, మంచినీళ్ల లక్ష్మయ్య, మంచినీళ్ల రాజయ్య, మంచినీళ్ల తిరుపతి. చంద్రశేఖర్, మద్రాస్ సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఢిల్లీ కార్యాలయానికి తరలిన మాదిగశక్తి నేతలు

పెద్దపల్లి,మార్చి 27(జనంసాక్షి) :
పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి విషయంలో కాంగ్రెస్ పార్టీ పునరాలోచన చేయాలని, మాదిగకే పార్లమెంట్ టిక్కెట్టు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ బుధవారం ఢిల్లీ కార్యాలయాని మాదిగశక్తి నేతలు తరలివెళ్ళారు. ఈ సందర్భంగా మాదిగ శక్తి వ్యవస్థాపకుడు బొంకూరి సురేందర్ సన్ని మాట్లాడుతూ, మాదిగ దండోరా, మాదిగ జేఏసీ, మాదిగశక్తి ఆధ్వర్యంలో జిల్లా నుండి రెండువందల మంది నాయకులు, మహిళలు తరలివెళ్ళినట్లు తెలిపారు. రాష్ట్రంలో 80లక్షల జనాభా కలిగిన మాదిగలను కాంగ్రెస్ పార్టీ విస్మరిస్తూ కేవలం ఓకే కుటుంబానికి చెందిన వారికి రాజకీయంగా అవకాశాలు ఇవ్వడమంటే యావత్తు మాదిగల ఆత్మగౌరవాన్ని దెబ్బ తీయడమేనని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నో సంవత్సరాలుగా మాదిగలు కాంగ్రెస్ పార్టీకి అండగా ఉంటూ వచ్చారని, అలాంటి మాదిగలను నేడు రేవంత్ రెడ్డి విస్మరిస్తున్నారని తాడో పేడో తేల్చుకోవడానికి ఢిల్లీకి బయలుదేరామని ఏఐసిసి కార్యాలయం ముందు మాయొక్క గొంతును వినిపిస్తామని తప్ప కుండా అభ్యర్థిని మార్చే వరకు మాపోరాటం ఆగదని బొంకూరి సురేందర్ సన్ని స్పష్టం చేశారు.

అట్టహాసంగా గాయత్రి డిగ్రీ & పి.జి.కళాశాల వీడ్కోలు మహోత్సవం

- విద్యార్థుల నృత్యాలు ఆటపాటలతో ఉల్లాసంగా గడిపారు
- పెద్దపల్లి జిల్లాలో పేరుగాంచిన గాయత్రి విద్యాసంస్థలు

పెద్దపల్లి,మార్చి 27(జనంసాక్షి) :
పెద్దపల్లి పట్టణంలోని బందంపల్లి స్వరూప గార్డెన్ లో బుధవారం పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి డిగ్రీ అండ్ పి జి కళాశాల వీడ్కోలు మహోత్సవం ఘనంగా నిర్వహించారు.గాయత్రి విద్యా సంస్థల ఛైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ మరియు కరస్పాండెంట్ రజనీ శ్రీనివాస్ లు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం అల్లెంకి శ్రీనివాస్

మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులు కేవలం ప్రభుత్వ ఉద్యోగాల పైనే దృష్టి పెట్టకుండా, ప్రైవేట్ రంగంలో కూడా అపారమైన అవకాశాలు ఉన్నాయి అన్నారు. ఈ పోటీని తట్టుకోవాలంటే విద్యార్థులు నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాల్సిన అవశ్యకత ఉందన్నారు. అందరూ ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకొని, దాన్ని సాకారం చేసుకునే దిశగా అడుగులు వేస్తే విజయం తప్పక వరిస్తుంది అన్నారు. డిగ్రీ విద్య పూర్తి చేసుకోబోతున్న విద్యార్థులకు దిశా నిర్దేశం చేస్తూ వారు భవిష్యత్ లో ఉన్నత శిఖరాలు చేరుకొని, మన విద్యాసంస్థకు, తల్లిదండ్రులకు గొప్ప పేరు తేవాలని ఆకాంక్షించారు. అనంతరం ఇటీవల మరెడుగొండ గ్రామంలో నిర్వహించిన ఎన్ ఎస్ ఎస్ స్పెషల్ క్యాంప్ లో పాల్గొన్న 50 మంది వాలంటీర్లకు, శాతవాహన యూనివర్సిటీ నిర్వహించిన వికల్ప, ప్రేరణ మరియు ఆరోహణ -2024 కార్యక్రమాల్లో పాల్గొని ప్రతిభ కనబరిచిన 53 మంది విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక అందరినీ ఉత్తేజితులను చేశాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జె. రవీందర్, అధ్యాపక బృందం, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

పార్లమెంట్ ఎన్నికలను విజయవంతంగా నిర్వహించాలి..

- మంథని ఆర్‌డీఓ హనుమానాయక్..

రామగిరి, మార్చి 27, (జనంసాక్షి):
పార్లమెంట్ ఎన్నికలను విజయవంతంగా నిర్వహించాలని మంథని ఆర్‌డీఓ హనుమానాయక్ తెలిపారు.రానున్న పార్లమెంట్ ఎన్నికల నిర్వహణపై మంథని ఆర్డిఓ హనుమానాయక్ బుధవారం రామగిరిలోని జే.ఎన్.టి.యు.హెచ్,యూనివర్సిటి కళాశాల,మంథనిలో సమావేశం ఏర్పాటు చేశారు.సమావేశానికి గోదావరిఖని ఎసిపి, కాటారం డిఎస్‌పి, నియోజకవర్గ స్థాయి ఎలక్షన్ టీంలు, సెక్టార్ అధికారులు, మాడల్ కోడ్ అధికారులు, తహసిల్దార్లు, వివిధ నోడల్ అధికారులు, సర్కిల్ ఇన్స్పెక్టర్లు, ఎస్.హెచ్.ఓలు, రాజకీయ పార్టీలు నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలక్షన్ కమీషన్ ఇండియా ద్వారా లోక్ సభ ఎన్నికలు, 2024 షెడ్యుల్ జారీ చేయడం జరిగిందని, షెడ్యుల్ క్రమము తేది. 18.04.2024 నుండి 25.04.2024 వరకు రిటర్నింగ్ అధికారి, 02-పెద్దపల్లి (ఎస్.సి.) పార్లమెంటరి నియోజకవర్గము కలెక్టర్ కార్యాలయము, పెద్దపల్లి యందు నామినేషన్లు స్వీకరించబడునని తెలిపారు మరియు రాష్ట్రం అంతట తేది. 13.05.2024 నాడు లోక్ సభ ఎన్నికలకు సంబంధించిన పోలింగ్ తదుపరి తేది. 04.06.2024 నాడు కౌంటింగ్ నిర్వహించబడుతుందని తెలిపారు.ఈ సందర్భంగా, ఆర్.డి.ఓ మాట్లాడుతూ లోక్ సభ ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించడానికి, మంథని నియోజకవర్గం లో ఎలక్షన్ ఖర్చుల వివరాలను పర్యవేక్షించడానికి, జిల్లా ఎన్నికల అధికారి, పెద్దపల్లి ద్వారా, (3) ఫ్లైయింగ్ స్క్వాడ్ టీం లను, చెక్ పోస్టుల వద్ద 24 గంటలు పర్యవేక్షించే విధంగా (3) స్టాటిక్ సర్వీలన్స్ టీం లను, వీడియో వీవింగ్ టీం, వీడియో సర్విలన్స్ టీం, ప్రతీ మండలానికి ఒక మాడల్ కోడ్ అఫ్ కండక్ట్ ఆఫీసర్ ను మరియు పోలింగ్ స్టేషన్ ల యొక్క పర్యవేక్షనకై (37) సెక్టార్ ఆఫీసర్లను నియమించడం జరిగిందని తెలిపారు. లోక్ సభ ఎన్నికల నిర్వహణ లో బాగంగా, మంథని నియోజకవర్గంలో శాంతి భద్రతల విషయమై సరిహద్దులలో ఏర్పాటు చేసిన చెక్ పోస్టుల యందు షిఫ్ట్ ల వారిగా పోలీసు సిబ్బంది హాజరు మరియు తనిఖీ విషయమై ఎసిపి, గోదావరిఖని, ఎసిపి, రామగుండం, డి.ఎస్.పి కాటారం వారితో చర్చించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి దృష్ట్యా, సభలు, సమావేశాలు, ర్యాలీలకై రాజకీయ పార్టీలు ముందస్తుగా తమ ద్వారా అనుమతి తీసుకోవాలని, కనీసం (2) రోజుల ముందుగానే ఆన్లైన్ ద్వారా సువిధా పోర్టల్ లో దరఖాస్తు సమర్పించాలని కోరారు.లోక్ సభ ఎన్నికల నిర్వహణలో బాగంగా, ప్రతీ

తహసిల్దారు, సెక్టార్ ఆఫీసర్ తమ పరిధిలోని అన్ని పోలింగ్ స్టేషన్ లను తనిఖీ చేయాలని మరియు ప్రతీ బి.ఎల్.ఓ ద్వారా ఓటరు లిస్టు లో అర్హులైన ప్రతీ పౌరుడు ఓటరుగా నమోదు అయ్యేలా చూడాలని, ప్రతీ బి.ఎల్.ఓ. ద్వారా అర్హులైన 85o వయసు గల ఓటర్లకు, పి.డబ్లు.డి. ఓటర్లకు ఫారం-12డిలను నిభందనల మేరకు అందజేయాలని ఆదేశించారు.తేది. 08.02.2024

ఉప్పల్‌లో సరికొత్త చరిత్ర సృష్టించిన హైదరాబాద్..

ఐపీఎల్‌లోనే రికార్డు స్కోరు నమోదు..

సన్ రైజర్స్ హైదరాబాద్ జట్టు సరికొత్త చరిత్ర సృష్టించింది. ఉప్పల్ వేదికగా ముంబై ఇండియన్స్ తో జరుగుతోన్న మ్యాచ్ లో హైదరాబాద్ బ్యాటర్లు విధ్వంసం సృష్టించారు. ముంబై బౌలర్లను చితక బాదుతూ ఫోర్లు, సిక్సర్ల వర్షం కురిపించారు. ఏకంగా ముగ్గురు బ్యాటర్లు మెరుపు అర్ధ సెంచరీలు చేయడంతో ఐపీఎల్ చరిత్రలోనే అత్యధిక స్కోరు నమోదు చేసింది.సన్ రైజర్స్ హైదరాబాద్ జట్టు సరికొత్త చరిత్ర సృష్టించింది. ఉప్పల్ వేదికగా ముంబై ఇండియన్స్ తో జరుగుతోన్న మ్యాచ్ లో హైదరాబాద్ బ్యాటర్లు విధ్వంసం సృష్టించారు. ముంబై బౌలర్లను చితక బాదుతూ ఫోర్లు, సిక్సర్ల వర్షం కురిపించారు. ఏకంగా ముగ్గురు బ్యాటర్లు మెరుపు అర్ధ సెంచరీలు చేయడంతో ఐపీఎల్ చరిత్రలోనే అత్యధిక స్కోరు నమోదు చేసింది. నిర్ణీత 20 ఓవర్లలో3 వికెట్ల నష్టానికి 277 పరుగులు చేసి ఐపీఎల్ రికార్డులన్నీ బద్దలు కొట్టింది.

మురళీ కార్తీక్ పై ఆర్సీబీ ఆగ్రహం

ఇండియన్ ప్రీమియర్ లీగ్ 6వ మ్యాచ్ సందర్భంగా ప్రముఖ కామెంటేటర్ మురళీ కార్తీక్ చేసిన వ్యాఖ్యలు వివాదానికి కారణమయ్యాయి. ఆర్సీబీకి చెందిన ఓ ఆటగాడిని చెత్తతో పోల్చడంపై ఆ జట్టు అభిమానులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్తీక్ వ్యాఖ్యలకు రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు కూడా గట్టిగానే కౌంటర్ ఇచ్చింది. వివరాల్లోకి వెళితే..ఇండియన్ ప్రీమియర్ లీగ్ ఆరో మ్యాచ్ లో %=జదీ% బోణీ కొట్టింది. పంజాబ్ కింగ్స్‌తో జరిగిన ఈ మ్యాచ్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు 4 వికెట్ల తేడాతో విజయం సాధించింది. అయితే ఈ మ్యాచ్‌లో వ్యాఖ్యాతగా ఉన్న టీమిండియా మాజీ క్రికెటర్ మురళీ కార్తీక్ చేసిన వ్యాఖ్య ఇప్పుడు వివాదానికి కారణమైంది. ఈ మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్ టాస్ గెలిచి ముందుగా బ్యాటింగ్ చేసినా పవర్‌ప్లేలో సరిగా ఆడలేకపోయింది. ముఖ్యంగా లెఫ్ట్ ఆర్మ్ పేసర్ యశ్ దయాల్ కకట్టుదిట్టంగా బంతులేశాడు. అతను తొలి రెండు ఓవర్లలో కేవలం 4 పరుగులు మాత్రమే ఇచ్చాడు. ఈ సమయంలో కామెంటేటర్ గా ఉన్న మురళీ కార్తీక్ నోరు జారాడు. 'ఒకరు వదిలేసిన చెత్త.. మరొకరికి విలువైన ఖజానా".. అంటూ యశ్ దయాల్ ను ఉద్దేశించి అభ్యంతరకర వ్యాఖ్యలు చేశాడు. ఐపీఎల్ 2023 సీజన్ లో యష్ దయాల్ బౌలింగ్ లో కేకేఆర్ బ్యాటర్ రింకూ సింగ్ ఒకే ఓవర్‌లో 5 సిక్సర్లు కొట్టాడు. ఇప్పుడు దీనిని పరోక్షంగా గుర్తు చేస్తూ యశ్ ను వెక్కిరించాడు మురళీ కార్తీక్. ఈ ప్రకటన తర్వాత పలువురు సోషల్ మీడియాలో మురళీ కార్తీక్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. వ్యాఖ్యాత హోదాలో ఇలాంటి చిన్నపిల్లాడి ప్రకటనలు చేయడం అభ్యంతరకరం కాదా అని కొందరు ప్రశ్నించారు. ఇక ఆర్సీబీ కూడా 'అవును.. మాకు అతనొక విలువైన ఖజానా' అంటూ యశ్ దయాలన్ ను ప్రశంసిస్తూనే మురళీ? కార్తిక్ కు దిమ్మతిరిగే రిప్లై ఇచ్చింది. అయితే ఇంత జరుగుతున్నా ఈ వ్యవహారంపై ఇప్పటి వరకు కార్తీక్ ఎలాంటి విచారం వ్యక్తం చేయకపోవడం ఆశ్చర్యం కలిగిస్తోంది. తొలి రెండు మ్యాచ్‌ల్లో ఓటమి, గెలుపు రుచి చూసిన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు శుక్రవారం మూడో మ్యాచ్ ఆడనుంది. బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో జరిగే ఈ మ్యాచ్‌లో కోల్‌కతా నైట్‌రైడర్స్‌తో ఆర్‌సీబీ తలపడనుంది.

గిల్‌కు 12 లక్షల జరిమానా

గుజరాత్ టైటాన్స్ 63 పరుగుల తేడాతో చెన్నై సూపర్ కింగ్స్ చేతిలో ఓడిపోయింది. ఈ ఓటమి తర్వాత గుజరాత్ జట్టు కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌కు జరిమానా పడింది. తద్వారా ఐపీఎల్ 2024లో జరిమానాకు గురైన తొలి కెప్టెన్‌గా, ఆటగాడిగా శుభ్‌మన్ గిల్ నిలిచాడు. మార్చి 26న చెన్నైలోని %హీూ% చిదంబరం స్టేడియంలో చెన్నై సూపర్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో స్లో ఓవర్‌రేట్‌కు గానూ గుజరాత్ టైటాన్స్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌కు జరిమానా విధించారు. మినిమమ్ ఓవర్ రేట్ కింద %ఖూ% ప్రవర్తనా నియమావళి ప్రకారం అతనికి జరిమానా పడింది. ఈ లెక్క ప్రకారం శుభమాన్ గిల్ మొత్తం రూ.12 లక్షల జరిమానా చెల్లించాలి. ఐపీఎల్ నిబంధనల ప్రకారం ప్రతి జట్టు 20 ఓవర్లను 1 గంట 30 నిమిషాల్లో పూర్తి చేయాలి. ఎక్కువ సమయం తీసుకుంటే, ఒక ఫీల్డర్ బౌండరీ లైన్ నుంచి తొలగిస్తారు. అదే తప్పును 2వ సారి పునరావృతం చేస్తే కెప్టెన్ కు రూ.24 లక్షలు. జరిమానా విధిస్తారు. అలాగే ప్లేయింగ్ %శ×%లోని 10 మంది ఆటగాళ్లపై 6 లక్షలు లేదా మ్యాచ్ ఫీజులో 25 శాతం కోత విధిస్తారు. మూడోసారి ఇదే తప్పు పునరావృతమైతే జట్టు కెప్టెన్‌కు 30 లక్షల జరిమానా, అలాగే ఒక మ్యాచ్ నిషేధం విధిస్తారు. దీంతో పాటు ప్లేయింగ్ శ×లోని 10 మంది ఆటగాళ్లపై 12 లక్షలు లేదా వారి మ్యాచ్ ఫీజులో 50 శాతం కోత విధిస్తారు. ఇప్పుడు కెప్టెన్‌గా తన 2వ మ్యాచ్‌లో స్లో ఓవర్ రేట్ కారణంగా శుభ్‌మాన్ గిల్ జరిమానా ఎదుర్కొన్నాడు. కాబట్టి అతను తదుపరి మ్యాచ్‌లో జాగ్రత్తగా వ్యవహరించాల్సి ఉంది. అలా కాకుండా మరో రెండు సార్లు ఈ పొరపాటు పునరావృతమైతే గిల్‌పై ఒక్క మ్యాచ్ నిషేధం పడే ప్రమాదం ఉంది.

పాకిస్థాన్ హెడ్ కోచ్‌గా ల్యూక్ రోంచి

పాకిస్తాన్ క్రికెట్ జట్లులో భారీ మార్పులు చేర్పులు చేస్తున్నారు. మళ్లీ బాబర్ అజాంను మళ్లీ టీ20 కెప్టెన్ గా ప్రకటించారు. ఇంతకుముందు.. బాబర్ కెప్టెన్సీ బాధ్యతల నుంచి తప్పుకున్న సంగతి తెలిసిందే. అయితే ఆ తర్వాత.. షాహిన్ ఆఫ్రిదికి బాధ్యతలు అప్పగించారు. తన కెప్టెన్సీలో అనుకున్నంత విజయాలను సాధించకపోవడంతో బాబర్ కే పగ్గాలు అప్పజెప్పింది. ఇదిలా ఉంటే.. జట్టు హెడ్ కోచ్ కోసం పాకిస్తాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ) ఎంతో ఎదురుచూస్తుంది. ఇంతకుముందు కోచ్ పదవుల్లో ఉన్న మిక్కీ ఆర్థర్, గ్రాంట్ బ్రాడ్‌బర్న్, ఆండ్రూ పుతిక్‌లను లాహోర్‌లోని నేషనల్ క్రికెట్ అకాడమీ (ఎన్‌సీఏ) కి ట్రాన్స్‌ఫర్ చేసింది పీసీబీ. దాంతో ప్రధాన కోచ్ పోస్టు ఖాళీగా ఉంది.అందుకోసం ఆస్ట్రేలియా ఆల్‌రౌండర్ షేన్ వాట్సన్‌ను కోచ్ పదవి కోసం సంప్రదించింది పీసీబీ. కానీ.. తనకు ఉన్న కామెంటరీ, కోచింగ్ కమిట్‌మెంట్ల కారణంగా వాట్సన్ సుముఖత చూపలేదు. అతని కంటే ముందు మైక్ హెస్సన్, డారెన్ సామీలను కూడా హెడ్ కోసం సంప్రదించింది. అయితే, వారు కూడా ఒప్పుకోకపోవడంతో ఇప్పుడు న్యూజిలాండ్ మాజీ ఆటగాడిని ఒప్పించే పనిలో ఉన్నారు.న్యూజిలాండ్ మాజీ ఆటగాడు ల్యూక్ రోంచిని పాకిస్తాన్ హెడ్ కోచ్ గా ఒప్పించేందుకు పీసీబీ ప్రయత్నాలు చేస్తుంది. అతను పాకిస్తాన్ హెడ్ కోచ్ గా ఎంపికయ్యే అవకాశాలు ఉన్నాయని అక్కడి మీడియాలో వార్తలొస్తున్నాయి. అందుకోసం.. పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ) ఇప్పటికే అతడితో సంప్రదింపులు జరుపుతున్నట్లు తెలుస్తోంది. రోంచి ప్రస్తుతం కివీస్ సీనియర్ జట్టుకు బ్యాటింగ్ కోచ్‌గా ఉన్నాడు. ఇతను.. న్యూజిలాండ్, ఆస్ట్రేలియా రెండు జట్లకు ప్రాతినిధ్యం వహించాడు. తన క్రికెట్ కెరీర్‌లో న్యూజిలాండ్ తరపున 4 టెస్టులు, 85 వన్డేలు, 33 టీ20లు ఆడాడు. అలాగే లీగ్ క్రికెట్‌లో భాగంగా పలు దేశాల టోర్నీలలో ఆడాడు.

బజ్ బాల్ అని తెలియక ముందే పంత్ పరిచయం చేసాడు

ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ టిమ్ పైన్ సంచలన వ్యాఖ్యలు..!

భారత వికెట్ కీపర్ బ్యాటర్ రిషభ్ పంత్ పైన ఆస్ట్రేలియా మాజీ టెస్ట్ కెప్టెన్ 'టిమ్ పైన్' సంచలన వ్యాఖ్యలు చేసాడు. బజ్ బాల్ అంటే ఇంగ్లాండ్ సృష్టించింది కాదు అని బజ్ బాల్ అని తెలియక ముందే ఇండియన్ బెటర్ 'రిషబ్ పంత్' పరిచయం చేసాడు అని పైన్ వ్యాఖ్యానించాడు . ఇప్పటి వరకు 129 మ్యాచ్‌లు ఆడిన పంత్.. 4123 పరుగులు సాధించాడు. వీటిలో అతడు వికెట్ కీపర్‌గా వ్యవహరిస్తూ.. 3651 రన్స్ (109 మ్యాచ్‌లు) నమోదు చేశాడు. ఇందులో ఆరు శతకాలతో పాటు 15 అర్ధశతకాలు న్నాయి. అగ్రస్థానంలో మాత్రం భారీ మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ ఉన్నాడు. తన కెరీర్‌లో మొత్తం 535 మ్యాచ్‌లు ఆడిన ధోని.. ఓవరాల్‌గా 17092 పరుగులు సాధించాడు. వీటిలో 15 సెంచరీలు, 108 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. దీని తరువాత 2022 డిసెంబర్ మాసంలో రిషబ్ పంత్ ఘోర రోడ్డు ప్రమాదంకు గురైన విషయం తెలిసిందే. కారు యాక్సిడెంట్‌లో బ్రతికి బయటపడిన పంత్.. మోకాలికి సర్జరీ చేయించుకున్నాడు. అనంతరం ఎన్‌సీఏలో పునరావాసం పొందాడు. ఎన్‌సీఏ వైద్య బృందం సమక్షంలో కఠినమైన వ్యాయామాలు చేసి ఫిట్‌నెస్ సాధించాడు. ఎన్‌సీఏలో బ్యాటింగ్, వికెట్ కీపింగ్ ప్రాక్టీస్ చేస్తు. పంత్ ఫిట్‌నెస్ సాధించిడు.. ప్రస్తుతం పంత్ ఐపీఎల్ 2024లో ఢిల్లీ క్యాపిట్లస్ జట్టు ని లీడ్ చేస్తూ రీఎంట్రీ ఇచ్చాడు. ఈ ఏడాది నవంబర్ 22 నుంచి ఇండియా- ఆస్ట్రేలియా మధ్య జరిగే ఐదు టెస్టు మ్యాచ్?ల బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ సిరీస్ జరుగనుంది. ప్రారంభం కానుంది. ఈ మేరకు క్రికెట్ ఆస్ట్రేలియా(%జూ%) బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ 2024-25కు సంబంధించిన షెడ్యూల్ ఈరోజు విడుదల చేసింది. ఈ సిరీస్ కి ముందు పంత్ పూర్తి ఫిట్నెస్ తో జట్టు లోకి రావాలి అని ఫాన్స్ ఆశిస్తున్నారు.

కోహ్లీ కాళ్లు మొక్కిన అభిమాని.. తాట తీసిన సిబ్బంది

విరాట్ కోహ్లీ అంటే చాలా మంది అభిమానులకు ఎంతో ఇష్టం.. కోహ్లీ ఆట చూసేందు కోసం ఎక్కడినుంచైనా వచ్చే వీరాభిమానులు ఉన్నారు. అంతేకాకుండా.. స్టేడియంలో అతని కోసం ఫ్యాన్స్ టీషర్ట్ లు ధరించడం కానీ, అతన్ని స్టైల్ ను ఫాలోవ్వడం చూస్తుంటాం. కొందరైతే చేతులు, మెడ, శరీరం మీద టాటూలు వేసుకున్న పిచ్చి ఫ్యాన్స్ కూడా ఉన్నారు. అలాంటిది.. ఓ వీరాభిమాని కోహ్లీని కలవాలని ఏకంగా, క్రీజులో ఉన్న కోహ్లీ వద్దకు పరుగెత్తుకుంటూ వెళ్లి కాళ్లు మొక్కాడు.. అంతేకాకుండా కోహ్లీని కౌగిలించుకున్నాడు. అసలు విషయానికొస్తే.. ఈ నెల 25న చిన్నస్వామి స్టేడియం వేదికగా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు-పంజాబ్ కింగ్స్ మధ్య జరిగిన మ్యాచ్‌లో ఓ అభిమాని సెక్యూరిటీ సిబ్బంది కళ్లుగప్పి మైదానంలోకి ప్రవేశించాడు. విరాట్ కోహ్లీ బ్యాటింగ్ చేస్తుండగా.. సెక్యూరిటీ కళ్లు గప్పి పరిగెత్తుకు వచ్చిన కోహ్లీ కాళ్లు మొక్కడంతో పాటు కౌగిలించుకున్నాడు. వెంటనే గమనించిన సెక్యూరిటీ సిబ్బంది.. అతడిని మైదానం నుంచి బయటకు తీసుకెళ్లారు.అంతటితో ఆ యువకుడిని వదిలిపెట్టకుండా.. సెక్యూరిటీ సిబ్బంది చితకబాదారు. కాగా.. స్టేడియం బయట అభిమానిపై సిబ్బంది కొట్టిన వీడియో బయటకు రావడంతో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. అయితే.. ఈ ఘటనపై కొందరు నెటిజన్లు తమదైన శైలిలో స్పందిస్తున్నారు. కొందరు సెక్యూరిటీ సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేస్తుంటే.. మరికొందరు వారి పని వారు చేసారంటూ కితాబిస్తున్నారు. ఏదేమైనప్పటికీ.. అభిమానం ఉంటే చూస్తూ ఊరుకోవాలి కానీ, మరీ ఇలా తెగించకూడదు.

పాకిస్థాన్ కెప్టెన్‌గా బాబర్ ఆజం రీఎంట్రీ

మరోసారి పాకిస్తాన్ జట్టు పగ్గాలని తిరిగి బాబర్ ఆజంకు అప్పచెప్పిన పాకిస్థాన్ క్రికెట్ బోర్డు. వన్డే వరల్డ్‌కప్-2023లో ఘోర ప్రదర్శనకు బాధ్యత వహిస్తూ బాబర్ ఆజం అన్ని ఫార్మాట్లలో కెప్టెన్సీకి గుడ్‌బై చెప్పాడు. ఈ క్రమంలో అప్పటి పీసీబీ ప్రెసిడెంట్ జకా అష్రఫ్.. పాక్ టెస్టు కెప్టెన్‌గా షాన్ మసూద్, టీ20 కెప్టెన్‌గా షాహీన్ అఫ్రిదికి బాధ్యతలు అప్పగించాడు.అయితే, కెప్టెన్సీలో మార్పులు చోటు చేసుకున్నాక పాకిస్తాన్ టీమ్ పరిస్థితి మరింత దారుణంగా మారింది. కొత్త కెప్టెన్‌లతో ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ పర్యటనలకు వెళ్లిన పాక్.. అక్కడ ఘోర ప్రదర్శన కనబరిచింది. మసూద్ నాయకత్వంలో పాక్.. ఆస్ట్రేలియా చేతిలో 3 టెస్టులు వైట్‌వాష్ కాగా, అఫ్రిది కెప్టెన్సీలో న్యూజిలాండ్‌తో జరిగిన ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌ను 4-1 తేడాతో చేజార్చుకుంది. ఈ పేలవమైన ప్రదర్శనతో పాకిస్థాన్ క్రికెట్ బోర్డు పై విమర్శలు వెల్లువెత్తాయి. ఇక జనవరి నెలలో జకా అష్రఫ్ పీసీబీ అధ్యక్ష బాధ్యతల నుంచి తప్పుకొవడంతో అష్రఫ్ స్థానాన్ని మొహ్సిన్ నఖ్వీ భర్తీ చేశాడు.దీంతో పాక్ క్రికెట్‌ను తిరిగి గాడిలో పెట్టేందుకు, ఇక రానున్న టీ20 వరల్డ్ కప్ ద్రుష్టి లో పెట్టుకుని పాకిస్థాన్ క్రికెట్ బోర్డు జట్టు సారథ్య బాధ్యతలను మళ్లీ బాబర్ ఆజంకే అప్పగించారు. త్వరలో పాకిస్థాన్ జట్టు స్వదేశంలో న్యూజిలాండ్ తో ఐదు టీ20 మ్యాచ్‌ల సిరీస్ ఆడబోతుంది. ఈ సిరీస్ నుంచే తిరిగి పాకిస్తాన్ జట్టుకు కెప్టెన్ గా బాబర్ బాధ్యతలు చేపట్టబోతున్నాడు. సీనియర్ బౌలర్ మహ్మద్ షమీ లేకపోవడం గుజరాత్ టైటాన్స్ జట్టుకు పెద్ద లోటని ఆ జట్టు పేసర్ మోహిత్ శర్మ అన్నాడు. జట్టులో షమీ ప్లేస్‌ను భర్తీ చేయడం చాలా కష్టమన్నాడు. గాయాలను నియంత్రించడం చాలా కష్టమని, వాటన్నింటినీ దాటుకొని ముందుకు సాగాల్సిన అవసరం ఉందని పేర్కొన్నాడు. యువ ఆటగాళ్లు స్పెన్సర్ జాన్సన్, ఒమర్జాయ్ నుంచి ఇప్పుడే అద్భుతమైన ఫలితాలను ఆశించడం సరైంది కాదని మోహిత్ చెప్పాడు. ఇటీవల చీలమండ గాయానికి శస్త్రచికిత్స చేయించుకున్న షమీ ప్రస్తుతం కోలుకుంటున్నాడు. గాయం కారణంగా అతడు ఐపీఎల్ 2024కు దూరమయ్యాడు. మంగళవారం చెన్నైతో జరిగిన మ్యాచ్‌లో గుజరాత్ ఓడిపోయిన విషయం తెలిసిందే. మొదట చెన్నై 6 వికెట్లకు 206 పరుగులు చేసింది.

ప్రజా పాలనలో నిరుద్యోగులపై ఫీజుల మోత

భారీగా పెంచిన టెట్ ఎంట్రన్స్ టెస్ట్ ఫీజును తగ్గించాలి : చింతల.రమేష్ డిమాండ్..

ఖమ్మం అర్బన్, మార్చి 27 (జనంసాక్షి) : టీచర్స్ ఎలిజిబుల్ టెస్ట్(టెట్)ఎంట్రన్స్ టెస్ట్ ఫీజును భారీగా పెంచారని వెంటనే తగ్గించాలని కాంగ్రెస్ ప్రజా పాలనలో నిరుద్యోగులపై ఫీజుల మోత మోగించడం సరైనది కాదని వెంటనే సి.యం రేవంత్ రెడ్డి స్పందించాలనీ, అన్ని జిల్లా కేంద్రలలో సెంటర్స్ ఏర్పాటు చేయాలని డి.వై.యఫ్.ఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు చింతల.రమేష్ డిమాండ్ చేశారు. స్థానిక చిమ్మపుడి గ్రామంలో జరిగిన డి.వై.ఎఫ్.ఐ, యస్.యఫ్.ఐ ముఖ్య నాయకుల సమావేశంలో చింతల.రమేష్ మాట్లాడుతూ గతంలో టెట్ ఎంట్రన్స్ ఫీజు ఒక్కో పేపర్ కి కేవలం రూ.200 మాత్రమే ఉందని,కానీ నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్కో పేపర్ కి రూ.1000 ఒక్కేసారి భారీగా పెంచిందని ఆయన తెలిపారు.గతంకంటే ఒక్క పేపర్ వ్రాసే వారిపై రూ.800,రెండు పేపర్స్ వ్రాసే వారిపై రూ.1600 రూపాయల భారం పడుతుందని,ఫలితంగా రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 3 లక్షల మంది అభ్యర్థులపైననే తీవ్రమైన ఆర్థిక భారం పడుతుందని ఆయన అవేదన వ్యక్తం చేశారు.టెట్ దరఖాస్తు ఫీజులు పెంచడం ఈ ప్రభుత్వానికి సరైనది కాదు అని గత ప్రభుత్వం చేసిన తప్పులను మళ్ళీ ఈ ప్రభుత్వం చేయవద్దు అని ఆయన అన్నారు.గత ప్రభుత్వం నిరుద్యోగుల జీవితాలతో ఆటలు ఆడిందని దానికి తగ్గిన మూల్యం చెల్లించిందని అన్నారు.అనేక ఆశలతో నిరుద్యోగులు, యువత కాంగ్రెస్ ప్రభుత్వానికి ఓటు వేసి అధికారంలోకి తెచ్చారని,వచ్చిన తర్వాత ముఖ్యంగా నోటిఫికేషన్ల దరఖాస్తు ధరలు తగ్గిస్తామని ప్రకటించారని ఇప్పుడు పెంచడం ఏమిటి అని ప్రశ్నించారు.అలాగే టెట్ పరీక్ష నిర్వహణకు సెంటర్లు కూడా పెంచాలని ప్రతి జిల్లాకు కనీసం ఒక సెంటర్ ఇవ్వాలని, అధికంగా ఉన్న దగ్గర రెండు, మూడు సెంటర్స్,33 జిల్లాలకు విస్తృతంగా ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.టెట్ అభ్యర్థులు డివైఎఫ్ఐ ఆఫీస్ కి వచ్చి వారిని కలిసినట్టు ఈ సందర్భంగా ఆయన వివరించారు.వెంటనే సి.యం రేవంత్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వం స్పందించి భారీగా పెంచిన టెట్ పరీక్ష ఫీజును తగ్గించకపోతే రాష్ట్ర వ్యాప్తంగా టెట్ అభ్యర్థులను కలుపుకొని ఇతర వామపక్ష యువజన,విద్యార్థుల సంఘాలు కలుపుకొని ఆందోళనలు చేస్తామని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో డి.వై.ఎఫ్.ఐ, యస్.యఫ్.ఐనాయకులు దొంతు.గణేష్, జోనేబోయిన. నవీన్, వెంకటేష్, షేక్. నఫీర్, ఎనిశేట్టి. ఉమేష్,పవన్,నీలం. శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

అన్ని చెక్ పోస్టులలో తనిఖీలు ముమ్మరం

- స్టాంగ్ రూమ్ లో సీజింగ్ నగదు వస్తువులు
- జిల్లా ఎన్నికల అధికారి,జిల్లా కలెక్టర్ వెంకట్రావు

సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి): లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోని అన్ని చెక్ పోస్టులలో నిఘా పెంచామని జిల్లా ఎన్నికల అధికారి,జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు తెలిపారు.ఎఫ్ఎస్టీ, ఎస్ఎస్టీ, పోలీస్, ఎక్సైజ్ టీములు నిరంతరం ముమ్మర తనిఖీలు చేస్తున్నాయని తెలిపారు.తనిఖీలలో స్వాధీనం చేసుకున్న నగదు, బంగారం,వెండి ఇతర సామగ్రి ని కలెక్టరేట్ లోని స్ట్రాంగ్ రూమ్ లో భద్రపరిచి తదుపరి కలెక్టరేట్ లోని గ్రీవెన్స్ సెల్ నుండి బాధితులు ఆధారాలు చూపితే తిరిగి అందజేయడం జరుగుతుందని తెలిపారు.స్వాధీనం చేసుకున్న నగదు,బంగారం,వెండి ఇతర వస్తులకు తప్పకుండా రశీదు అందజేయాలని తెలిపారు.బుధవారం వరకు నగదు రూ.8518 లక్షలు, 4437 లీటర్ల మద్యం విలువ రూ.69 లక్షలు, బంగారం,ఇతర వస్తువుల విలువ రూ.23.32 లక్షలు స్వాధీనం చేసుకోవడం జరిగిందని, వాటి విలువ రూ. 177.62 లక్షలు ఉంటుందని తెలిపారు.పట్టుబడిన నగదు, బంగారం,ఇతర వస్తువులు సంబంధిత బాధితులు ఆధారాలు అందజేస్తే పరిశీలన తదుపరి అందజేస్తామని తెలిపారు.మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ను జిల్లాలో పకడ్బందీగా అమలు చేయనున్నట్లు తెలిపారు.

అధికారులతో పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యాల కల్పనపై జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ సమీక్ష

ఖమ్మం బ్యూరో, మార్చి 27 (జనంసాక్షి) : పోలింగ్ కేంద్రాల్లో కనీస మౌళిక సదుపాయాల కల్పన పనులు ఏప్రిల్ 15 లోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. బుధవారం నూతన కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో అధికారులతో పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యాల కల్పనపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యాల కల్పన యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలన్నారు. మన ఊరు-మన బడి, ఎస్డీఎఫ్ క్రింద కవర్ గాని 380 పాఠశాలల్లో అమ్మ ఆదర్శ పాఠశాలల క్రింద సౌకర్యాల కల్పనకు మంజూరులు ఇచ్చామన్నారు. ఇందులో 74 ఉన్నత, 306 ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలు ఉన్నాయన్నారు. ఇట్టి 380 పాఠశాలల్లో 542 పోలింగ్ కేంద్రాలు ఉన్నట్లు ఆయన అన్నారు. 276 పాఠశాలల్లో పనులు పురోగతిలో ఉన్నాయన్నారు. 78 పాఠశాలల్లో కాంపౌండ్ వాల్ నిర్మాణాలు మంజూరు చేయగా, 19 చోట్ల పనులు పూర్తి కాగా, 29 చోట్ల ప్రగతిలో ఉన్నాయన్నారు. ఎల్ఇడి లైట్లు, గదికి కనీసం రెండు ఫ్యాన్ల ఏర్పాటు ఉండాలన్నారు. టాయిలెట్లు వాడుకలో ఉండి, రన్నింగ్ వాటర్ సదుపాయం ఉండాలన్నారు. పోలింగ్ కేంద్రం బయట వీధి లైట్ల ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రానికి ప్రవేశ, నిష్క్రమణ మార్గాలు వేరే వేరే వుండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. పెయింటింగ్ అవసరమున్నచోట, చేపట్టి పూర్తి చేయాలన్నారు. ఏప్రిల్ 23 నాటికి పాఠశాలలు సెలవు దినాలు ప్రారంభమవుతాయని, అప్పుడు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అందుబాటులో ఉండరని, కావున ఏప్రిల్ 15 లోగానే పనులు పూర్తి అయ్యేలా పకడ్బందీ కార్యాచరణ చేయాలన్నారు. విద్యుద్దీకరణకు సంబంధించి, వ్రేలాడే వైర్లకు పైపింగ్ చేపట్టి నీట్ గా పనులు పూర్తి చేయాలన్నారు. పాఠశాలల్లో కేవలం ఎన్నికల వసతుల్లాగా కాగా శాశ్వత ప్రాతిపదికన వసతుల కల్పన చేయాలన్నారు. వేసవి సెలవుల అనంతరం పిల్లలు పాఠశాలలకు వచ్చినప్పుడు, పాఠశాలల రూపురేఖలు చూసి సంతోషపడుతారని, పిల్లల నమోదులు పెరుగుతాయన్నారు. పోలింగ్ సిబ్బందికి ఎన్నికల విధుల ఉత్తర్వులు జారీచేసినట్లు, అట్టి ఉత్తర్వులు, గురువారం లోగా సంబంధిత సిబ్బందికి అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. పోలింగ్ సిబ్బందికి ఏప్రిల్ 1, 2 తేదీల్లో ఖమ్మం మహిళా డిగ్రీ కళాశాల, ఎస్ఆర్ అండ్ బిజీఎన్ఆర్ కళాశాలలో ఏర్పాటుచేసినట్లు ఆయన తెలిపారు. శిక్షణా కేంద్రం వద్దే ఎన్నికల విధుల సిబ్బందికి ఫారం-12 పోస్టల్ బ్యాలెట్లు, ఫారం-12ఏ అందజేయనున్నట్లు ఆయన అన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, శిక్షణ సహాయ కలెక్టర్ యువరాజ్, పీఆర్ ఎస్ఇ చంద్రమౌళి, జిల్లా విద్యాధికారి సోమశేఖరశర్మ, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి శ్రీనివాస్, ఆర్ అండ్ బి, పీఆర్, విద్యాశాఖ, గిరిజన సంక్షేమ శాఖ, మునిసిపల్ శాఖల ఇంజనీర్లు, మండల విద్యాధికారులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పాలకుల నిర్లక్ష్యంతో ఒట్టిపోయిన రాయి చెరువు ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి

పెన్ పహాడ్ మార్చి 27 (జనంసాక్షి): గత నాలుగేళ్లుగా మండు వేసవిలో కూడా మత్తడి దూకిన రావిచెరువు పాలకుల నిర్లక్ష్యంతో ఈరోజు ఒట్టిపోయి రైతులకు శాపంగా మారిందనీ మాజీ మంత్రి సూర్యాపేట నియోజకవర్గ శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని మాచారం గ్రామ సమీపంలో ఉన్న ఒ ట్టిపోయిన రావిచెరును పరిశీలించి మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం గేట్లు తెరుసుడు కొట్లాటలే తప్ప తప్ప కాలేశ్వరం లో ఉన్న మిగులు జలాలతో చెరువులను నింపకపోవడం దురదృష్టకరమన్నారు. బిఆర్ఎస్ పై కోపంతో రైతులకు శిక్షలు వేసిందని కాంగ్రెస్ ప్రభుత్వంపై మండపడ్డాడు. రావి చెరువు కింద మాచారం, ధూపాడు, లిష్టల

జనంసాక్షి
www.janamsakshi.org
గురువారం
28 మార్చి 2024

ఆర్టీసీలో అడ్డగోలు..?

కిలోమీటర్లలో వ్యత్యాసం ఎవరికోసం..? • అధికారుల తీరుతో ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు

వడ్డించేవాడు మనవాడైతే ఎక్కడున్నా మనకు రావలసింది వస్తుంది.. అనే సామెత ఖమ్మం ఆర్టీసీ డిపో పరిధిలో అతికినట్లు సరిపోతుంది. ఒకే రూట్లో తిప్పే ఆర్టీసీ బస్సుల్లో నెల చివరి నాటికి కిలోమీటర్లలో భారీ వ్యత్యాసం కనిపిస్తోంది. ఇదేమిటి అని ప్రశ్నించే నాధుడే కరవయ్యాడు. టెండర్ ప్రకారం ఆర్టీసీలో తిప్పే అద్దె బస్సులు అందరికీ రూల్స్ ఒకే విధంగా ఉండాలి. అయితే ఇక్కడ మాత్రం కొందరు అధికారుల నిర్వాకం, తెరచాటు స్నేహంతో మిగిలిన అద్దె బస్సుల యజమానులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ అధికారుల నిర్వాకం బస్సుల యజమానులే కాకుండా, ప్రయాణికులను సైతం తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుంది. ఒక్కో సందర్భంలో వీరి తీరు వల్ల బస్టాండ్ ప్రాంగణంలో ప్రయాణికులు ఆర్టీసీ సిబ్బందితో వాగ్వాదానికి దిగటం, ఘర్షణకు దిగటం పరిపాటిగా మారింది.

ఖమ్మం జిల్లా ప్రతినిధి, (జనంసాక్షి)

హతవిధీ.. ఇదేం తీరు..

ఖమ్మం నుండి హైదరాబాద్ వెళ్లి తిరిగి ఖమ్మం వచ్చి మరల ఇల్లందు వెళ్లి ఖమ్మం వచ్చే బస్సు రూట్ నిత్యం ప్రయాణికులతో రద్దీగా ఉంటుంది. ఈ రూట్లో అద్దె బస్సులను తెల్లవారుజామున మూడు గంటల నుండి తిప్పుతారు. అద్దె బస్సుల్లో ఎక్స్ ప్రెస్ సర్వీసులు అధికంగా ఉంటాయి. అయితే ఇక్కడ ఓ అధికారి తనకున్న తెర వెనుక స్నేహం వల్ల కొంతమంది యజమానులకే లాభం చేకూర్చే విధంగా ప్రవర్తిస్తున్నట్లు మిగిలిన వారు ఆరోపిస్తున్నారు. ఈ రూట్ లో తిరిగే బస్సులు ప్రతిరోజు 484 కిలోమీటర్లు తిరగాల్సి ఉంటుంది. జనవరి నెలలో 31 రోజులకు గాను 15, 004 కిలోమీటర్లు తిరగాలి. అయితే ఇంతవరకు బాగానే ఉన్నా, అధికారికి సన్నిహితంగా ఉండే యజమానికి సంబంధించి ఒక బస్సును సుమారు 5000 కిలోమీటర్లు అధికంగా తిప్పడం గమనార్హం. ప్రయాణికుల రద్దీ దృష్ట్యా అధిక ట్రిప్పులు వేయటం సబబే అయినప్పటికీ, ఇదే అదునుగా భావించిన అధికారి కొంతమందికే ఎక్కువ ట్రిప్పులు అవకాశం కల్పించడం పలు అనుమానాలకు తావిస్తోంది. మరో బస్సుకు అదే జనవరి నెలలో సుమారు 1800 కిలోమీటర్లు, మరో బస్సుకు కేవలం 300 కిలోమీటర్లు మాత్రమే తిరిగే అవకాశం కల్పించడం ఏమిటో ఎవరికి అర్థం కాని ప్రశ్న. ఈ మూడు బస్సులు తిరిగేది ఒక రూటులోనే. ఇక ఇదే రూట్ లో ఫిబ్రవరి నెలలో ఒక బస్సుకు సుమారు 2200 కిలోమీటర్లు అదనంగా ఇవ్వగా, మరో బస్సుకు సుమారు 1300 కిలోమీటర్లు ఇచ్చారు. ఇంకో బస్సు మాత్రం ఒక్క కిలోమీటర్ కూడా అధికంగా తిరగకపోవడం కోసమెరుపు.

అసలు ఏం జరుగుతోంది..?

ఈ మూడు బస్సులు ఒకే రూటులో తిరిగేవి. అయితే నెల చివరన మాత్రం ఇవి తిరిగిన కిలోమీటర్లలో భారీగా వ్యత్యాసం ఉంటుంది. ఈ విషయంపై ఆరా తీయగా, పలు విస్తుపోయే విషయాలు వెలుగులోకి వచ్చాయి. అక్కడ అధికారులు తమకు ఇష్టం వచ్చిన వారికే ఎక్కువ కిలోమీటర్లు తిరిగే అవకాశం కల్పిస్తున్నట్లు, ఒక్కో సందర్భంలో బస్సు బయలుదేరే సమయంలోనే రెండో ట్రిప్పు కూడా ఉన్నట్లు రాస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఖమ్మం నుండి బయలుదేరిన బస్సు హైదరాబాద్ వెళ్లి మరల ఖమ్మం వచ్చిన తర్వాత ఇల్లందు తప్పనిసరిగా వెళ్లి రావాలి. ప్రయాణికుల రద్దీ ఉందని చూపుతూ ఇల్లందు ప్రయాణికులను వదిలేసి తిరిగి అదే బస్సు ఖమ్మం నుండి ఇల్లందు వెళ్లకుండా హైదరాబాద్ వెళుతుంది. ఈ విషయంపై పలుమార్లు ఇల్లందు ప్రయాణికులు బస్టాండ్ ప్రాంగణంలో ఆందోళన చేశారు. అక్కడ పనిచేసే సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేసిన సందర్భాలు ఉన్నాయి. ఈ విషయాలపై ఆర్టీసీ ఉన్నతాధికారులు సమగ్ర విచారణ జరిపి సంస్థలో అందరిని సమానంగా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉంది. లేనిపక్షంలో సంస్థపై ఇటు ప్రయాణికులు, అటు అద్దె బస్సుల యజమానులు నమ్మకం కోల్పోయే ప్రమాదం ఉంది.

సమస్య ఉంటే నా దృష్టికి తీసుకురావాలి : సిహెచ్ వెంకన్న, ఆర్ఎం, టిఎస్ఆర్టిసి ఖమ్మం

అద్దె బస్సులను ఎక్కువ ట్రిప్పులు తిప్పే అధికారం మాకు ఉంది. మేము తిప్పుతామన్నా కొంతమంది అద్దె బస్సు యజమానులు ముందుకు రావడం లేదు. ఇలాంటి సమస్య ఎక్కడైనా ఉంటే నా దృష్టికి తీసుకొస్తే వెంటనే పరిష్కరిస్తా.

ఓటు మార్చుకుంటారా..?

ఏప్రిల్ 15 వరకు గడువు

తాజాగా రాష్ట్రంలో 9.14 లక్షల ఓట్లు కట్

హైదరాబాద్ (జనంసాక్షి) : తెలంగాణలో తాజా సవరణ అనంతరం ఓటర్ల సంఖ్య 3,30,13,318కి చేరింది. అసెంబ్లీ ఎన్నికల తర్వాత 9,14,354 మంది ఓట్లను తొలగించారు. ఇప్పటివరకు ఓట్ల తొలగింపు, సవరణల కోసం వచ్చిన దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను సోమవారానికి పూర్తి చేయగా.. మొత్తం 7,31,573 దరఖాస్తులకు సంబంధించిన సవరణను పూర్తయ్యింది. తెలంగాణలో 3,30,13,318 మంది ఓటర్లు నమోదుకాగా.. వారిలో 1,65,95,896 మంది మహిళలు, 1,64,14,693 మంది పురుషులు, 2,729 మంది ఇతరులున్నారు. 18-19 సంవత్సరాల తొలితరం ఓటర్లు 8,72,116 మంది నమోదైనట్లు అధికారులు పేర్కొన్నారు. 85 సంవత్సరాలు దాటిన వారు 1,93,489 మంది, దివ్యాంగులు 5,26,286 మంది, సర్వీసు ఓటర్లు 15,472 మంది, ఎన్ఆర్ఐ ఓటర్లు 3,409 మంది ఉన్నారు. నూతనంగా ఓటరు నమోదుతోపాటు ఒక నియోజకవర్గం నుంచి మరో నియోజకవర్గానికి ఓటు మార్చుకునేందుకు వచ్చే నెల 15 వరకు గడువు ఉంది. లోక్‌సభ ఎన్నికలు ముగిసే వరకు ఓట్ల తొలగింపు, వివరాల సవరణ ప్రక్రియ ఉండబోదని అధికారులు వెల్లడించారు.

ఆప్యాయతతో దావత్-ఎ-ఇఫ్తార్

హైదరాబాద్ (జనంసాక్షి) : హైదరాబాద్ జిల్లా టిఎన్జీవోస్ యూనియన్ ప్రెసిడెంట్ డాక్టర్ ఎస్ఎం హుస్సేనీ (ముజీబ్) ఆధ్వర్యంలో నాంపల్లిలోని గృహకల్ప కార్యాలయంలో దావత్-ఎ-ఇఫ్తార్ నిర్వహించారు. జిల్లా కార్యవర్గ సభ్యులు, యూనిట్ అధ్యక్షులు, సెక్రటరీలు, ప్రాథమిక సభ్యులు, మహిళా ఉద్యోగులు, కుటుంబ సభ్యులు, స్నేహితులు, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా మెగా ఈవెంట్‌లో పాల్గొని గ్రాండ్ సక్సెస్ చేశారు. ఇఫ్తార్ విందు అనంతరం అందరూ పరిశుభ్రమైన విందు చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, తెలంగాణ రాష్ట్ర ఉద్యోగుల ఆరోగ్యం, సంపద కోసం మౌలానా మొహమ్మద్ రియాజుద్దీన్ రక్షబంది, మౌలానా మహమ్మద్ ఖలీముద్దీన్‌తో నమాజ్-ఎ-మగ్రిబ్ నిర్వహించి ప్రార్థనలు చేశారు. డాక్టర్ ముజీబ్ మీడియాతో మాట్లాడుతూ.. ఎమ్ఎన్‌జే క్యాన్సర్ ఆసుపత్రిలో భోజనం నిర్వహించడం, దేవాలయాల్లో భోజనం ఏర్పాటు చేయడం, అనాథ ఆశ్రమంలో అవసరమైన సరుకులు ఏర్పాటు చేయడం, రంజాన్ సందర్భంగా ఇఫ్తార్ విందులు నిర్వహించడం తన తల్లిదండ్రుల ఆశీర్వాదం, కుటుంబ సభ్యులు, యూనియన్‌ల మద్దతు అని అన్నారు. ఇఫ్తార్ దావత్‌లో పాల్గొన్న ఉద్యోగులందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ బొల్లు కిషన్, టీజీవో ప్రెసిడెంట్ ఏలూరి శ్రీనివాస్, సెక్రటరీ సత్యనారాయణ, టీఎన్‌జీవోస్ సెంట్రల్ యూనియన్ ప్రెసిడెంట్ మారం జగదీశ్వర్, అసోసియేట్ ప్రెసిడెంట్ కస్తూరి వెంకట్, కొండల్ రెడ్డి, శైలజ పాల్గొన్నారు.

కేటీఆర్‌తో చిన్నారుల సెల్ఫీలు

హైదరాబాద్ (జనంసాక్షి) : రసూల్‌పుర యువసేన ఆధ్వర్యంలో నిర్వహించిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ పాల్గొన్నారు. గన్‌బజార్ గ్రౌండ్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీలు పెద్దఎత్తున హాజరుకాగా.. కార్యక్రమానికి విచ్చేసిన కేటీఆర్‌కు ధన్యవాదాలు తెలిపారు. రసూల్‌పురాలో కారు దిగి వెళ్తున్న క్రమంలో అక్కడి ప్రజలతో కేటీఆర్ ముచ్చటించారు. ఈ సందర్భంగా యువతీ యువకులు, చిన్నారులనూ పలకరించిన కేటీఆర్‌తో సెల్ఫీలు, ఫోటోలు తీసుకోవడంతో సందడి సందడిగా మారింది.

ఏజెన్సీ ప్రాంతాల్లో తాగునీటి వసతులపై ఆరా

- **ఏటూరు నాగారం మండలంలో రాష్ట్ర అధికారుల పర్యటన**
- **గోదావరి నది ఇంటెక్‌వెల్ పరిశీలన**
- **ములుగు జిల్లాలోని పంప్‌హౌజ్‌ల ద్వారా గ్రామాలకు నీరందించాలని ఆదేశం**



ఏటూరునాగారం, మార్చి 27(జనంసాక్షి) : వేసవి కాలంలో ప్రజలకు సమృద్ధిగా త్రాగునీరు అందించాలనీ పంచాయతీ రాజ్, రూరల్ డెవలప్మెంట్ మరియు ఆర్డబ్ల్యూఎస్ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తనియా అన్నారు. బుదవారం ఏటూరు నాగారం, మండలంలోని రాంనగర్ గోదావరి నది ఇంటెక్ వెల్, వాజేడు మండలంలోని పుసూరు ఇంటెక్ వెల్‌ను పంచాయతీ రాజ్, రూరల్ డెవలప్మెంట్ మరియు ఆర్డబ్ల్యూఎస్ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తనియా జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తనియా మాట్లాడుతూ.. వేసవి కాలంలో ప్రజలకు తాగునీరు పంపిణీ చేయడం లో ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా చూడాలని, దానిలో భాగంగానే ఇంటెక్ వెల్ నీటి నిల్వలను పరిశీలించామన్నారు. ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నందున ఎవరు కూడా నీటిని నిరుపయోగంగా వాడకూడదని నిత్యావసర అవసరాలకోసం ముడి నీరును ఉపయోగించుకోవాలని సూచించారు. జిల్లాలో ఉన్నటువంటి పంపు హౌజ్ ల ద్వారా అన్ని గ్రామాలకు త్రాగు నీరు అందించాలని పంపిణీ విషయంలో సమస్యలు ఎదురైతే వెంటనే ఉన్నత అధికారుల దృష్టికి తీసుకురావాలని అన్నారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ ఏటూరు నాగారం మండలం రాంనగర్ ఇంటెక్ వెల్ ద్వారా 57 గ్రామాలకు త్రాగునీటిని అందించడం జరుగుతుందని, వాజేడు మండలం పూసూరు ఇంటెక్ వెల్ ద్వారా వెంకటాపూరం, కన్నాయిగూడెం, వాజేడు, ఏటూరునాగారం మండలాలలోని రెండు వందల యాభై ఆరు గ్రామాలకు త్రాగునీటిని అందించడం జరుగుతుందని మంగపేట మండలంలోని మూడు గ్రామాలకు కూడా పుసురు నుంచే త్రాగునీటిని అందించడం జరుగుతుందని, రామప్ప పంప్ హౌస్ ద్వారా గోవిందరావుపేట ములుగు వెంకటాపూర్ మండలాలలోని 165 గ్రామాలకు త్రాగునీటిని అందించడం జరుగుతుందని తెలిపారు. ములుగు జిల్లా వ్యాప్తంగా 2,346 బోర్ వెల్స్ ప్రజలకు అందుబాటులో ఉన్నాయని అన్నారు. జిల్లాలో త్రాగునీటి సమస్య లేదని ప్రతి మండలంలో, ప్రతి గ్రామంలో ప్రత్యేక అధికారులు ప్రజలకు అందుబాటులో ఉన్నారని త్రాగునీటి విషయంలో సమస్యలు తలెత్తితే వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీరింగ్ చీఫ్ కృపాకర్ రెడ్డి గోదావరి నది లోని రాంనగర్, పూసూరు ఇంటెక్ వెల్ ల పనితీరు, నీటి సామర్థ్యం, నీటి పంపిణీ విధానం తదితర అంశాలను ఉన్నత అధికారులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ చీఫ్ ఇంజనీర్ శ్రీనివాసరావు, ఎస్ఈ మల్లేశం, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మాణిక్యరావు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి మల్లురవిని గెలిపిద్దాం

కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి, అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ

తలకొండపల్లి, మార్చి 27 (జనంసాక్షి) : నాగర్‌కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేస్తున్న డాక్టర్ మల్లురవి ఈ ప్రాంతం పై సుదీర్ఘ అనుభవం పరిచయాలు ఉన్న వ్యక్తి అని పిలిస్తే పలికే మల్లురవిని అత్యధిక మెజార్టీతో గెలిపించి పార్లమెంటుకు పంపించాలని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. తలకొండపల్లి మండలం సంగాయపల్లి గేటు సమీపంలో మంగళవారం రాత్రి మండల కాంగ్రెస్ అధ్యక్షులు దోకుర్ ప్రభాకర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యేలు మాజీ పార్లమెంటు సభ్యులు మల్లురవి మాట్లాడుతూ.. రాష్ట్రంలో దొరల పాలన పోయి ప్రజాపాలన కొనసాగుతుందని ప్రజలకు మరింత సంక్షేమం అభివృద్ధి ఫలాలు అందాలంటే కాంగ్రెస్ బలపరిచిన నాగర్ కర్నూల్ పార్లమెంటు అభ్యర్థి డాక్టర్ మల్లు రవిని అత్యధిక మెజార్టీతో గెలిపించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కానుకగా ఇవ్వాలన్నారు. కల్వకుర్తి నియోజకవర్గం నుండి దాదాపు 25 వేల మెజార్టీకి పైగా వచ్చే విధంగా పనిచేస్తామని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. రాబోవు ఎన్నికలలో దేశంలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించి రాహుల్ గాంధీని ప్రధానమంత్రిగా చూడాలని అన్నారు. డాక్టర్ మల్లు రవి మాట్లాడుతూ అత్యధిక మెజార్టీతో గెలిపించి పార్లమెంటుకు పంపించినట్లయితే ఈ ప్రాంత సమస్యలపై పార్లమెంటులో గలం విప్పి పరిష్కరించడానికి ప్రయత్నం చేస్తానని అన్నారు. ఈ ప్రాంత రైతాంగానికి సాగునీరు,రైల్వే మార్గాన్ని, రోడ్డు మార్గాలను మరింత అభివృద్ధి చేసే దిశగా ప్రయత్నం చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మాజీ ఎమ్మెల్యే నగేష్,పిసిసి సభ్యులు శ్రీనివాస్ గౌడ్, ఆమనగల్ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు యాట నరసింహ, పిఎసిఎస్ చైర్మన్ కేశవరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోకూరు ప్రభాకర్ రెడ్డి, మోహన్ రెడ్డి,మాజీ ఎంపీపీ రఘురాములు,నాయకులు వసుపుల జగ్గయ్య, కేశవులు, డేవిడ్, అంజయ్య గుప్తా, తిరుపతిరెడ్డి, రమేష్ యాదవ్, అజీజ్, కాకి కృష్ణ, పడకల్ ఎంపిటిసి రమేష్, అంబాజీ, మాజీ ఎంపిటిసి రాములు, వెంకటయ్య పాల్గొన్నారు.

మస్జిద్‌పై ఉన్న మినార్ ధ్వంసం

దుండగులను కఠినంగా శిక్షించాలని ఫిర్యాదు

కొడంగల్, మార్చి27(జనంసాక్షి) : వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గం దుద్యాల మండలంలోని కుదురుమల్ల గ్రామంలో మంగళవారం రాత్రి మస్జిద్‌పై ఉన్న మినార్‌ను గుర్తుతెలియని దుండగులు ధ్వంసం చేశారు. ఈ మేరకు వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ బుధవారం స్థానిక కొడంగల్ పోలీస్ స్టేషన్ నందు సీఐ శ్రీధర్ రెడ్డికి కోడంగల్ ఎంఐఎం పార్టీ ఎస్సి గుల్షన్ స్థానిక మైనార్టీ నాయకులు, ముస్లిం సోదరులతో కలిసిఫిర్యాదు చేశారు. వారు మాట్లాడుతూ కుదురుమళ్ళ గ్రామంలో ఉన్న ఏకైక మస్జిద్‌పై మంగళవారం రాత్రి గుర్తు తెలియని దుండగులు ఈ దుశ్చర్యకు పాల్పడ్డారని తెలిపారు. ఈ విషయాన్ని జిల్లా ఎస్పీ ఎన్ కోటిరెడ్డి, డి.ఎస్.పి కరుణాసాగర్ రెడ్డి ల దృష్టికి తీసుకెళ్లగా వారు సానుకూలంగా స్పందించి త్వరలో నిందితులను పట్టుకొని చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కొడంగల్ ఎంఐఎం పార్టీ అధ్యక్షుడు గుల్షన్,హఫీజ్,అబ్దుల్ కరీం, షేక్ రోమన్, ఎండి సర్తాజ్ హుస్సేన్, ఎండి రహీం, ఎండి.షేక్ అహ్మద్, ఎండి షంషీర్,ఎండి ముర్తాజా, ఎండి అజర్, ఎండి అబుబ్ తదితరులు పాల్గొన్నారు.

సర్వేనెంబర్ 290లో అక్రమ నిర్మాణాల కూల్చివేత

రాజేంద్రనగర్, మార్చి 27 (జనం సాక్షి) : గండిపేట మండలంలో ని ప్రభుత్వ స్థలాల్లో వెలసిన అక్రమ నిర్మాణాలపై రెవెన్యూ అధికారులు ఉక్కుపాదం మోపుతున్నారు.బుదవారం గండిపేట మండలం తహసిల్దారు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాలతో సర్వేనెంబర్ 290 పుప్పాల గూడ లో ని నాలుగు అక్రమ నిర్మాణ గదులను జెసిబి సహాయంతో నేలమట్టం చేశారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ ప్రభుత్వ స్థలాల్లో అక్రమ నిర్మాణాలు చేపడితే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

హస్తం గూటికి మాజీ మంత్రి చిత్తరంజన్ దాస్

తలకొండపల్లి, మార్చి27 (జనంసాక్షి) : బిజెపి పార్టీ జడ్చర్ల నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా ఇటీవల జరిగిన ఎన్నికలలో పోటీ చేసిన మాజీ మంత్రి చిత్తరంజన్ దాస్ మంగళవారం తలకొండపల్లి మండలం సంగాయపల్లి దోకూరు ప్రభాకర్ రెడ్డి నివాసంలో నాగర్ కర్నూల్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్లురవి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. నాగర్‌కర్నూల్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్యే వంశీకృష్ణ,కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డితో కలిసి డాక్టర్ మల్లు రవి మాజీమంత్రి చిత్తరంజన్ దాసుకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి సాధారణంగా పార్టీలోకి ఆహ్వానించారు. చిత్తరంజన్ దాసు మాట్లాడుతూ.. కొన్ని అనివార్య కారణాల వల్ల బిజెపి పార్టీలోకి వెళ్లడం జరిగిందని, కానీ నాకు సముచిత స్థానం గౌరవం లేనందున తిరిగి తన సొంత గూటికి చేరడం సంతోషంగా ఉందన్నారు. రాబోవు పార్లమెంటు ఎన్నికలలో నాగర్‌కర్నూల్ పార్లమెంటు అభ్యర్థి డాక్టర్‌ని అత్యధిక మెజార్టీతో గెలిపించడానికి తన శాయశక్తుల కృషి చేస్తానని అన్నారు.

ఆత్మహత్యకు సిద్ధం.. అంతలోనే పోలీసు ప్రత్యక్షం

వ్యక్తి ప్రాణాలు దౌల్తాబాద్ ఎస్సై శ్రీశైలం యాదవ్ • వికారాబాద్ జిల్లా ఐటీ కోర్ టీంపై ప్రశంసలు

దౌల్తాబాద్, మర్చి 27 (జనంసాక్షి) : దౌల్తాబాద్ మండలం సుల్తాన్‌పూర్ గ్రామానికి చెందిన వడ్డే మైపాల్ అనే వ్యక్తి అప్పుల బాధలో కూరుకుపోయి మానసిక స్థితి బాగోలేక మదనపడుతున్నాడు. ఈ ఒత్తిడి భరించలేక ఇక తనువు చాలించాలని నిశ్చయించుకుని కుటుంబ సభ్యులకు ఫోన్ చేశాడు. తాను చనిపోతానని చెప్పడంతో తీవ్ర ఆందోళనకు గురై వెంటనే గూగుల్ ద్వారా దౌల్తాబాద్ ఎస్సై ఫోన్ నెంబర్ తెలుసుకుని ఆశ్రయించారు. దౌల్తాబాద్ ఎస్సై శ్రీశైలం యాదవ్ రంగంలోకి దిగి తనదైన శైలితో కుటుంబ సభ్యుల దగ్గరికి వెళ్లి వడ్డే మైపాల్ ఫోన్ నెంబర్ సేకరించాడు. వికారాబాద్ జిల్లా ఐటి కోర్ టీం సహాయంతో బాధితుడు మైపాల్ ఉన్న లొకేషన్‌ను కనుక్కొని వెంటనే అక్కడికి చేరుకున్నాడు. పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడుతుండగా ఎస్సై శ్రీశైలం యాదవ్ అతడిని కాపాడి సొంత గ్రామానికి తీసుకొచ్చి కుటుంబ సభ్యులకు అప్పగించాడు. చాకచక్యంగా వ్యవహరించిన సదరు పోలీసుపై సర్వత్రా అభినందనలు వ్యక్తమవుతున్నాయి.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370